RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 10.03.2024 | సంపుటి : 10 సంచిక : 240 | పేజీలు : 12 వెల: రూ. 4/- | Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

గంగుల చెరనుంచి వక్ఫ్‌భూములకు విముక్తి

సర్కారు సీరియస్.. కదులుతున్న వక్ఫ్ యంత్రాంగం

అధికారమదంతో చేసిన 'కబ్జాల'పై రాష్ట్ర సర్కారు కన్నెర్రజేస్తోంది. అమాయకులను అణిచివేసి అప్పనంగా కాజేసిన భూములను స్వాధీనపరిచే ప్రక్రియను వేగవంతం చేసింది. కరీంనగర్ జిల్లాలో కబ్జాకోరులపై కొరడా ఝుళిపిస్తున్న పోలీసు యంత్రాంగం అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టిస్తుండగా, ఏకంగా రాష్ట్ర సర్కార్ జోక్యం చేసుకుని మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆగడాలకు చెక్ పెట్టేందుకు సిద్ధమైనట్టు తెలిసింది. విలువైన వక్ఫ్ భూములను దశలవారీగా ఆక్రమించిన సదరు నేతపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఆ భూములను తిరిగి బోర్డుకు అప్పగించేందుకు చర్యలు చేపట్టనున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.

తప్పుడు ధ్రువపత్రాలతో 34 ఎకరాలు ఆక్రమణ

విలువైన గ్రానైట్ సంపదను లూటీచేసిన వైనం..!

పలుమార్లు ముస్లిం సంఘాలు, స్వచ్ఛంద సంఘాల ఆందోళన

హైదరాబాద్, మార్చి 9 (జనంసాక్షి): గ్రానైట్‌ను తక్కువ పరిమాణంలో చూపడం, సర్కారుకు పన్నులు ఎగ్గొట్టిన నేపథ్యంలో గంగుల కమలాకర్‌పై రెండేళ్ల కింద ఈడీ దాడులు జరిగాయి. ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయలను గ్రానైట్ సంస్థలు ఎగ్గొట్టాయని, నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్ దందా సాగిందని ఈడీ వెల్లడించింది. వీటన్నింటికీ కేంద్రబిందువైన మాజీ మంత్రి గంగులపై భూ కబ్జా ఆరోపణలు కూడా పెద్దఎత్తున ఉన్నాయి. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం ఖాజీపూర్

కబ్జాకు గురైన స్థలంలో గంగుల నిర్మించుకున్న ఫాంహౌజ్

గ్రామంలోని వక్ఫ్ బోర్డుకు చెందిన 122, 126, 129, 171, 154 సర్వే నెంబర్లలోని ఈద్గా ఖతీఫ్ భూమి 34 ఎకరాలను తప్పుడు ధ్రువపత్రాలతో తన పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

మిగతా 2లో..

ఆర్టీసీ ఉద్యోగులకు 21% ఫిట్‌మెంట్

జూన్ 1 నుంచి అమలు

- నిర్ణయంతో సంస్థకు నెలకు రూ.35 కోట్ల భారం
- 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం
- మహాలక్ష్మి పథకంలో 3 నెలల్లో 25కోట్ల మహిళల జర్నీ
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసిన సర్కార్.. ఇటీవల పేదలకు ఎంతగానో ఉపయోగపడే రూ. 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేసింది. ఇప్పుడు తాజాగా టీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించింది. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించామని.. జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలులోకి వస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం తెలిపారు. కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ.35 కోట్ల భారం పడనుందని చెప్పారు. అయితే 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం చేకూరు తుందనివెల్లడించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చామన్నారు. మిగతా 2లో..

'నీట్' అప్లికేషన్‌కు గడువు పొడిగింపు

16 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు ● 'జనంసాక్షి' కథనానికి ఎన్‌టీఏ స్పందన

హైదరాబాద్, మార్చి 9 (జనంసాక్షి) : నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ అండర్ గ్రాడ్యుయేట్ (నీట్ యూజీ) ప్రవేశ పరీక్ష రాయబోయే అభ్యర్థులకు గుడ్ న్యూస్..! ఆధార్ అప్‌డేట్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికోసం 'జనం సాక్షి' కథనాన్ని ప్రచురించగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ స్పందించింది. మార్చి 9 వరకు చివరి తేదీ ఉండగా.. ఆధార్‌లో అభ్యర్థి ఫోన్ నెంబర్ తప్ప నిసరి నిబంధనతో

సమస్యలు తలెత్తాయి. ఇప్పటికీ అనేక దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'నీట్'కు ఆధార్ అప్‌డేట్ గండం పేరిట ప్రచురితమైన 'జనంసాక్షి' కథనానికి స్పందన లభించింది. గడువు తేదీని ఈ నెల 16 వరకు పొడిగిస్తూ ఎన్‌టీఏ నోటిఫికేషన్ జారీచేసింది. అప్లికేషన్‌కు సమయం లభించడంతో అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కొండలు,గుట్టలకు రైతుబంధు ఇవ్వం

కేవలం వ్యవసాయ భూములకే పథకం వర్తిస్తుంది: డిప్యూటీ సీఎం భట్టి

- 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకం
- రూ.లక్ష కోట్ల రూపాయల రుణాలు పంపిణీయే లక్ష్యం
- గృహజ్యోతి పథకంపై తప్పుడు ప్రచారం వద్దు
- గత ప్రభుత్వం కంటే ఎక్కువ విద్యుత్తు సరఫరా చేశాం
- గ్రీన్ ఎనర్జీలో తెలంగాణను మోడల్ గా నిలుపుతాం
- రాష్ట్ర సచివాలయంలో మీడియాతో డిప్యూటి సీఎం వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): ఇకనుంచి వ్యవసాయం చేసుకునే వారికి మాత్రమే రైతుబంధును అందిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. కొండలు, గుట్టలకు రైతు బీమా ఇచ్చారు..గత ప్రభుత్వం కొండలు, గుట్టలు ఉన్న బడా బాబులకు 20 వేల కోట్ల రూపాయలను రైతు బంధు పేరిట ఇచ్చినట్టు ఇటీవల పేపర్లో చదివాను. ఇది ప్రజల సొమ్ము. ప్రతి పైస ప్రజలకు ఉపయోగపడాలి. దుర్వినియోగం కావడానికి వీలులేదు. అందుకనే మేం ప్రకటించిన గ్యారంటీల అమలుకు కొన్ని మార్గదర్శకాలను రూపొందించి ప్రజాధనం దుర్వినియోగం కాకుండ పకడ్బందీగా చర్యలు చేపట్టామని డిప్యూటి సీఎం భట్టి తెలిపారు.శనివారం డా. బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర

మిగతా 2లో..

12న తెలంగాణ కేబినేట్ భేటీ

పలు కీలక అంశాలపై చర్చ

హైదరాబాద్(జనంసాక్షి): ఈ నెల12న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ భేటీకి మంత్రులు, ఉన్నాతాధికారులు హాజరు కానున్నారు. ఈ కేబినెట్ భేటీలో పలు కీలకమైన అంశాలపై చర్చించనున్నారు. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి మార్చి 11నే సీఎం రేవంత్ శ్రీకారం చుట్టనున్నారు. తొలుత ప్రతి నియోజక వర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ వర్తింపజేసేలా విధి విధానాలను ఖరారు చేయాలని అధికారులను సీఎం ఇప్పటికే ఆదేశించారు. సొంత జాగా ఉన్నవారికి అదే స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తామని ఎన్నికల టైమ్ లోనే కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్‌ను లాంఛనంగా భద్రాచలంలో ఈ నెల 11న ప్రారంభించనున్న

మిగతా 2లో..

పాతబస్తీ అభివృద్ధి అడ్డుకుంటే నగర బహిష్కరణే.. జాగ్రత్త

మెట్రో విస్తరణ పనులు ఆపాలని కేంద్రానికి లేఖరాయడంపై సీఎం రేవంత్ ఆగ్రహం

ఔటర్‌లోపల మున్సిపాలిటీలన్నీ హెచ్ఎండీఏ పరిధిలోకి ● నగర ప్రజల అవసరాలు తీర్చేలా మెట్రో రైలు

ఆర్ఆర్ఆర్‌తో తెలంగాణ మరింత అభివృద్ధి ● మూసీనది అభివృద్ధికి టెండర్లు పిలిచాం

ఇకపై సిగ్నల్ ఫ్రీగా బైరామల్‌గూడ కూడలి ● బైరామల్ గూడ ఫ్లై ఓవర్ ప్రారంభంలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్‌బ్యూరో(జనంసాక్షి): హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కొందరు అడ్డుపడు తున్నారని, అలాంటి వారికి నగర బహిష్కరణ తప్పదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బైరామల్‌గూడ జంక్షన్‌లో రూ. 1 48.05 కోట్లతో నిర్మించిన లెవల్ -2 ఫ్లైఓవర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నిన్న శంకుస్థాపన చేసిన పాతబస్తీ మెట్రోను ఆపాలని ఎవరో దిల్లీకి లేఖ రాశారంట. అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తున్న వారికి నగర బహిష్కరణ తప్పదు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను హెచ్ఎండీఏ పరిధిలోకి తెస్తాం. నగర ప్రజల అవసరాలు తీర్చేలా మెట్రో రైలును విస్తరిస్తాం.

మిగతా 2లో..

కాళేశ్వరంపై ముగిసిన ఎన్డీఎస్ఏ కమిటీ పరిశీలన

- ప్రాజెక్టులోని లోపాలపై ఇంజినీర్ల సాకులు
- కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ ఆగ్రహం
- మరోమారు సమావేశమయ్యే అవకాశం

హైదరాబాద్(జనంసాక్షి): కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి ఏర్పాటైన జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) కమిటీ రాష్ట్ర పర్యటన ముగిసింది. చివరి రోజైన శనివారం హైదరాబాద్ జలసౌధలో నీటిపారుదలశాఖ అధికారులు, ఆయా విభాగాల వారీగా ఇంజినీర్లతో విడివిడిగా కమిటీ సమావేశమైంది. ఏజెన్సీల ప్రతినిధులతోనూ

మిగతా 2లో..

ఛార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ అమలు చేయండి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లేఖ

హైదరాబాద్(జనంసాక్షి):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు గౌరవిస్తూ ఎల్ఆర్ఎస్ పథకంలో ఎలాంటి చార్జీలు లేకుండా భూముల క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నట్లు సీఎంకు రాసిన లేఖలో తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేస్తున్నామని పదే పదే చెప్పుకుంటూ ప్రచారం

మిగతా 2లో..

670 ఏళ్లలో చేయలేని పనులు పదేళ్లలో చేశా

దేశాభివృద్ధి కోసమే నా నిరంతర తపన

సేలా టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

ఈశాన్య రాష్ట్రాల్లో రూ.55వేల కోట్ల పనులకు శ్రీకారం

ఈటానగర్(జనంసాక్షి):ఎన్నికల్లో విజయం కోసం కాదు.. ప్రజల అభివృద్ధి కోసమే పనిచేస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా శనివారం అరుణాచల్ ప్రదేశ్ కు చేరుకున్న ప్రధాని.. ఈటానగర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. నార్త్ ఈస్ట్ లో మోడీ గ్యారంటీ ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. మోడీ గ్యారంటీ అంటే ఏంటో అరుణాచల్ వస్తే తెలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు

మిగతా 2లో..

ఒంటరిగానే బరిలోకి..

లోక్‌సభ ఎన్నికల్లో పొత్తులుండవు

మాయావతి కీలక ప్రకటన

లక్నో(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల వేళ బీఎస్పీ చీఫ్ మాయవతి కీలక ప్రకటన చేశారు. రాబోయే ఎన్నికల్లో యూపీలో బీఎస్పీ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని ప్రకటించారు. ప్రజలను తప్పుదోవ పట్టించుకునేందుకు కొందరు పుకార్లు పుట్టిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో కూటమి, థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తున్నామంటూ తప్పుడు ప్రచారం నడుస్తుందన్నారు. వార్తలలో కూడా అదే

మిగతా 2లో..

ఎలక్షన్ కమిషనర్ అరుణ్ గోయెల్ రాజీనామా

లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే!

న్యూఢిల్లీ(జనంసాక్షి):దేశంలో లోక్‌సభ ఎన్నికలకు కొన్ని వారాల ముందు భారత ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మరో మూడేళ్లు పదవీకాలం ఉండగానే ఈ నిర్ణయం తీసుకున్నారు. అరుణ్ గోయెల్ తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపగా, ద్రౌపది ముర్ము ఆమోదించారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఆయన రాజీనామాకు కారణాలు తెలియాల్సి ఉంది.

మిగతా 2లో..

కులగణన ద్వారా రిజర్వేషన్లపై పరిమితి ఎత్తేయొచ్చు

స్పష్టం చేసిన రాహుల్ గాంధీ

దిల్లీ(జనంసాక్షి):తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి స్పష్టం చేశారు. కులగణనతో పాటు ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ ద్వారా ఇప్పటివరకు ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేయొచ్చు న్నారు.పేదల కోసం సరైన విధానాలు, ప్రణాళికలను రూపొందించడమే కాక విద్య, వైద్యం ఇలా అనేక రంగాల్లో అభివృద్ధికి సహాయపడుతుందని పేర్కొన్నారు.బిహార్‌లో నిర్వహించిన కులగణన సర్వేలో పేదల్లో 88 శాతం మంది దళిత, గిరిజన, వెనకబడిన, మైనారిటీ వర్గాల వారే ఉన్నట్లు తేలిందన్నారు. దేశంలో వాస్తవ పరిస్థితులకు ఇది సంగ్రహావలోకనం మాత్రమేనన్నారు.

మిగతా 2లో..

అధునాతన నైపుణ్య కేంద్రాలుగా ఐటీఐలు

కొత్తగా 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులు
రూ.2700 కోట్ల ఖర్చుతో వర్క్ షాపుల నిర్మాణం
టాటా టెక్నాలజీస్‌తో ఎంవోయూ చేసుకున్న ప్రభుత్వం
ఈ అకడమిక్ ఇయర్ నుంచే ప్రారంభానికి సన్నాహాలు
టాటా ప్రతినిధులతో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలోని ఐటీఐ కాలేజీలను అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా (స్కిల్లింగ్ సెంటర్లు) తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అడుగు ముందుకేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 65 ప్రభుత్వ ఐటీఐ కాలేజీల్లో స్కిల్లింగ్ సెంటర్ల ఏర్పాటుకు టాటా టెక్నాలజీస్ తో ఎంవోయూ కుదుర్చుకుంది. శనివారం సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో అధికారులు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉపాధి శిక్షణ శాఖ స్పెషల్ సీఎస్ రాణి కుముదిని, టాటా టెక్నాలజీస్ ప్రెసిడెంట్ పవన్ బగేరియాతో పాటు ఇతర ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విస్తరిస్తున్న పరిశ్రమల అవసరాలకు, ఇప్పుడున్న కోర్సులకు మధ్య భారీ అంతరముందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ అంతరాన్ని తగ్గించి యువతకు ఉపాధి అవకాశాలను అందించే కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2700 కోట్ల ఖర్చుతో ఐటీఐలలో ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది. అవసరమైన వర్కషాప్? ల నిర్మాణంతో పాటు యంత్రపరికరాల సామగ్రితో పాటు శిక్షణను అందించే ట్యూటర్ల నియామకాన్ని టాటా టెక్నాలజీస్ చేపడుతుంది. ప్రాజెక్టులో భాగంగా ఐటీఐలలో కొత్తగా 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులు ప్రవేశపెడుతారు. అన్ని రంగాల్లో యువత ఉపాధి అవకాశాలందించే నైపుణ్య అభివృద్ధి కోర్సులను ఎంపిక చేశారు. ప్రతి ఏడాది వీటితో 9000 మందికి అడ్మిషన్లు కల్పిస్తారు. దాదాపు లక్ష మందికి షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా శిక్షణను అందిస్తారు. ఈ విద్యా సంవత్సరం (2024-25) నుంచే ఈ ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అక్టోబర్ నుంచి మొదలయ్యే అకడమిక్ సెషన్ కు వర్క్షాప్లను అందుబాటులో ఉంచాలని, సరిపడేంత మంది ట్యూటర్లను నియమించాలని ముఖ్యమంత్రి టాటా టెక్నాలజీ ప్రతినిధులకు సూచించారు. కేవలం శిక్షణనివ్వటమే కాకుండా యువతకు ఉపాధి కల్పించేందుకు క్యాంపస్ ప్లేస్ మెంట్లపై దృష్టి పెట్టాలని, అందుకు సహకరించాలని కోరారు. ప్రత్యేక ప్లేస్ మెంట్ సెల్ ఏర్పాటుకు సహకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హైదరాబాద్ ను స్కిల్ డెవెలప్‌మెంట్ హబ్ గా తయారు చేసేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు. డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు తగిన నైపుణ్యాలను అందించేందుకు త్వరలోనే రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పేందుకు ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. అన్ని అవకాశాలను వినియోగించుకొని యువత అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు.

ఒంటరిగానే బరిలోకి..

వస్తుందని.. మీడియా తన విశ్వసనీయతను కోల్పోకూడదని సూచించారు. బహుజనుల ప్రయోజనాల దృష్ట్యా ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని బీఎస్పీ నిర్ణయం తీసుకుందని మాయావతి తెలిపారు. యూపీలో బీజేపీకి ఎంతో బలం ఉందని. అందుకే ప్రత్యర్థి పార్టీలు ప్రజలను గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరిగానే బరిలోకి దిగాలని నిర్ణయం తీసుకుందని ఈ డెసిషన్ మారదని మాయావతి స్పష్టం చేశారు.

ముగిసిన ఎన్డీఎస్‌ప కమిటీ పరిశీలన..

చర్చించి అవసరమైన సమాచారం తీసుకుంది. డ్రాయింగ్స్, మోడల్స్‌ను పరిశీలించి.. సందేహాలను నివృత్తి చేసుకుంది. ఇంజినీర్లతో సమావేశంలో కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అడిగిన వివరాలు పూర్తిగా చెప్పకపోవడంతోపాటు ఒకరిపైఒకరు సాకులు చెప్పే ప్రయత్నాన్ని ఆయన తప్పుపట్టినట్లు తెలిసింది. అయితే, ఆనకట్టల డిజైన్స్ ఖరారు చేసిన సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ (సీడీవో) సమావేశం పూర్తిగా జరగలేదు. దీంతోపాటు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఇంజినీర్లతోనూ భేటీ కాలేదు. గతంలో ఆయా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన వారితోనూ కమిటీ మాట్లాడలేదు. దీంతో మరోమారు సమావేశం జరిగే అవకాశం ఉంది. ఈ నెల 6న రాష్ట్రానికి వచ్చిన చంద్రశేఖర్ అయ్యర్ కమిటీ.. అదే రోజు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అధికారులతో భేటీ అయ్యింది. ఆ తర్వాత 2 రోజుల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలను సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించింది. మూడు ఆనకట్టలకు సంబంధించిన 19 అంశాల సమాచారాన్ని అడిగింది. కమిటీ అడిగిన సమాచారం ఇచ్చినట్లు చెబుతున్న నీటిపారుదలశాఖ అధికారులు.. ఇంకా ఏదైనా సమాచారం, వివరాలు అడిగితే కూడా ఇస్తామని అంటున్నారు. మేడిగడ్డ ఆనకట్ట పియర్స్‌లో పగుళ్లు, మిగిలిన రెండు ఆనకట్టల్లో వచ్చిన సమస్యలకు గల కారణాలపైనే కమిటీ ప్రధానంగా దృష్టి సారించింది. అందుకు సంబంధించే ఇంజినీర్లు, ఏజెన్సీల నుంచి సమాచారం, వివరణ అడిగింది. దిల్లీ వెళ్లిన తర్వాత కమిటీ అన్ని అంశాలను పరిశీలించి, అధ్యయనం చేసి రాష్ట్ర అధికారులకు తదుపరి సమాచారం ఇవ్వనుంది.

ఛార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ అమలు చేయండి

చేసుకుంటున్నా మీరు 25.44 లక్షల దరఖాస్తుదారుల కుటుంబాలకు జరిగే లబ్ధిని దృష్టిలో ఉంచుకొని వెంటనే ఉచిత ఎల్ఆర్ఎస్ మార్గదర్శకాలను విడుదల చేయాలని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ప్రజాపాలన, ప్రజా సంక్షేమం, గ్యారంటీలు, హామీలు అమలు అంటూ విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్న మీరు, ప్రభుత్వం మారి రాష్ట్రంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజలపై 20 వేల కోట్ల రూపాయల మేర ఎల్ఆర్ఎస్ ఛార్జీల భారం వేయడం ద్వంద నీతికి నిదర్శనమని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఎల్ఆర్ఎస్ గురించి మాట్లాడిన మాటలను మీరు ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. మీరు కూడా ఎల్ఆర్ఎస్ గురించి మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రభుత్వం మ్యారేజ్ రెగ్యులరైజేషన్ స్కీం కూడా తీసుకొస్తుందేమో అని మాట్లాడారని, ఈరోజు ఎల్ఆర్ఎస్ ప్రజలపై పెనుభారం వేసేలా అమలు చేసేందుకు ఆదేశాలు ఇచ్చారని తప్పుపట్టారు. గత ఎన్నికలకు ముందు ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోపిడీ చేయడమే అయినా ప్రభుత్వాలకు ప్రజలు తమ సొంత డబ్బులతో కొనుగోలు చేసిన భూములపైన రెగ్యులరైజేషన్ పేరుతో వాటాలు ఎందుకు తీసుకుంటుందన్నారని గుర్తు చేశారు. మరిప్పుడు ప్రభుత్వం ప్రజల నుంచి ఛార్జీల రూపంలో ఎందుకు దోపిడీ చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

గంగుల చెర నుంచి వక్ఫ్ భూములకు విముక్తి

ఈ స్థలం వక్ఫ్ బోర్డు పేరిట ఉన్నందున సంబంధిత గెజిట్ నుంచి దానిని తొలగించి తన పేరిట మార్పు చేయాలని మాజీ మంత్రి 2014లో పిటిషన్ నెంబర్ డబ్ల్యుపి నెం.29691 ద్వారా హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. నిజానికి దేవాదాయ భూములు ఆక్రమించడం, అమ్మడం, కొనడం నేరం. కానీ ఇవేవీ తలకెక్కించుకోని కమలాకర్, 34 ఎకరాలను దశల వారీగా కబ్జాచేసి అక్కడ మామిడి తోట వేశారు. విశాల వంతమైన అతిథి గృహం నిర్మించుకున్నాడు. చుట్టుప క్కల వందల కోట్ల రూపాయల గ్రానైట్ దందా కూడా సాగింది. దీనిపై గత కలెక్టర్లకు, పోలీస్ కమిషనర్లకు ఫిర్యాదులు వెళ్లినా ఆయనపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.

ఒకవైపు ఫిర్యాదులు.. ఇంకోవైపు దౌర్జన్యాలు

ఖాజీపూర్‌లోని 34 ఎకరాల స్థలం వక్ఫ్ బోర్డుకు చెందినది కావడంతో సదరు ఆస్తిని బోర్డుకు దఖలు పరిచి గంగుల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని గతంలో ఫిర్యాదులు వెళ్లాయి. ఈ క్రమంలో 2021లో తన పేరిట ఉన్న రిజిస్ట్రేషన్ రద్దు చేయొద్దని హైకోర్టును మరొకసారి ఆశ్రయించాడు. అయితే, వక్ఫ్ భూముల్లో వందల కోట్ల విలువైన గ్రానైట్‌ను దేశవిదేశాలకు అమ్ముకున్నాడని గంగులపై ఫిర్యాదులు రాగా, అదేక్రమంలో భూకబ్జా ఆరోపణలు ఎక్కువయ్యాయి. మే 13, 2023న కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామంలో (19వ డివిజన్) సర్వే నెంబర్ 194లో నిరుపేద ముస్లింలకు చెందిన 25 గృహాలను మంత్రి ప్రోద్బలంతో ఆయన అనుచరులు బుల్డోజర్లతో కూల్చేశారు. సదరు విషయంలో ఇప్పటికీ ఎలాంటి కేసూ నమోదు కాకపోవడం గమనార్హం. తాజాగా పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఉక్కుపాదం మోపడంతో గంగుల కనుసన్నల్లో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలు గుచూసి, అందులో ప్రమేయమున్న అనుచరులంతా జైలుపాలయ్యారు. ఖాజీపూర్ వక్ఫ్ భూముల అంశం సీపీ దృష్టికి రాగా, దానిపైనా సమగ్ర విచారణ చేపడు తున్నట్టు తెలిసింది. ముందుగా ఆయన అనుచరులను అరెస్ట్ చేసి తదనంతరం గంగులపైనే గురిపెట్టినట్టు సమాచారం.

త్వరలోనే వక్ఫ్ బోర్డుకు అప్పగింత!

ఒకవైపు గ్రానైట్ వ్యవహారాలు, ఇంకోవైపు భూ కబ్జాల విషయంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్‌పై ఎన్నో ఫిర్యాదులొచ్చాయి. పలుమార్లు ముస్లిం, స్వచ్ఛంద సంఘాలు ఆందోళనకు సైతం దిగాయి. ప్రధానంగా వక్ఫ్ భూముల అన్యాక్రాంతం మళ్లీ తెరపైకొచ్చింది. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ఆయనపై ఎలాంటి చట్టపరమైన చర్యలూ తీసుకోలేదు. కాంగ్రెస్ సర్కారు మాత్రం ప్రభుత్వ భూములు, దేవాదాయ, వక్ఫ్ భూముల కబ్జాల విషయాన్ని సీరియస్‌గా తీసుకుంటోంది. కరీంనగర్‌లో పూర్తి విచారణ అనంతరం మాజీ మంత్రి గంగుల కమలాకర్‌పై క్రిమినల్ కేసులు పెట్టాలని సర్కారు భావిస్తోంది. అనంతరం వక్ఫ్ భూములను బోర్డుకు తిరిగి అప్పగించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు తెలిసింది.

సిఎంను కలిసిన కర్నాటక మంత్రి

సిఎంతో కాంగ్రెస్ అభ్యర్థుల భేటీ

హైదరాబాద్(జనంసాక్షి):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కర్ణాటక మంత్రి జమీర్ హమీద్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిసారు. సచివాలయంలో సిఎంను కలిసి పలు అంవాలపై చర్చించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ టిక్కెట్లు దక్కిన అబ్యర్థులు కూడా కలిశారు. సిఎంను కలిసిన మహబూబ్ నగర్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే జహీరాబాద్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్ కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిశారు.

ఎన్‌డీఏలోకి టీడీపీ,జనసేన

త్వరలోనే అధికారిక ప్రకటన
స్వాగతించిన జేపీ నడ్డా

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఎన్‌డిఎలోకి తెలుగుదేశం పార్టీ చేరిక దాదాపు ఖరారు అయ్యింది. ఈ విషయంపై త్వరలోనే ఓ ప్రకటన రానుంది. అమిత్‌షాతో టిడిపి, జనసేన నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భేటీ అయ్యాక మార్గం సుగమం అయ్యింది. నేషనల్ డెమోక్రటిడ్ అలయెన్స్ (ఎన్డీఏ) కూటమిలో చేరాలని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌ను అమిత్ షా ఆహ్వానించారు. అందుకు ఇద్దరు నేతలు అంగీకరించారని తెలుస్తోంది. త్వరలో జరిగే ఎన్డీఏ భేటీకి తెలుగుదేశం పార్టీ హాజరయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కలసి పోటీ చేయనున్నాయి. ఈ మూడు పార్టీల మధ్య పోటీచేసే సీట్ల లెక్క తేలింది. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్ శనివారం నాడు చర్చలు జరిపారు. 50 నిమిషాల పాటు జరిపిన సమావేశంలో సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలని ముగ్గురు నేతలు నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. లోక్ సభ ఎన్నికలపై బీజేపీ దృష్టిసారించింది. ఎక్కువ సీట్లు అడగడంతో చర్చలు సుధీర్ఘం గా కొనసాగాయి. బీజేపీ, జనసేనకు 30 అసెంబ్లీ సీట్లు ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి. 145 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయనుంది. 25 లోక్ సభ స్థానాల్లో 8 సీట్లను బీజేపీ, జనసేనలకు ఇచ్చేందుకు టీడీపీ ప్రాథమికంగా అంగీకరించింది. 8 సీట్లలో బీజేపీ ఆరు చోట్ల బరిలోకి దిగే అవకాశం ఉంది. అసెంబ్లీ గురించి బీజేపీ అంతగా పట్టించుకోవడం లేదు. లోక్ సభ సీట్లపై మాత్రం దృష్టిసారించింది. ఎంపీ టికెట్లు ఎక్కువ కావాలని అమిత్ షా కోరారని వార్తలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ సీట్లకు సంబంధించి అధికార ప్రకటన రావాల్సి ఉంది. నేషనల్ డెమెక్రటిక్ అలయెన్స్ లోకి టీడీపీ చేరిక ప్రకటన ఏ క్షణమైనా రానుంది.

ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్

ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు మహాలక్ష్మి పథకం అమలుకు సిద్ధమయ్యారని... విజయవంతం చేశారని కొనియాడారు. 3 నెలల్లో 25కోట్ల మహిళలు ఇప్పటి వరకు ప్రయాణం చేశారన్నారు. అందుకు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నా మని చెప్పారు. గతంలో ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారని.. బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. ఇప్పుడు 2017 పీఆర్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టీసీ నష్టాల నుంచి ప్రాఫిట్ ఒరిఎంటేషన్ వైపుగా వెళ్తున్నాంమన్నారు. రిటైర్మెంట్ 21శాతం ఇవ్వాలని నిర్ణయించామని... దీనివల్ల ఏడాదికి భారం పడుతుంది.. అయినా కూడా ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. పేద ప్రజలకు ప్రయాణం సాధనం ఆర్టీసీ అన్నారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సుల కలర్స్ వేసి నడపుతున్నాం అనటం వాస్తవం కాదన్నారు. ఆటో కార్మికులకు కొంత అన్యాయం జరిగిందని.. వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా మాజీ మంత్రులు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. 'గతంలో ఉన్న మాజీ మంత్రులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.. కానీ మమ్మల్ని ఆటో కార్మికులకు 15000 ఇవ్వాలని కోరుతున్నారు' అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని.. దాన్ని అమలు చేయడంలో ఆర్టీసీ బాధ్యతను నెరవేరుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పెండింగ్‌లో రూ.280కోట్ల బాండ్స్ నెక్లెస్ రోడ్డులో సీఎం, డెప్యూటీ సీఎం ప్రకటించారు. రెండు రోజుల్లోనే పేమెంట్స్ జరుగుతాయన్నారు. కార్మికులకు బోనస్, ఇతర బెనిఫిట్స్ ఇచ్చే విధంగా ముందుకెళ్తున్నామన్నారు. 21శాతం ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని.. దాంతో ప్రతి ఏటా రూ.418.11కోట్ల భారం పడుతుందన్నారు. ఆర్టీసీ కుటుంబాలు తమకు మద్దతు తెలిపాయన్న మంత్రి.. వారికి అండగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జూన్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందన్నారు.

12న తెలంగాణ కేబినెట్ భేటీ

నేపథ్యంలో హడ్కో నుంచి రూ. 3,000 మేర రుణాలు సమకూర్చుకోడానికి హౌజింగ్ బోర్డుకు ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చింది. ఈ విషయాన్ని మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తెలపనున్నది. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లోని మహాలక్ష్మిలోని నెలకు రూ. 2,500 చొప్పున మహిళలకు ఆర్థిక సాయం అందించడంపైనే కేబినెట్ చర్చించి ఆమోదం పొందనున్నది. వీటికి తోడు విధానపరమైన మరికొన్ని అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు రానున్నాయి. త్వరలో లోక్‌సభ ఎన్నికల కోడ్ రానుండడంతో ఈ లోపే ఆరు గ్యారంటీల్లో పెండింగ్‌లో ఉన్నవాటికి మంత్రివర్గం ఆమోదం పొందడంతో పాటు ఆన్-గోయింగ్ స్కీములుగా ఉంచేందుకు ప్రారంభోత్సవాలు చేయాలని అనుకుంటున్నారు.

11న భద్రాచలంకు సీఎం

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం టూర్ ఖరారైంది. సీఎం టూర్, ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్, ఎస్పీ రోహిత్, జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..11వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి భద్రాచలంలో పర్యటించనున్నారని తెలిపారు. ఉదయం ముందుగా సీఎం రేవంత్ భద్రాచల సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని, మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో మూడు వేలమంది ప్రజల సమక్షంలో ఇందిర మ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తారు. ఆ తరువాత భోజనం ఉంటుంది. భోజనం అనంతరం మణుగూరు లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొని ప్రసంగిస్తారు.

ఎలక్షన్ కమిషనర్ అరుణ్ గోయెల్ రాజీనామా

అయితే మరికొద్ది రోజుల్లో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో అరుణ్ గోయెల్ రాజీనామా చేయడం గమనార్హం. కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన కమిషనర్‌తో పాటు మరో ఇద్దరు కమిషనర్లు ఉంటారు. అయితే అరుణ్ గోయల్ రాజీ నామా కంటే ముందే సంఘంలో ఓ స్థానం ఖాళీగా ఉంది. ఇప్పుడు ఆయన కూడా రాజీనామా చేయడం వ ల్ల చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్ మాత్రమే మిగిలారు.

కులగణన ద్వారా రిజర్వేషన్లపై పరిమితి ఎత్తేయొచ్చు

"దేశంలో పేదవారు ఎవరు అని మనం ఎప్పుడైనా ఆలోచించామా? వారు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారు? ఇవన్నీ లెక్కించాల్సిన అవసరం లేదా?" అని ఎక్స్ వేదికగా రాహుల్ ప్రశ్నించారు. "అధికారంలోకి వచ్చాక కులగణన, ఆర్థిక స్థితిగతుల నమోదు అనే రెండు చరిత్రాత్మక చర్యలు తీసుకుంటాం. వీటి ఆధారంగా 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేయొచ్చు. ప్రతీ ఒక్కరికీ సరైన పద్ధతిలో రిజర్వేషన్లు, హక్కులు, భాగస్వామ్యం దక్కుతుంది" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

పాతబస్తీ అభివృద్ధి అడ్డుకుంటే నగరబహిష్కరణే.. జాగ్రత్త!

నిర్మించే రీజినల్ రింగ్‌రోడ్డుతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగిస్తా మని.. ఇందులో రాజీపడబోమని సీఎం అన్నారు. రూ.50 వేల కోట్లతో మూసీనదిని ఆధునికీకరిస్తాం. శంషాబాద్ నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే... నన్ను మల్కాజిగిరి ఎంపీగా ప్రజలు 30 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించారు. మీరు ఎంపీ గా గెలిపిస్తే పీసీసీ అధ్యక్షుడిని అయ్యా. ఆ తర్వాత సీఎం అయ్యా. ఇదంతా మీ అభిమానం. మిమ్మల్ని ఎప్పటికీ మరిచిపోను. హైదరాబాద్‌కు మెట్రో తెచ్చింది కాంగ్రెస్. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ కు మెట్రో విస్తరిస్తాం. నాగోల్ టూ ఎల్బీ నగర్ అక్కడి నుంచి చాంద్రాయన్ గుట్ట వరకు అక్కడ నుంచి ఎయిర్ పోర్ట్‌కు మెట్రో విస్తరిస్తాం. 354 కిలో మీటర్ల మేర ఆర్ఆర్ఆర్ రీజినల్ రింగ్ రోడ్డు రాబోతుంది. మెగా మాస్టర్ ప్లాన్ 2050 తెచ్చి తెలంగాణను అభివృద్ధి చేస్తాం' అని ఆయన స్పష్టం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు తాగునీరు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని చెప్పారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఓఆర్ఆర్ తదితర పనులన్నీ కాంగ్రెస్ హయాంలోనే పూర్తయ్యాయని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా కలుస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. రేవంత్‌ని మల్కాజ్‌గిరి ఎంపీగా ఎల్బీనగర్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని.. ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకరించాలని ఆయన కోరారు. వంతెన ప్రారంభంతో బైరామల్‌గూడ కూడలి సిగ్నల్ ఫ్రీగా మారింది. శంషాబాద్ విమానాశ్రయం, ఒవైసీ ఆసుపత్రి వైపు నుంచి నాగార్జునసాగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు ఈ పైవంతెన ఉపయోగ పడుతుంది. కూడలిలో ఈ వంతెన 'వై' ఆకారంలో విడిపోతుంది. ఎడమ వైపు వెళ్తే చింతలకుంట చెక్‌పోస్టు రోడ్డుకు, కుడి వైపు వెళ్తే బీఎన్‌రెడ్డినగర్ రోడ్డుకు కలుస్తాయి. ఇదే కూడలిలో ప్రస్తుతం రెండు లూప్‌లు నిర్మాణంలో ఉండగా.. పైవంతెన శనివారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఎల్బీనగర్ వాసులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న బైరామల్ గూడ మల్టీలెవల్ ఫ్లైవర్ శనివారం వినియోగంలోకి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మంత్రులు శ్రీధర్ బాబు, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ తదితరులుప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొడంగల్‌లో చేదు అనుభవం ఎదురైనా మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేశా. ఎల్బీనగర్ నియోజకవర్గం నాకు 30 వేల మెజార్టీ ఇచ్చి ప్రజా గొంతుకను చేసింది. ఇక్కడికి ఎప్పుడు వచ్చినా నా గుండె వేగం పెరుగుతుంది. ఈ ప్రాంతంలో ఎక్కువ మంది నా బంధువులు, ఆత్మీయులే ఉన్నారు. హైదరాబాద్‌లో జనాభా పెరుగుతోంది. వారి అవసరాలకు తగ్గట్టు కృష్ణా జలాలు పెంచాం. మెట్రో రైలును విస్తరిస్తూ ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకూ తీసుకెళ్తాం. ఎల్బీనగర్ నుంచి శంషాబాద్ వరకు మెట్రో రాబోతోంది. పాతబస్తీ మెట్రోను ఆపాలని ఎవరో దిల్లీకి లేఖ రాశారంట. అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తున్న వారికి నగర బహిష్కరణ తప్పదు. మూసీ నది మురికి కూపంగా మారడంతో జనం అనారోగ్యాల బారిన పడుతున్నారు. హైదరాబాద్‌లో మూసీ కాలుష్యం నల్గొండ జిల్లాలోని 50 వేల ఎకరాలను కలుషితం చేస్తోంది. వైబ్రంట్ తెలంగాణ 2050కి ప్రణాళికలు తయారు చేస్తున్నాం. మూసీ అభివృద్ధికి టెండర్లు పిలిచాం, మాస్టర్ ప్లాన్ అందగానే ప్రజాభిప్రాయ సేకరణ చేస్తాం. ఔటర్ రింగురోడ్డు, విమానాశ్రయం కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయి. వాటితో ఎన్నో కంపెనీలు రావడంతో తెలంగాణకు మంచి గుర్తింపు వచ్చింది. రాబోయే వందేళ్లు గొప్ప నగరంగా ఉండేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం.

పెద్దన్నలా సీఎం రేవంత్‌రెడ్డి

- ఉద్యోగులపై హరీశ్‌రావు వ్యాఖ్యలు సరికాదు
- గత ప్రభుత్వం బిల్లులు, డీఏలను పెండింగ్‌లో పెట్టింది
- టీఎన్జీవోల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్
- టిఎన్జీవోల సంఘ భవనంలో కరీంనగర్ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల సమావేశం

కరీంనగర్ బ్యూరో, మార్చి 09 (జనం సాక్షి) : ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు విడుదల చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ అన్నారు. శనివారం రోజు స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల మధ్య కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి టీఎన్జీవోల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం రోజు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఉద్యోగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసినటువంటి బకాయిలను తప్పకుండా ఈ ప్రభుత్వం తీరుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులకు ఒకటవ తారీఖున జీతాలు ఇచ్చినందుకుగాను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి పెద్దన్న పాత్రలో ఉండి ఉద్యోగుల సమస్యలను తీర్చవలసిందిగా కోరడం, మాజీ మంత్రి హరీష్ రావు ఉద్యోగులపై చేసినటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ విధంగా చేసుకొనేవారు స్వయంకృతాపరాధంగా వారి ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య దూరాన్ని పెంచుకున్నారని గత ప్రభుత్వంలో ఉద్యోగ సంఘ నాయకులను పిలిపించి 317, పిఆర్సికి సంబంధించి మాట్లాడడం జరిగి ఉంటే ఈ రోజు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగులు ఓటు వేసే వారు కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఏసీ గదులకు సంబంధించి చేసిన వ్యాఖ్యలపై వారు స్పందిస్తూ దాదాపుగా 90% ఉద్యోగులకు ఫ్యాన్లు కూడా లేవని అట్టి సందర్భంలో ఉద్యోగులు పనిచేస్తున్నారని మాజీ మంత్రి కి తెలియజేయడం జరిగిందని అదే విధంగా సకలజనుల సమ్మెలో, పెన్డౌన్ ద్వారా తెలంగాణ సాధించుకోవడం జరిగిందని అట్టి సందర్భంలో ఉద్యోగులకు బంగారు తెలంగాణ ఇస్తామని హామీ ఇవ్వడంలో గత ప్రభుత్వం దారుణంగా విఫలమైందని వారు తెలిపారు.

గత ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సినటువంటి డిఏలను, పెండింగ్ బిల్లులను పెండింగ్లో పెట్టి అనవసరమైన ఖర్చులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా అస్తవ్యస్తం చేయడం జరిగిందని తెలిపారు. టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగులకు, ప్రజలకు మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం ఉద్దేశపూర్వకంగా జరుగుతుందని ఈ ప్రయత్నాన్ని ఉద్యోగ సంఘ నాయకులుగా తిప్పి కొట్టడం మా బాధ్యతని వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే క్రమంలో ఉద్యోగులు ఎంతో శ్రమతో అట్టి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తారని అట్టి ఉద్యోగులపై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి మాజీ మంత్రి ఉద్యోగులపై నోరు జారడం శోచనీయమని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు నెలలో 30 రోజుల్లో కష్టపడి పనిచేసిన జీతం అనేది ఒకటో తారీఖున రాకపోవడం గవర్నమెంట్ కు వద్ద రెండు సంవత్సరాలు నుండి ఎన్నో బిల్లులు పెండింగ్లో, డిఏ లు బకాయి పడటం వల్ల ఉద్యోగులు చాలా నష్టపోయారని అదేవిధంగా 317 జీవో వల్ల ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు తీవ్రం నష్టం జరిగిందని తల్లికి బిడ్డ, భార్యకు భర్త దూరంగా పనిచేయాల్సిన కర్మ ఏర్పడదని వారు తెలియజేశారు. రైతులకు రైతుబందు, ఉద్యోగుల జీతాలకు లెంక పెట్టడం సబబు కాదని రైతులకు సంబంధించిన రైతుబంధుకు సంబంధించి ప్రత్యేకంగా బడ్జెట్ సమావేశాల్లో ఎవరి బడ్జెట్లు వారికి కేటాయించడం జరుగుతుందని దేశానికి వెన్నుముక అయినటువంటి రైతుకు లాభసాటిగా ఉండే రైతుబంధుకు ఉద్యోగులు ఎప్పుడు వ్యతిరేకం కాదని ఉద్యోగులలో రైతు బిడ్డలు ఉన్నారని వారికి అట్టి రాయితీ లభిస్తుందని వారు తెలిపారు. ఉద్యోగులకు రావలసిన సంవత్సరానికి ఒక ఇంక్రిమెంటు , సంవత్సరానికి రెండు డిఏలు, ఐదు సంవత్సరాలకు ఒక పిఆర్సి ఇవన్నీ రాజ్యాంగపరంగా వారికి కల్పించిన హక్కులని అట్టి ఆర్థికపరమైన హుక్కులను ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలకు ముడి పెట్టడం వల్ల ఉద్యోగులకు ప్రజలకు దూరం పెరుగుతుందని అది మంచిది కాదని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, నాగుల నరసింహస్వామి, అసోసియేట్ అధ్యక్షులు రాగి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, అర్బన్ అధ్యక్షులు సర్దార్ హర్మేందర్ సింగ్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, డిపార్ట్మెంట్ అధ్యక్షులు గుంటి బిక్షపతి, కొండయ్య, నగేష్ గౌడ్, రాజ మనోహర్ గౌడ్, సేవ్య నాయక్, విజయ్ కుమార్, కేశవరెడ్డి రామస్వామి నరసింహారెడ్డి మహిళా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ శారద, జిల్లా నాయకులు సబిత, సునీత, సరిత, హరిప్రియ, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీని ఏ ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించారు?

- ఆస్పత్రి ప్రారంభోత్సవం సందర్భంగా కలెక్టర్‌ను ప్రశ్నించిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చ్ 9 (జనం సాక్షి) : ఏ ప్రోటోకాల్ ప్రకారం మహమ్మద్ ఆలి షబ్బీర్ ఆలి ని ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఆహ్వానం పలికారని, ప్రభుత్వ సలహాదారు పేరు శిలాఫలకం పై ఏ జి ఓ ప్రకారం పెట్టారని కలెక్టర్ సమాధానం చెప్పాలని కలెక్టర్‌ను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి జిల్లాలోని మిగితా ముగ్గురు ఎమ్మెల్యేలకు ఎందుకు ఆహ్వానం పంపలేదని,అధికార పార్టీ నాయకులకు డబ్బులు ఇచ్చి కామారెడ్డిలో పోస్టింగ్ వేయించుకున్నారని, కానీ ఇక్కడ అవినీతి జరగనివ్వనని అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల విషయంలో శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పై విధంగా స్పందించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై, ప్రోటోకాల్ కి విరుద్ధంగా వ్యవహరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారుల తీరు పై విలేకరులతో మాట్లాడారు.కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రారంభిస్తున్న 2వ అంతస్తు సేవలకు ఏ ప్రోటోకాల్ ప్రకారం మహమ్మద్ అలీ షబ్బీర్ ఆలిని ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఆహ్వానించారని ప్రశ్నించారు. ప్రభుత్వ సలహాదారు పేరు శిలాఫలకం పై ఏ జి ఓ ప్రకారం పెట్టారని, కలెక్టర్ సమాధానం చెప్పాలనీ అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి జిల్లాలోని మిగితా ముగ్గురు ఎమ్మెల్యేలకుఎందుకు ఆహ్వానం లేదని ప్రశ్నించారు. కొంత మంది ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ నాయకులకు డబ్బులు ఇచ్చి కామారెడ్డిలో పోస్టింగ్ వేయించుకున్నారని, కానీ ఇక్కడ అవినీతి జరగనివ్వనని హెచ్చరించారు.

హైదరాబాద్ ఐఐటికి 60కోట్లు మంజూరు

హైదరాబాద్, మార్చి9 (జనంసాక్షి) : అత్యాధునిక మైక్రోస్కోపీ పద్ధతులను ఉపయోగించి, వినూత్న పరిశోధనలు చేయడానికి సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్(ఐఐటీహెచ్)కు రూ.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అధునాతన అనలిటికల్ టెక్నికల్ హెల్ప్ ఇనిస్టిట్యూట్స్ (సాతి) పథకం ద్వారా కేంద్ర డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్టీ) ఈ నిధులను విడుదల చేసింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన సాతీ కార్యక్రమంలో ఐఐటీ-హెచ్ పరిశోధనలను అభినందిస్తూ డైరెక్టర్ బీఎస్ మూర్తికి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ షీల్డ్‌ను బహూకరించారు. అనంతరం ఐఐటీ-హెచ్ పరిశోధనల కోసం నిధులను ప్రకటించారు.

వారి కండ్లు సజీవం..

- కుటుంబ సభ్యుల మహోపకారం

గోదావరిఖని, మార్చి 9, (జనంసాక్షి) : మరణించినా..వాళ్ల కళ్లు ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి.. మరో నలుగురికి వెలుగులు నింపాయి. గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌కు చెందిన శ్రీపాద స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కొత్వాల కిషన్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు దేవీ లక్ష్మీ నరసయ్య, అతహరుద్దీన్, పృథ్వి రాజు మృతుని కుటుంబ సభ్యులకు నేత్రదానం పట్ల అవగాహన కల్పించారు.దుఃఖంలో ఉన్నా కుటుంబ సభ్యులు నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు.హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ లక్ష్మణ్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రవణ్ కుమార్, రాష్ట్ర ప్రతినిధులు లింగమూర్తి, భీష్మ చారి, కేఎస్ వాసు, జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి, కార్యదర్శి రాజమౌళి, కనకయ్య పాల్గొన్నారు. అదే విధంగా గోదావరిఖని చంద్రశేఖర్‌నగర్‌కు చెందిన కోరే సదానందం(48) మెడికల్ వ్యాపారి శనివారం గుండెపోటుతో మృతి చెందాడు.కళ్యాణ్‌నగర్‌లో సదానందం మెడికల్ షాప్ నిర్వహిస్తున్నాడు. మృతుని నేత్రాలను దానం చేయడం ద్వారా మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ ప్రతినిధి, సీనియర్ మెడికల్ వ్యాపారి లక్కం భిక్షపతి అవగాహన కల్పించారు.కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. టెక్నీషియన్ అరిఫ్ ద్వారా సేకరించిన నేత్రలాను హైదరాబాద్‌లోని వాసన్ ఐ బ్యాంక్ కు తరలించారు.మృతునికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు కే.రాజేందర్, బెనిగోపాల్ త్రివేది, సుదశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమౌళి నివాళులర్పించారు. గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన అనిగాల కనకమ్మ(60) అనే వృద్ధురాలు అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. నేత్రదానం చేస్తే మరో ఇద్దరికి చూపును ప్రచురించవచ్చని కుటుంబ సభ్యులకు జర్నలిస్ట్ కోలేటి భాస్కర్ అవగాన కల్పించారు.కనకమ్మ నేత్రాలను దానం చేయడానికి ఆమె భర్త అంకూస్, కొడుకులు పోశాలు, ఓదెలు, రమేష్, కూతురు పుష్పలత ముందుకు వచ్చారు. టెక్నీషియన్ అరిఫ్ ద్వారా సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమౌళి ఆధ్వర్యంలో సేకరించిన నేత్రాలను హైదరాబాద్‌లోని వాసన్ ఐ బ్యాంకుకు తరలించారు.నేత్రదాతకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, సానా రామకృష్ణరెడ్డి, నూక రమేష్, ప్రతినిధులు చంద్రమౌళి, కే.ఎస్. వాసు, భీష్మాచారి, అన్నపూర్ణ, శారదా, కవిత, చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జీఏంలు

రామగిరి, మార్చి 9, (జనంసాక్షి) : సింగరేణి ఆర్‌జీ-3, ఏపీఏ ఏరియాలోని ఎస్ అండ్ పిసి ఆవరణలోని శ్రీశ్రీశ్రీ త్రయంబ కేశ్వరాలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకరరావు, ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.శివాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.వారితో పాటు ఎస్‌వో టూ జీఎం జి.రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మినారాయణ, అధికారులు కే.చంద్రశేఖర్, ముప్పిడి రవీందర్‌రెడ్డి, కే.ఐలయ్య, గుర్రం శ్రీహరి, కోల శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మొదటి ప్రయత్నంలోనే జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక

- దేవాపూర్‌కు చెందిన గడ్డం మేఘనకు శుభాకాంక్షల వెల్లువ

బెల్లంపల్లి, మార్చి 9, (జనంసాక్షి) : ఉస్మానియా విశ్వ విద్యాలయం న్యాయ కళాశాల ఆధ్వర్యంలో దుసిమస్ లిటరసీ అండ్ కల్చరల్ ఫెస్టివల్లో ,రెండు తెలుగు రాష్ట్రాలలో మొదటి ప్రయత్నంలోనే జూనియర్ సివిల్ జడ్జి ఎంపికైన గడ్డం మేఘన నూ తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి సన్మానించడం జరిగింది. గడ్డం మేఘన మంచిర్యాల జిల్లా దేవపూర్ మండలానికి చెందిన అమ్మాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ అడ్డిషనల్ అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవీందర్ యాదవ్, సీనియర్ ప్రొఫెసర్ జిబి రెడ్డి, ప్రిన్సిపల్ రాధిక యాదవ్ మరియు ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ న్యాయ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పసుపు బండారి కోసం భక్తుల రాక

- కొమురవెల్లిలో తోపులాటతో స్వల్ప ఉద్రిక్తత

సిద్దిపేట, మార్చి9 (జనంసాక్షి) : సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి క్షేత్రంలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకున్నది. మహాశివరాత్రి సందర్భంగా మల్లన్న ఆలయంలో పెద్దపట్నం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దీంతో ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. లింగోద్భవ కాలంలో ప్రారంభమైన పెద్దపట్నం.. శనివారం వేకువజాము వరకు కొనసాగించారు. ఆలయ అర్చకులు స్వామి వారి ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చి పట్నం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారు పట్నం దాటిన అనంతరం భక్తులు మల్లన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పసుపు బండారి కోసం భక్తులు ఎగబడ్డారు. పట్నం చుట్టూ ఏర్పాటు చేసిన ఇనుప కంచెల పైనుంచి దూకారు. దీంతో వారిని వారించడానికి పోలీసులు కష్టపడాల్సి వచ్చింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో తమ లాఠీలకు పనిచెప్పారు. మహిళా భక్తులపై లాఠీచార్జ్ చేశారు.

కేంద్ర సీఐఎస్ఎఫ్ బలగాల ఫ్లాగ్ మార్చ్

కరీంనగర్ బ్యూరో, మార్చి 09 (జనంసాక్షి) : రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ కు విచ్చేసిన సి.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో శనివారం నాడు గన్నేరువరం, వీణవంక పోలీసు స్టేషన్ ల పరిధిలో, గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ ఫ్లాగ్ మార్చ్ గన్నేరువరం, వీణవంక మండల కేంద్రాల్లో , చల్లూరు గ్రామంలో నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నందు సి.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సి.ఐ.ఎస్.ఎఫ్ సేవలు వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్, కంపెనీ కమాండంట్ విక్రాంత్, అసిస్టెంట్ కమాండంట్ విజేందర్, సురేష్ (ఆర్.ఐ.అడ్మిన్), వీణవంక ఎస్సై తోట తిరుపతి, గన్నేరువరం ఎస్సై తాండ్ర నరేష్ , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికపై లైంగికదాడి

మేడ్చల్, మార్చి9 (జనంసాక్షి) : మేడ్చెల్ జిల్లా జీడిమెట్ల జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. మహిళతో సహజీవనం చేస్తోన్న ఓ వ్యక్తి ఆమె కూతురిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. గతంలో భర్త నుంచి విడిపోయిన బాధిత బాలిక తల్లి చంద్రశేఖర్ అలియాస్ సిద్ధుతో కలిసి సహజీవనం చేస్తోంది. ఆమెకు ముగ్గురు పిల్లలున్నారు. వీరు తండ్రి వద్ద ఉండగా.. దసరా పండుగకు బాలిక తల్లి ఇంటికి వచ్చింది. ఈ క్రమంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ పలుమార్లు అత్యాచారం చేశాడు. అప్పటి నుంచి వేధింపులు కొనసాగుతుండగా చివరకు తాళలేక బాలిక తల్లికి చెప్పింది. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పలు రూట్లలో పెరిగిన స్టాపులు

హైదరాబాద్, మార్చి 9 (జనంసాక్షి) : తెలంగాణలో ప్రయాణికులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. పలు రైళ్లకు 14 స్టేషన్లలో అదనపు స్టాపులు కల్పించింది. తన విజ్ఞప్తి మేరకు ఈ స్టాపులు ఇచ్చిందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. సికింద్రాబాద్, హైదరాబాద్, గుంటూరు రైల్వే డివిజన్ల పరిధిలో నడిచే పలు రైళ్లకు తెలంగాణలోని 14 స్టేషన్లలో అదనపు స్టాపేజీలు వచ్చాయని.. అందులో సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోనే 9 స్టేషన్లు ఉన్నాయని తెలిపారు.

నాణ్యమైన సేవలను అందించి ప్రజల మన్ననలు పొందాలి

- నగరంలో మహేక్ క్యాటరింగ్.. కింగ్స్ హలీంను ప్రారంభించిన కరీంనగర్ నియోజక వర్గం కాంగ్రెస్ ఇంఛార్జి పురుమల్ల శ్రీనివాస్

కరీంనగర్ బ్యూరో, మార్చి 09 (జనం సాక్షి) : అత్యుత్తమ ప్రమాణాలతో నాణ్యమైన సేవలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజు నగరంలోని హోటల్ మానేరు ఎదుట, ఆర్అండ్ బి బిల్డింగ్ రోడ్లో మహేక్ క్యాటరింగ్ సెంటర్, కింగ్స్ హైదరాబాద్ హలీంను పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... శుచి, శుభ్రత తో పాటు మంచి ప్రమాణాలతో సేవలు అందించినప్పుడే ప్రజల మన్ననలు పొందుతామన్నారు. కింగ్స్ హలీం నగరంలో మరిన్ని బ్రాంచ్ లు ఏర్పాటు చేసి విస్తరించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు కింగ్ జావిద్, ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ప్రముఖ హైదరాబాదీ చెఫ్ బాబా పటేల్, మియా భాయి, ఖాజా భాయి, చింతకుంట ఎంపిటిసి పత్తేమ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు

రామగిరి, మార్చి 9, (జనంసాక్షి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ గనుల, విభాగాల మహిళ ఉద్యోగలకు శనివారం నాడు జీ.ఎం కార్యాలయ ప్రాంగణంలో వివిధ ఆటల పోటీలను నిర్వహించడం జరిగినది. ఇట్టి ఆటల పోటీలను పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక సంఖ్యలో మహిళలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని, గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు ఈ నెల 11వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాలు లో నిర్వహించనున్న మహిళ దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివైపిఎంలు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, డిప్యూటీ మేనేజర్(ఐ.టి) ఆర్.రాజేశ్వరి, ఎస్టేట్స్ అధికారిని ఎస్.శ్యామల సేవా కోఆర్డినేటర్ బీ.రాయమల్లు తో ఇతర మహిళలు పాల్గొన్నారు.

ఉమా మహేశ్వరాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఆర్మూర్, మార్చి 9 (జనం సాక్షి): ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఉమ్మెడ గోదావరి నది తీరాన గల ఉమామహేశ్వర ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినంగా స్థానిక ఆలయ సభ్యులు సాదర స్వాగతం పలికారు. ఆలయ విశిష్టత,ప్రాముఖ్యత గురించి ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ సభ్యులు ఐక్యత తో ఆలయం మరింత ప్రాచుర్యం పొందాలని, మొదటిసారి వచ్చిన తనకు ఆలయ పరిసరాలు ఆకట్టుకున్నాయన్ని అన్నారు.ఆలయంలో శివలింగం చూస్తే తెలియని అనుభూతి ఉందని వర్ణించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భుతం సాయిరెడ్డి,ఉమ్మేడ మాజీ ఉప సర్పంచ్ దొంకేశ్వర్ సాయిరెడ్డి,రవీందర్,ముత్యం తదితరులు పాల్గొన్నారు.

చామకూర "పొట్లమా"..

చట్టసభల చుట్టమా!

నోరేమో నోరారా ఇంకెవ్వరూ పొగడనంత పొగుడుతుంది. కాళ్ళూ, మనసూ, కదలికలేమో ఇంకొక వైపు వాయు వేగంతో పోతాయి. పార్టీ, అధిష్టానం/హైకమాండ్ అనే గంభీర పదాల పెద్దలతో భేటీ ఏది ఎపుడు చివరిదో ప్రశ్నార్థకం, అయోమయం. ఎన్నికలపుడే కాదు, ఇదో నిరంతర ప్రక్రియ కమ్ జాడ్యం కమ్ రుగ్మత! జస్టిఫికేషన్లు, సమర్థనలు, కారణాలు, లోపాయకారి ఉపాయాలు, అపాయాలు ఉచ్చు, ఉపద్రవాలు, మాయోపాయ నేపథ్యాలు, మనుగడ, లక్ష్యాలు, ఆశలు, ఆకాంక్షలు సరేసరి. ఇవన్నీ ప్రధాన పార్టీల్లో తిష్ట వేసినవే. చాలా మంది లీడర్లతో అల్లుకుపోయినవే. మచ్చుకు.. రుచికరమైపోయిన చామకూర పొట్లం స్టోరీ పొలిటికల్ సెక్టార్లలో హెక్టార్ల కొద్దీ నోరూరించడమే కరెంట్ టాపిక్. పొట్లం గట్టిన బిర్యానీకి బొట్టు బిల్ల పెట్టినట్టు..ఎంతో ఫేమస్ సినీ గీతం. వంటింటి రెసిపీలో చామకూర పొట్లమూ టేస్టీ టేస్టీనే. ఆలు బోండా బజ్జీ మాదిరిగా శనగ, బియ్యపు పిండి తగిన మాసాలా దినుసులతో ముద్ద చామకూర ఆకులో చుట్టి నూనెలో దోరగా, సుకుమారంగా వేయిస్తే మజా మజా చామకూర పొట్లం రెడీ. భోజనంతో ఆ పొట్లం తింటుంటే అనుభూతే వేరు. తెలంగాణ రాజకీయాల్లోనూ "పొట్లాల" మాదిరి చామకూర వడ్డన మొదలై పదేళ్ళు కావస్తోంది. కాకపోతే యునైటెడ్ ఆంధ్రప్రదేశ్ పాలకుడు చంద్రబాబు నాయుడు మల్కాజిగిరి పార్లమెంటు సీటు ద్వారా పొలిటికల్ మార్కెట్ లో "చామకూర" పాపులర్ కు ఆద్యులు. అపుడు ఏరికోరి ఎందుకు ఎంపిక చేశారో, బాబు గారి ఆనాటి వ్యూహాత్మక లెక్కలేమిటో పొలిటికల్ సర్కిల్స్ లో ఎరుకే. మల్కాజిగిరి పార్లమెంటు ఆ పిదప మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంటూ చామకూర కారిడార్ గా టీఆర్ఎస్/బీఆర్ఎస్ ఆథరైజ్ చేసింది. ఆపైన శాసనసభలోనూ ప్రవేశం దక్కింది. అంతేకాదు కేసీఆర్ మంత్రి మండలిలోనూ ఆమాత్య యోగమొచ్చింది. ప్రస్తుతమైతే అసెంబ్లీలో మామా, అల్లుడికీ ప్రాతినిధ్యం సొంతమైంది. అక్కడితో ఆగిపోలేదు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో అదే మల్కాజిగిరి స్థానంపై కుమారుడి దస్తీకి తమ చెక్కుచెదరని దోస్తీ పూనిక సౌండ్ లో తాజాగా ట్విస్ట్ నెలకొంది. అసెంబ్లీ-లోక్ సభ రెండు చట్ట సభలకు ఏకకాలంలో చుట్టంలా యోచన, ప్రయత్నాలు నిన్న మొన్నటి దాకా రాజకీయ వర్గాల్లో చక్కర్లు కొట్టాయి. పార్లమెంటుకు పోటీ కోసం బీ ఫాం/టికెట్, నామినేషన్ల తంతు ముగిసేదాకా మలుపుల తలుపులు పార్టీల్లో తెరిచే ఉంటాయి. ఇక్కడ ఎటొచ్చీ ఆశ్చర్యం, విస్మయం ఏమంటే ఎదిగిన రాజకీయ పార్టీ(లు) కూడా చామకూర రుచిని త్యజించకపోవడం. ఏక్ సే ఏక్ క్యాండిడేట్స్, ఔత్సాహికులు, నిబద్ధులు, త్యాగాలు చేసిన వారు ఎందరో ఉండగా, లోకం గొడ్డుపోయినట్టు పార్లమెంటుకూ అదే కుటుంబం నుంచి పరిశీలించడం రిచ్ పార్టీ(ల) భావదారిద్ర్యం కాదా? ఆ దుస్థితి గొంతు దాటి ఎంతదాకా పోయిందంటే...తమంతట తామే పోటీ చేయం అని ముఖం మీద చెప్పేసే దాకా! ఇంతకుమించిన నెర్వస్, విషాదం ఏ పార్టీకైనా రాకూడనిదే.

దుర్గాప్రసాద్ ఇల్లెందుల
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
హైదరాబాద్
9440850384

అతి సర్వత్రా వర్జయేత్

ఆసక్తి ఎక్కువయితే
పెరుగుతుంది ఆందోళన
ఆశ అతిగా ఉంటే
అధికమవుతుంది ఒత్తిడి!
వినయం అతి అయితే
దూర్త లక్షణం

అధిక అహంకారం
దుర్మార్గుడి లక్షణం!
లభించాలి కీర్తి కిరీటం
శిరాభరణము లా ఉండాలి
కాకూడదు శిరో భారం
సరికాదు పాకులాట పేరుకై!
పరిధిలో ఉంటే అంతా

మన పరివారము
దాటి ప్రవర్తిస్తే అపుతాము
పరాయివారము!
అతి సర్వత్రా వర్జయేత్!
మితి సతతం సమ్మతం!!

జగ్గయ్య.జి
9849525802

అరాచక విద్వేషానికి బాధ్యులెవరు?

ఢిల్లీ లోని ఇంద్రలోక్ వద్ద రోడ్డు మీద ప్రార్థన (నమాజ్) చేస్తున్న వారిని ఒక పోలీస్ అధికారి బూటు కాలు తో తన్ను కుంటూ, కాలర్ పట్టి లేపిన, ఒక విద్వేష, అరాచకం ను దేశమంతా, ప్రపంచం అంతా చూసింది. పోలీస్ అధికారి మనోజ్ ను వెంటనే సస్పెండ్ చేశారు.దేశ రాజధానిలో జరిగిన ఈ సంఘటన పై కోపం తో జనం ఆందోళనకు దిగారు. పోలీస్ ఉన్నధికారుల విజ్ఞప్తి మేరక, దానికి కారణం అయిన పోలీస్ అధికారి మీద చర్య తీసుకోవడం వల్ల కాస్త ప్రశాంతత ఏర్పడింది. గత 40 ఏండ్లుగా ప్రతీ శుక్రవారం నాడు సమీప మస్జీద్ లో ప్రార్థనకు వచ్చిన వారితో నిండిపోవడం, రోడ్డు పైన కొద్ది నిముషాలు నమాజ్ చేయడం జరుగుతూ వస్తున్నది. లోకల్ అవగాహనతో పోలీస్ లు కూడ అక్కడ పహారా తో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా,ఆన వాయితీగా వస్తున్నదే! కొత్త విషయం ఏమీ కాదు!అయితే ఆ పోలీస్ అధికారికి ఏమైందో తెలియదు, ఇలా ప్రార్థనలో నేల మీద కూర్చుని వంగి (సజ్దా) ఉన్న వారిని వెనుక నుంచి బూతు కాలి తో తన్నిన తీరు తీవ్ర ఆందోళనకు గురి చేసే విషయం!

అమానవీయ సంఘటన, ఆ అధికారిని సస్పెండ్ మాత్రమే కాదు, కేసు పెట్టి చేతికి బేడీలు వేసి, జైల్లో పెట్టాల్సింది, అంటున్నారు కులమతాలకు అతీతంగా జనాలు!గత ఏడాది రైలు డబ్బాలో పహారా ఉన్న ఒక పోలీస్ ఇద్దరు ముస్లింలను పేర్లు అడిగి మరీ కాల్చి చంపుతాడు. తన సీనియర్ ను కూడ కాల్చేస్తాడు. హర్యానా వద్ద ఇద్దరు ముస్లిం యువకులను కారులో ఉంచి డోర్లు మూసీ కాల్చి చంపేస్తారు. ఒక కేంద్ర మంత్రి ముస్లింలను గోలి మారో సాలోంకు అంటాడు. బిల్కిస్ బాను కేసులో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న 11 మంది శిక్ష పూర్తి కాకుండానే విడుదల చేసి, మంగళహారతులు పడుతారు. తిరిగి కోర్ట్ ఆదేశం తో వారు జైలుకు పోతారు. దేశంలో ఒక వర్గం వారి ఇండ్లను బుల్ డోజర్ లు పెట్టి కూల్చేస్తారు. వారిని నిలువ నీడ లేని వారిని చేస్తారు.

ఇదేనా మోదీజీ 140 కోట్ల కుటుంబం?

పీఎం మోడీ ఇటీవల తన కుటంబం మొత్తం భారతదేశం లోని 140 కోట్ల మంది అంటారు. వారంతా తన కుటుంబ సభ్యులు అంటారు. ఇటీవల ఈ ప్రచారం ఆయన ఎక్కువ చేసుకుంటున్నారు. మైనారిటీ లు కుటుంబసభ్యులు కారా?మీ పార్టీ ఎంపీ లైంగిక వేధింపులకు గురి అయిన కుస్తీ బిడ్డలు కుటుంబ సభ్యులు కాదా? బిల్ కీస్ బాను కాదా? గతంలో 378 రోజులు, ప్రస్తుతం 25 రోజులుగా న్యాయం కోసం ఆందోళన చేస్తున్న రైతులు కుటుంబం మీ కాదా? బీజేపీ కార్యకర్త దాస్టికానికి గురి అయిన అంకిత బండారి కుటుంబ సభ్యులు న్యాయం కోసం ఆందోళన చేస్తున్నారు.న్యాయం కోరుతున్న వారి వైపు నిలబడ్డ జర్నలిస్ట్ ను జైల్లో పెట్టారు, వీరు మీ కుటుంబ సభ్యులు కారా?

మణిపూర్ కుటుంబం కాదా?

గత ఆరు నెలలు గా మణిపూర్ మండి పోతున్నది 200 మంది దాకా చనిపోయారు. వందలాది చర్చ్ లు కాలి పోయాయి,50 వేలకు పైగా జనం ఇల్లు విడిచి క్యాంపుల్లో ఉంటున్నారు.యువతులను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం జరిపిన సంఘటన ను ప్రపంచం అంతా ఖండించింది,విదేశాలకు వెళ్లి వస్తున్నారు.మణిపూర్ ప్రజలను కలవడానికి మీకు సమయం లేదు. వారు మీ కుటుంబం కాదా?మీ కాబినెట్ లోని మంత్రి అజయ్ తేని కొడుకు ద్వారా, తన వాహనం తో నలుగురు రైతులను, ఒక జర్నలిస్ట్ ను ఢీ కొట్టి, తొక్కించి చంపుతాడు, అయినా మీరు ఒక్క మాట మాట్లాడరు, నిరుద్యోగులు పేపర్ లీక్లకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారు, వారి కోసం మాట్లాడరు, వారు మీ కుటుంబం కాదా?

అవినీతి గురించి మాట్లాడొచ్చా?

దేశంలో రాజకీయంగా మీరు అవినీతి పరులు అని, తీవ్ర ఆరోపణలు చేస్తున్న వారిని, మీ పార్టీ లో చేర్చుకుని పదవులు ఇస్తారు. వారు మీ శరణులో రాగానే, మీ వాషింగ్ మిషన్లో పడగానే నీతి మంతులు అయిపోతారా? మోదీజీ చెప్పండి మీకు అవినీతి గురించి మాట్లాడే హక్కు ఎలా? ఉంటుంది? పరివార్ వాద్, అంటూ పదే, పదే మాట్లాడుతారు, మీ పార్టీ లో ఉన్నంత పరివార్ వాద్ మరెక్కడైనా ఉన్నదా? లెక్కలు తీస్తే తేలిపోతుంది!సుప్రీం కోర్ట్ ఎన్నికల ఎలక్టోరోల్ బాండ్స్ మీద ఎస్బిఐ ని వివరాలు అడిగితే 136 రోజుల టైం అడగడం విడ్డురం కాకుంటే ఏమవుతుంది? ఫండ్స్ ఇచ్చిన వారి వివరాలు బయట పడితే, కార్పొరేట్ లతో ప్రభుత్వం కు ఉన్న బంధం బయట పడుతుంది, అనే భయం అంత ఎందుకు? అంతా దూద్ కా, దూద్ పానీకా, పానీ, అయిపోతున్నది, అందుకే భయం!మాస్క్ బయట పడుతున్నది, అందుకే భయం!విద్వేష రాజకీయాలకు, భారత్ లాంటి లౌకిక వాద దేశం లో తావు ఉండదు! కుల, మతాలకు అతీతంగా జీవిస్తున్న ప్రజల ను విషపు, విద్వేశాల మాటలతో ఎంతకాలం మభ్యపెట్టాలని, చూస్తారు?

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

రక్తసిక్త చరిత్రకు 50 ఏళ్లు

" రక్తసిక్త చరిత్ర" ఇలా మొదలు పెట్టి పౌరహక్కుల సంఘం చరిత్ర చెప్పాలనే ఉంది.చాలా మంది మేధావులు ఇది హక్కుల బాషా కాదు హక్కుల కార్యకర్తలు ఇలాంటి భాష వాడకూడదు అంటారు,కొంతమంది సలహా ఇస్తారు,ఇంకొంతమంది ఏమైంది పౌరహక్కుల సంఘానికి ఇలా అయిపోయింది అని నవ్వుకుంటారు.నిజానికైతే నా సంఘం చరిత్ర దారి పొడువునా రక్తసిక్తమే కదా. అలాంటి చరిత్ర రాద్దామంటే చేతులు వణుకుతున్నాయి.ఆలోచనలు ఆగిపోతున్నాయి.ఎక్కడినుండి మొదలు పెట్టాలి,ఎలా మొదలు పెట్టాలి అనే ఆలోచనలతో మస్తిష్కము ఘనీభవించి పోతుంది.ఆలోచనల ధారా ఆగిపోతుంది.ఇలా చెప్పడం ఒక హక్కుల సంఘానికి సరిపోదేమోకానీ నిజానికి అది "ఒక రక్తసిక్త చరిత్రనే"హక్కుల ఉద్యమ చరిత్ర ఎందుకు రక్తసిక్తం అవుతుంది అనే అనుమానం సామాన్య పాఠకుడికి కలుగుతుందేమో కాని పౌరహక్కుల ఉద్యమంతో కలిసి అడుగులు వేసిన వారికి అర్థమౌతుంది.ఎన్ని దాడులు, ఎన్ని కేసులు,ఎన్ని జైళ్లు,ఎన్ని హత్యాయత్నాలు,ఎన్ని బెదిరింపులు, ఎంతటి నిర్బంధం,ఎంతటి భయానక పరిస్థితులు.అన్నిటిని తట్టుకుని సంఘం కోసం నిలబడ్డ నాయకత్వం,కార్యకర్తల స్ఫూర్తి నేటి తరానికి,భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం వుంది.అందుకే విడి విడి జ్ఞాపకాలుగా మిగిలిన చరిత్ర శకలాలను కూర్చి ఒక దగ్గర చెప్పాలి. పౌరహక్కుల సంఘం గోంతులేని వారి గొంతుగా,మాట్లాడలేక పోతున్నవారి మాటగా,ప్రశ్నించలేక పోతున్న వారి ప్రశ్నగా,రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 మాట్లాడే హక్కుకై పోరాడుతుంది.నిజానికి పోరాటాలు నిర్మించదు కానీ పోరాడే ప్రజలకు అండగా నిలబడి రాజ్యాంగ పరిధిలో న్యాయం జరగడానికి కృషి చేస్తుంది.అలా కృషి చేసినందుకే తెలంగాణలో ఆరుగురిని రాజ్యం కాల్చి, నరికి చంపింది.కరీంనగర్ లో గోపిరాజన్న,జాఫ లక్ష్మారెడ్డి,వరంగల్లో డాక్టర్ రామనాథం,నర్రా ప్రభాకర్ రెడ్డి,మహబూబ్ నగర్లో పురుషోత్తం,నల్గొండలో ఆజాం అలీ. బాలగోపాల్ పైన దాడి జరిపి కిడ్నాప్ చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉన్న కాలంలో నిర్బంధం కొత్తపుంతలు తొక్కింది.ఈయన కంటే ముందు పోలీస్ స్టేషన్లలో లాకప్పులను చిత్రహింసల కొలిమిలుగా మార్చి తీవ్రంగా హింసించే వారు.బూటకపు ఎన్కౌంటర్లు చేసేవారు.1994 లో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు"విజన్ 2020 "అనే కళ్లద్దాలు తొడుక్కుని సామ్రాజ్యవాదులకు ఊడిగం చేయడానికి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను తాకట్టు పెట్టె ప్రయత్నం చేశాడు.ఆ ప్రయత్నాన్ని పౌర ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి.ఆ వ్యతిరేకతను అణచివేయడానికి "సర్కారీ హంతక ముఠాలను"తాయారు చేయించాడు.అలా ఏర్పాటు అయినదే నాయూమ్ హంతక ముఠా. ఒక పక్క పోలీసులచే బూటకపు ఎన్కౌంటర్లు,మరోపక్క "నరహంతక నయుమ్ ముఠాచే" హత్యలు సమాంతరంగ కొనసాగిచాడు. ముఖ్యంగా ప్రజాసంఘాల నాయకుల జాబితాలు ప్రకటించి చంపుతామని భయపెట్టడం,హత్యలు చేయడం.ఈ హంతక ముఠా బెల్లి లలిత ను 17 ముక్కలుగా నరికి అతికిరాతకంగా చంపింది.ఈదన్నను చంపి తల లేకుండా కేవలం మొండెం మాత్రమే అప్పగించారు.తలలేని శవానికి అంత్యక్రియలు జరుపుకున్నాము.ఆ తరువాత పురుషోత్తం ను 19 కత్తి పోట్లు పొడిచి అత్యంత కిరాతకంగా చంపించాడు.ఈ హత్యతో ప్రజాసంఘాలు అన్ని నిశ్శబ్దం అయిపోతాయని ఊహించారు చంద్రబాబు,దొర(ఆనాటి డీజీపీ).కానీ దానికి విరుద్ధంగా అన్ని ప్రజాసంఘాలు పురుషోత్తం వారిలో నింపిన స్ఫూర్తి తో మరింత బలంగా పనిచేయడం మొదలు పెట్టాయి.సరిగ్గా మూడునెలలు గడవక ముందే,ఇంకా దిల్ సుఖ్ నగర్ రోడ్లపై పురుషోత్తమ్ నెత్తుటి తడి ఆరకముందే,ఇంకా పురుషోత్తం హత్యాజ్ఞాపకాలు మరుపు మటుకు పోకముందే,నల్గొండలో ఆజాం అలీని దారుణంగా హత్యచేయించాడు.ఆ తరువాత మన్నెం ప్రసాద్,మునెప్ప,కనకాచారి,ఇలా వరుస హత్యాకాండ కొనసాగించాడు.మహబూబ్ నగర్ నగర నడిబొడ్డున అంబెద్కర్ సాక్షిగా ఆయన రాసిన రాజ్యాంగ హక్కులను అమలు చేయమని ప్రశ్నిస్తున్న బుచ్చారెడ్డి పై యాక్సిడెంట్ రూపంలో హత్యా యత్నం జరిగింది.బుచ్చారెడ్డి గాయాలనుండి కారుతున్న,వాంతి రూపంలో కడుపులోనుండి వస్తున్న రక్తాన్ని దోసిళ్ళతో పట్టుకుని ఉస్మానియా ఆస్పత్రికి చేర్చి వైద్యుల సహాయంతో కాపాడుకోగలిగాము.ఇవాళ హత్యాయత్నానికి సాక్షిగా రాజ్యం ముఖం మీద ఉమ్మివేస్తూ బుచ్చారెడ్డి ప్రజాసంఘాల కార్యక్రమాలలో పాల్గొంటున్నాడు.నా పైన కొల్లాపూర్,అచ్చంపేట,గద్వాల పోలీస్ స్టేషన్ లలోఅక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారు.ఆనాటి మావోయిస్టులే ఫొటోలతో పాటు నా ఫోటో మద్దిలేటి ఫోటోలను పెట్టి చంపుతామని జిల్లా వ్యాప్తంగా పోస్టర్లు వేసి మా కుటుంబాలను భయభ్రాంతులకు గురిచేశారు.వరంగల్లో పౌరహక్కుల సంఘాల నాయకులూ ఉండలేని పరిస్థితి కల్పించారు.గుంటూరులో చిలక చంద్రశేఖర్, రాజారావు, ప్రభాకర్ ఇండ్లపై బాంబులు వేశారు.అనంతపూర్లో శేషయ్య ఇంటిని పెట్రోల్ పోసి తగుల బెట్టారు.చిత్తూరులో క్రాంతి చైతన్య పై చంద్రబాబు అలిపిరి హత్యాయత్నం కేసు పెట్టారు.అందుకే పౌరహక్కుల సంఘం చరిత్ర "రక్తసిక్త చరిత్ర"అంటాను. ఇంతటి నిర్బంధ పరిస్థితులలో కొన్ని ప్రజాసంఘాలు కమిటీలను రద్దుచేసుకున్నాయి.నాయకత్వం నిశ్శబ్దం అయిపోయింది. పౌరహక్కుల సంఘం మాత్రం నిత్యం రాజ్యాన్ని ప్రశ్నిస్తూనే ఉంది, వర్ధిల్లాలి పౌరహక్కుల సంఘం.

ఆర్. రాజనందం
8919950163

నేను కవిని...!?

నేను కవిని నాలోనే స్వాప్నికుడు,తాత్వికుడు,
ప్రేమికుడు,సేవకుడు, సైనికుడు,..!
నాలోనే యోధుడు, విప్లవకారుడు, బీదవాడు, బిలియనీర్...!
నేను కవిని నాలోనే శారీరక, మానసిక వైకల్యం..!
నాలోనే దార్శనికుడు, శాస్త్రజ్ఞుడు, మగువ, తెగువ, బోధకుడు, గాయకుడు..!
నేను కవిని నాలోనే ఉద్వేగం, ఉద్రేకం...!
నాలోమెదిలే జ్ఞాపకాలు కాలం మిగిల్చిన విషాదాలు..!
సమాజం సంక్షోభంలో ఉన్నప్పుడు
పాలకుల అరాచకాలు, అవినీతి పెరిగినప్పుడు..!
"ప్రశ్నించేది నేనే"..!
మనిషిలో మానవత్వం నశించినప్పుడు తట్టి లేపేది నేనే..!
గతానికి సాక్షిని, వర్తమానానికి వారధిని, భవిష్యత్ తరాలకు సారధిని ..!
త్రికాలాలకు, త్రిలోకాలకు, త్రిగుణాలకు, త్రిమూర్తులకు ప్రతినిధిని ...!
నేనే కాల్పనికుడిని వాస్తవికుడిని, సృష్టిస్థితి, లయను...!
శత్రువుల పాలిట సింహ స్వప్నం, సుదర్శన చక్రం నేను..!
త్రిశూలం(కలం) చేతబట్టి శత్రుసంహారం చేసేది నేనే...!
నైతిక విలువలు నశించినప్పుడు నవ సృష్టి(బ్రహ్మ) చేసేది నేనే..!
" యుద్ధము నేనే శాంతిని నేనే"..!
నేనే అంబేద్కర్, గాంధీ, బుద్ధుడు, యేసు, మహమ్మద్ , గీతకర్తను...!
"కుల రహిత, మత రహిత అభ్యుదయ సమాజం కోసం గొంతేతి అరిచేది నేనే"..!
రేపటి ప్రశాంతమైన "అరుణోదయం" కోసం నిరీక్షించేది నేనే...!
నేనే రోగగ్రస్తుడిని, ఆరోగ్య వంతుడిని..!
ఆకలి పోరాటం నాదే,..!
ఐశ్వర్యాన్ని ప్రశ్నించేది నేనే..!
ఆర్తనాధాల వైపు నిలబడేది నేనే..!
నేను కవిని కలం చేతబట్టి ప్రజాగళ0 వినిపిస్తూ..
అక్షర సేద్యం చేస్తున్న కర్షకుడిని, కార్మికుడిని...!

డా. మహమ్మద్ హసన్
9908059234

పోషకాహార లోపంతో పెరుగుతున్న అనారోగ్య సమస్యలు

భారతదేశంలో పౌష్టికాహార లోపాలున్న పిల్లలు అధికంగా ఉండటం దేశ భవిష్యత్తుకు అనారోగ్యకరం గా మారింది. దేశంలో ఆరేళ్లలోపు పిల్లలు 22 కోట్లమంది ఉన్నారు. రాబోయే కాలంలో వివిధ రంగాల్లో సేవలు అందించే ఈ తరం ఆరోగ్యంపైనే దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజ పురోభివృద్ధి ఆధారపడి ఉంది. వేగంగా మారుతున్న ప్రపంచంలో... అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న తరుణంలో ఇప్పటికీ అనేక మంది బాలలు పౌష్టికాహార లోపంతో భాధపడుతున్నారు.భారతదేశంలో ఆకలి, పౌష్టికాహార లోపాలపై ఇటీవల విడుదల్యైన నివేదిక అందరిని కూడా స్పందించేలా చేసింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, పౌరవేదిక పౌష్టికాహార లోపాలపై నివేదికను తయారుచేసింది. దేశంలోని అయిదేళ్లలోపు పిల్లల్లో ఇప్పటికీ 44.3 శాతం మంది తక్కువ బరువుతో ఉన్నారని ఈ నివేదిక పేర్కొంది. పౌష్టికాహార లోపాలపై ఇంతకుముందున్న సాధికారిక నివేదికలు, జాతీయ కుటుంబం ఆరోగ్య సర్వే-3, జిల్లాస్థాయిలో 2021-23 లో జరిపిన గృహ సర్వే లు తెలిపాయి. వాస్తవానికి ఈ సర్వేలతో పోలిస్తే పౌష్టికాహార లోపాలతో బాధపడుతున్న పిల్లల సంఖ్య ప్రస్తుతం తగ్గింది. 2021 -2023 లో జిల్లా స్థాయి సర్వేలో ఇలాంటి తక్కువ బరువున్న పిల్లలు 53.1 శాతంగా వెల్లడ్కెంది. మూడో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలోని పిల్లల్లో 46 శాతం తక్కువ బరువుతో ఉన్నారు. ఈ సర్వేను భారత ప్రభుత్వానికి చెందిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖే నిర్వహించింది. దేశంలోని మూడేళ్లలోపు పిల్లల్లో 47 శాతం తక్కువ బరువుతో ఉన్నారని ఐక్యరాజ్య సమితికి చెందిన యునిసెఫ్ అంచనా వేసింది. ప్రపంచంలోని మొత్తం పౌష్టికాహార లోపాలతో ఉన్న పిల్లల్లో మూడోవంతు మనదేశంలోనే ఉన్నారు. అయితే అధిక వృద్ధి రేటుతో ఆర్థిక వ్యవస్థ పరుగులు తీస్తున్న కాలంలో కూడా 42 శాతంమంది పిల్లలు పౌష్టికాహార లోపాలతో తక్కువ బరువుతో ఉండటం ఆందోళన కలిగించే అంశం. ఇప్పటికీ 59 శాతం పిల్లల్లో వయసుకు తగ్గ ఎదుగుదల లేదు. ఈ సమస్య సగం మంది పిల్లల్లో మరింత ఎక్కువగా ఉంది. దీని ఆధారంగా ఆరోగ్యం, ముఖ్యంగా పిల్లల పౌష్టికాహార సమస్యలపై విధానపరంగా ఎలాంటి ప్రాధాన్యముందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ఆహార సంక్షోభం, ప్రపంచ ఆర్థిక మాంద్యం ఇప్పటికే తీవ్రంగా ఉన్న పౌష్టికాహార సవాళ్లను మరింత జటిలం చేశాయని నివేదికలు తెలుపుతున్నాయి. పిల్లల్లోనే కాదు, తల్లుల్లో కూడా తీవ్ర పౌష్టికాహార లోపాలున్నాయని వివిధ అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. దేశం సాధిస్తున్న ఆర్థిక వృద్ధిరేటుతో పోలిస్తే, భారతదేశం సాధించాల్సిన దానిలో కేవలం సగం మేరకే పౌష్టికాహార రంగంలో సాధించింధి . దేశంలోని మొత్తం మహిళల్లో మూడోవంతు తక్కువ బరువుతో ఉన్నారు. సూక్ష్మ పోషకాల లోపాలు చాలా తీవ్రంగా ఉన్నాయి. దేశంలోని పిల్లల్లో 80 శాతం, మహిళల్లో 56 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. పోషకాహార రంగంలో కూడా తీవ్రస్థాయిలో సామాజిక, ఆర్థిక అంతరాలున్నాయి.సామాజిక, ఆర్థిక అసమానతలు,పౌష్టికాహార లోపం కేవలం ఆరోగ్యపరమైన సమస్య మాత్రమే కాదు. వ్యవస్థలో ఉన్న లోపాలకు, ఆరోగ్యపరమైన లోపాలకు మధ్య స్పష్టమైన సంబంధం ఉందని వివిధ పరిశోధనలు తెలుపుతున్నాయి. ఇతర అన్ని రంగాల్లో మాదిరిగానే పౌష్టికాహార లోపాల్లోనూ అణగారిన వర్గాల ప్రజలు తీవ్రస్థాయిలో వెనుకబడి ఉన్నారు. దేశంలో ఉన్న ఇతర కులాల పిల్లలతో పోలిస్తే షెడ్యూల్డ్ కులాలు, తెగల పిల్లల్లో తక్కువ బరువున్న పిల్లలు 14 నుంచి 20 శాతం వరకూ అధికంగా ఉన్నారు. అదేవిధంగా పౌష్టికాహార లోపాలను తగ్గించడం కూడా ఈ వర్గాల ప్రజల్లో మందకొడిగా సాగుతోంది. షెడ్యూల్డ్ కులాలు, తెగలే కాకుండా ముస్లిముల పిల్లల్లో కూడా పౌష్టికాహార లోపాలు తీవ్రంగా ఉన్నాయి. తక్కువ విద్యాస్థాయి ఉన్న తల్లులున్న కుటుంబాల్లోని పిల్లల్లో పౌష్టికాహార లోపాలు మరింత ఎక్కువగా ఉన్నాయి. బాలికల్లో పౌష్టికాహార లోపాలు ఎక్కువగా ఉన్నాయి. ఇది వారి పట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది.మనదేశంలో ఉన్న పరిస్థితికి భిన్నంగా చైనా, వియత్నాం, సెనగల్, థాయ్‌లాండ్, బ్రెజిల్, రష్యా,బ్రిటన్ లాంటి దేశాలు 2023 నాటికి పోషకాహార విషయంలో ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలు సాధించే దిశగా ఉన్నాయి. అయితే భారత్ మాత్రం ప్రస్తుతం సాధిస్తున్న ప్రగతితో పౌష్టికాహార రంగంలో సహస్రాబ్ది లక్ష్యాన్ని సాధించాలంటే 2040 వరకూ ఆగాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. పౌష్టికాహార లోపాల వల్ల ఏర్పడే భౌతిక, ఆర్థిక, విజ్ఞానపరమైన నష్టం దేశ స్థూల దేశీయోత్పత్తిలో మూడుశాతం వరకూ ఉంటుందని అంచనా.పౌష్టికాహార లోపాలను సరిదిద్దడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలుచేస్తున్నాయి. సమీకృత బాలల అభివృద్ధి సేవల పథకం (ఐ.సి.డి.ఎస్.), మధ్యాహ్న భోజన పథకం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (ఎన్.ఆర్.హెచ్.ఎం), గర్భిణుల, బాలల ఆరోగ్య కార్యక్రమం మొదల్యైనవి. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు చౌక బియ్యం పథకం లాంటి కార్యక్రమాలను అమలుచేస్తున్నాయి. సమీకృత బాలల అభివృద్ధి సేవల పథకాన్ని 1975లో ప్రారంభించారు. ఈ పథక ముఖ్య ఉద్దేశాలు... ఆరేళ్లలోపు బాలల సమగ్ర అభివృద్ధిని సాధించడం, గర్భిణులు, పాలిచ్చే తల్లుల పౌష్టికాహారాన్ని, ఆరోగ్య విద్యను అందించడం. ఇది 33 ప్రాజెక్టులు, 4,891 అంగన్‌వాడీ కేంద్రాలతో మొదల్యైంది. ఇప్పటివరకూ 7,076 ప్రాజెక్టులను ఆమోదించారు. 19 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచారు. ఈ పథకం కింద లబ్ధిపొందుతున్న వారి సంఖ్య 959.22 లక్షలు. ప్రజల పౌష్టికాహార స్థాయిని పెంచే విషయంలో వ్యవసాయ అభివృద్ధి కీలకమైంది. ఎందుకంటే ఇప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం పాత్రే ప్రధానమైంది. దేశంలోని మొత్తం శ్రమశక్తిలో 52 నుంచి 58 శాతం వ్యవసాయ రంగంలోనే ఉన్నారు. దేశంలోని మొత్తం గ్రామీణ ఆదాయంలో 55 శాతం ఈ రంగం నుంచే వస్తోంది. గ్రామీణ మహిళా శ్రమశక్తిలో 80 శాతం వ్యవసాయ రంగంలోనే ఉంది. అందువల్ల వ్యవసాయ రంగంలో పెట్టుబడులను పెంచి, ఆదాయాలను సమకూర్చడం ద్వారా మహిళలు, పిల్లల పౌష్టికాహార స్థాయిని పెంచవచ్చు. కేవలం కొన్ని ఆరోగ్య, పౌష్టికాహార కార్యక్రమాల ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించలేం. వ్యవస్థాగత మార్పుల ద్వారా వ్యక్తిగత, సమాజ, కుటుంబ స్థాయిల్లో పౌష్టికాహార స్థితిగతులను మెరుగుపరచవచ్చు. చైనా తదితర దేశాల అనుభవం నుంచి తెలుసుకోవాల్సింది ఇదే. ప్రజల పౌష్టికాహార భద్రతకు, వ్యవసాయ అభివృద్ధి వ్యూహాలకు మధ్య సమన్వయాన్ని సాధించాలి. పంటల రంగంతోపాటు పశుపోషణ, కోళ్ల పెంపకం లాంటి రంగాలపై దృష్టి కేంద్రీకరించాలి. ఆహార పంటల సాగుకు అవసరమైన ప్రోత్సాహకాలను ఇవ్వాలి. పోషక విలువలున్న పంటల సాగుకు ప్రోత్సాహకాలు, పెట్టుబడులను సమకూర్చాలి. ఆహార ద్రవ్యోల్బణం కూడా పౌష్టికాహార లోపాలకు కారణమవుతోంది. దేశంలోని 30 శాతం కుటుంబాలు పెరుగుతున్న ధ

2050 నాటికి వైబ్రెంట్ తెలంగాణ

- దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతా
- మెట్రో విస్తరణను అభివృద్ధిని అడ్డు కోవాలని చుస్తే వారిని నగర బహిష్కరణ చేస్తాం
- ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి

ఎల్బీనగర్ , మార్చి 9, (జనం సాక్షి):

మూసి రివర్ ఫ్రంట్‌ను 50 వేల కోట్లతో అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రణాళికలు పంపించామని ఆ మేరకు నిధులు మంజూరి కోసం విస్తృతంగా కృషి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాడు సాయంత్రం ఎస్ ఎన్‌డిపి ప్రాజెక్టు కింద 148. 05 కోట్లతో నిర్మించిన బైరమల్ గూడా సెకండ్ లెవెల్ వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల బైరమాలగూడ సిగ్నల్ ఫ్రీగా కాబోతుందన్నారు 2050 కల్లా వైబ్రేట్ తెలంగాణ చేయాలన్నదే మా లక్ష్యం అన్నారు. ఆ మేరకు కన్సల్టెన్సీలు పనిచేస్తున్నాయని ఆ నివేదికలు వచ్చాక ప్రజల ముందు పెట్టీ వారి అభిప్రాయం మేరకు అమలు చేయడం మా లక్ష్యం అన్నారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న మున్సిపాలిటీలు గ్రామాలు అన్నిటికే గొడగు క్రిందికి తీసుకొచ్చి అన్ని ప్రాంతాలను సమానంగా అభి వృద్ధి చేస్తాం అన్నారు. పేదలు నివసించే అన్ని ప్రాంతాలకు మెట్రో కనెక్టివిటీ పెంచి వారి జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు 354 కిలోమీటర్లు రీజినల్ రింగ్ రోడ్ అభివృద్ధి చేస్తామని త్వరలో పనులు కూడా ప్రారంభం అవుతాయన్నారు మెట్రోను నగరంలో విస్తరించడానికి ప్రయత్నిస్తుంటే కొంతమంది కాళ్లలో కట్టెలు పెడుతున్నారని విమర్శించారు. అలాంటి వారిని నగర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అభివృద్ధి మీరు చేయరు చేసేవారిని అడ్డుకోవడం న్యాయమా అని ప్రశ్నించారు మెగా మాస్టర్ ప్లాన్ ప్రజల్లో పెట్టి ప్రజా ప్రజాభిప్రాయం ప్రకారం అభివృద్ధికి కృషి చేస్తాం అన్నారు. తాము ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగింటిని అమలు చేయడం ప్రారంభించాం ఉచిత రవాణా, ఉచిత గ్యాస్ సిలిండర్,ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ అమలు ప్రారంభమైందన్నారు నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చామన్నారు నాడు ఎంపీగా గెలిపించి మొక్కను నాటారు అది నేడు రాష్ట్రాన్ని పాలించే స్థాయికి అవకాశం మీరు కల్పించారు అని రేవంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ,మంత్రులు, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, నగర మేయర్, విజయలక్ష్మి ఎల్ బి నగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, రంగారెడ్డి మ్మెల్సీ మహేందరరెడ్డి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మధు యాష్ కి గౌడ్, కార్పొరేటర్లు బానోతు సుజాత నాయక్, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వంగమాధుసూదానరెడ్డి, కమిషనర్ ర్రోనాల్డ్ రాస్ రచనరెడ్డి, నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రంజాన్ ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష

కాప్రా, మార్చి 9 (జనం సాక్షి)

రంజాన్ పండుగ ఏర్పాట్ల కొరకు శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మత పెద్దల సలహాలు, సూచనలు అడిగి తెలుసు కున్నారు. ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయిస్తామని హామీ ఇచ్చారు. జిహెచ్ఎంసి, జలమండలి, ఎలక్ట్రిసిటీ విభాగాల అధికారులతో మాట్లాడి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, ఉప్పల్ నియోజకవర్గం మైనార్టీ ఇంచార్జ్ ఎం.కె బద్రుద్దీన్, అలీమ్, ఎండి. రహీమ్, షరీఫ్, ఇమ్రోజ్ ఖాన్, ఎండి. రఫీక్, నయీమ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం సీఎం రేవంత్ రెడ్డి

కాప్రా, మార్చి 9 (జనంసాక్షి)

ఉప్పల్ చెరువు వద్ద శనివారం సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రారం భోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉప్పల్ నియోజకవర్గ చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని డివిజన్ల అభివృద్ధికి సహకారం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు గీత ప్రవీణ్, రజిత, పరమేశ్వర్ రెడ్డి, శాంతి సాయిజన్, పన్నాల దేవేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

మామూళ్ల మత్తులో విద్యాశాఖ అధికారులు

- విద్యా దోపిడి చేస్తున్న పాఠశాలలను వెంటనే మూసివేయాలి
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు
- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్

మేడిపల్లి మార్చి 09 (జనం సాక్షి)

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ మరియు ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియను వెంటనే అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్ కోరారు. శనివారం నాడు ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మేడ్చల్ మల్కా జ్గిరి జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, విద్యా దోపిడీ చేస్తున్నాయని ఫీజుల పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నరని అధిక ఫీజులు మరియు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో విద్య పేద వారికి అందని ద్రాక్షగా మారిందని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను అంగడి సరుకుగా మార్చాయని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజు,ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు, బుక్స్ ఫీజులంటు లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని జిల్లాలో కార్పొరేట్ శ్రీ చైతన్య, నారాయణ, తదితర విద్యాసంస్థలకి విద్యాశాఖ అధికారులు వత్తాసు పలకడం ద్వారా వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పాఠశాలల్లో ,కళాశాలల్లో ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాలు లేవని తనిఖీల సమయంలో అధికారులు కళాశాలల వారు ఇచ్చే మామూళ్లకు లొంగి అనుమతులు ఇస్తే కార్పొరేట్ యాజమాన్యాల వారు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు చట్టాలు తెచ్చినా వాటిని అమలు చేయడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని వారు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడి వారు చేస్తున్న ఫీజుల దోపిడీకి సహకరిస్తున్నారని అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, దుర్గా ప్రసాద్, అరవింద్ , సాయి, బబ్బి తదితరులు పాల్గొన్నారు.

శివ సాయి నగర్ ఫేస్ 3లో సమస్యలను పరిష్కరిస్తా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, మార్చి 9 (జనం సాక్షి)

ఉప్పల్ నియోజకవర్గం చెర్లపల్లి డివిజన్ పరిధిలోని శివ సాయి నగర్ ఫేస్ 3లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్ల నిర్మాణం ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి కాలనీల సమాఖ్య(సిసిఎస్) ఆధ్వర్యంలో శనివారం సైనిక్ పూరిలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని శివ సాయి నగర్ ఫేస్ 3లో డ్రైనేజీ రోడ్లను నిర్మాణం చేయాలని కోరుతూ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు విజ్ఞాపన పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు నాయకులు ఎంపల్లి పద్మారెడ్డి, విజయ, మాధవి, ఈశ్వర్ రెడ్డి, కృష్ణ, రాము, సంతోష్, సుజాత, భగవంతమ్మ, మహేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం పట్ల హర్షం

- డా అట్ల శ్రీనివాస్ రెడ్డి
- టెట్ అర్హత లేకున్నా స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయ నియామకాలకు అర్హులే

హైదరాబాద్ మార్చి 09 (జనం సాక్షి)

రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చట్టం ప్రకారం టెట్ అర్హత లేకున్నా స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయ నియామకాలకు అర్హులేనని అసోసియేషన్ ఆఫ్ రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ అండ్ ప్రొఫెషనల్స్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా అట్ల శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో మొట్ట మొదటి సారిగా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక విద్య ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంటు చట్టం ప్రకారం ఏర్పాటు చేయబడిన అత్యున్నత ప్రభుత్వ సంస్థ రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం పని చేసే వివిధ వృత్తి నిపుణుల విషయంలో ప్రత్యేక నియమ నిబంధనలను రూపొందించడం జరిగింది. 12 మే 2021 రోజున ఫైల్ నెంబర్ 7-128/ఆర్ఎస్ఐ2021 ద్వారా రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ సెక్రటరి సర్క్యులర్‌ను జారీ చేసినట్లు తెలిపారు. ఈ సర్క్యులర్ లో టెట్ ప్రస్తావన లేదు అని దీని పై ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రత్యేక విద్య పూర్తి చేసిన ప్రతి ఒక్కరికీ డిఎస్‌సిలో అవకాశం కల్పించాలని కోరారు. అనివార్య పరిస్థితుల్లో పొరుగు రాష్ట్రంలో ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకంనకు టెట్, డిఎస్‌సిలను కలిపి టిఆర్‌టి నిర్వహించారని గుర్తు చేశారు.

బిఆర్ఎస్ పార్టీలో మాపై చిన్నచూపు

జిల్లా ప్రశుగణ అభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి

తాండూరు మార్చి 9(జనం సాక్షి)

బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన పార్టీ నాయకులు బాధ్యతలు, సలహాలు ,సూచనలు చెప్పడం లేదని బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు జిల్లా పశుగణాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి వెల్లడించారు. శనివారం మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి తో పాటు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై, నర్సింలు, మంబాపూర్ ఎంపీటీసీ శ్రీనివాస్, కందనెల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, ఇందూరు ప్రకాశం, మాజీ ఎంపిటిసి గేయ్య నాయక్, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, అంజిల్ రెడ్డి, పార్టీ సభ్యత్వానికి, పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..గత పది సం వత్సరాల నుండి పార్టీ కోసం పనిచేసిన వ్యక్తులను ప్రస్తుతం నాయకులు చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్న కూడా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి మాపై నమ్మకం లేదని, పార్టీలో కార్యకర్తలకు ఇచ్చిన ప్రాధనత్య కూడా ఇవ్వడం లేదని అన్నారు. పార్టీ సభ్యత్వ రాజీనామా పత్రాలను జిల్లా అధ్యక్షునికి అందిస్తామని వివరించారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు ఏర్ర రవీందర్, ఆజం ఖాన్, కుమ్మరి విఠల్ పాల్గొన్నారు.

వరల్డ్ బుక్ రికార్డులో స్థానం సంపాదించిన చిత్రకారుడు అశోక్

దౌల్తాబాద్ మర్చి 9(జనం సాక్షి):

దౌల్తాబాద్ మండల పరిధిలో యాంకి గ్రామానికి చెందిన చిత్రకారుడు డాక్టర్. సున్నపు అశోక్ తను విభిన్నమైనటువంటి సూక్ష్మ చిత్రకళలలో రాణిస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నాడు. గ్రామీణ ప్రాంతం లో ఉండి తన హస్త కళా కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించేందుకు పరితపిస్తున్నడు అశోక్. చిన్నప్పటి నుండి విభిన్న మైన చిత్రకళలో మంచి ప్రావీణ్యం సాదించారు. ఇప్పటికే కుంచెతో బొమ్మలు గీసి వృధా వస్తువులతో వివిధ సూక్ష్మ కళఆకృతులను తయారు చేసి చిత్రకారుడిగా సూక్ష్మచిత్రకళారుడిగా మంచి పేరును గడించారు. తన కుంచె ద్వారా రంగులను పెన్సిల్, పెన్నులను ఉయోగించి దేశభక్తి, దైవభక్తి, మతసామరస్యం, జాతీయ భావం ఉట్టిపడేల బొమ్మలు గీయడంలో అశోక్ ది అందివేసిన చేయి. ఒక్క మాటలో చెప్పాలంటే శుద్ధ మొక్కలు చింత గింజ కోడిగుడ్డు రావి ఆకులు అరటి పండ్లు అట్ట ముక్కలు కట్టే పుల్లలు ఐస్ క్రీం పుల్లలు టూత్ పిన్నులు బిస్కెట్లు ఆటా వస్తువులు సైతం అశోక్ చేతిలోపడితే అద్భుత కళాఖండంగా రూపాంతరం చెందుతుంది. చిత్రకళ సూక్ష్మచిత్ర కళలలో నిష్ణాతుడైన అశోక్‌కి వరల్డ్ అచీవర్ బుక్ రికార్డ్ లో చోటు సంపాదించారు. అమెరికా కేంద్రంగా వెలుబడిన వరల్డ్ అచీవర్ బుక్ రికార్డ్ సంస్థ వారు ధ్రువీకరణ పత్రాన్ని కొరియర్ ద్వారా పంపినట్లు అశోక్ తెలిపారు. ఈ మేరకు అశోక్ మాట్లాడుతు ప్రపంచ రికార్డుల పుస్తకంలో తన పేరును నమోదు చేసుకున్న

వరల్డ్ అచ్వర్ బుక్ ఆఫ్ రికార్డు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు నాకు చాలా సంతోషంగా ఉంది భవిష్యత్తులో మరిన్ని వరల్డ్ రికార్డులు సాధించి మా ఊరికి మా ప్రాంతానికి మంచి పేరు తీసుకువస్తాను దాతలు నా స్థితిగతులను గుర్తించి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తే నా హస్తకులకి గిన్నిస్ రికార్డు సాధించే దిశగా కృషి చేస్తానంటున్నాడు. ప్రపంచ రికార్డ్ సాధించినందుకు తన తల్లి దండ్రులు బందు మిత్రులు హర్ష వ్యాక్తం చేశారు. స్థానిక ఉపాధ్యాయులు గ్రామస్తులు కళాభిమానులు పలువురు అశోక్‌ని అభినందించారు.

మల్కాజిగిరిలో బిజెపి జెండా ఎగరాలి

- ఈటల రాజేందర్
- అందరం సమిష్టిగా కష్టపడాలి ఏర్పుల మహేష్
- చెంగిచెర్ల నుండి బిజెపి పార్టీలో భారీగా చేరికలు

మేడిపల్లి మార్చి 09 (జనం సాక్షి):

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని మనం కైవాసం చేసుకోవాలని బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం రోజున బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్ల నుండి పార్టీ ప్రధాన కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున యువకుల ను ఈటల రాజేందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడే కార్యకర్తలను ఏ రోజు నేను వదులుకోనని కార్యకర్తల కోసం ఏ రాత్రేనా నేను పనిచేస్తానని అన్నారు. ప్రతి కార్యకర్త మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి పథకాలను ప్రజలకు వివరిస్తూ కమలం పువ్వుకు ఓటు వేసే విధంగా అందరూ నిరంతరం కష్టపడాలని కోరారు. ప్రధాన కార్యదర్శి ఎరుపుల మహేష్ మాట్లాడుతూ..ప్రతి ఒక్క కార్యకర్త వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని.. మన పార్లమెంట్ అభ్యర్థి అయిన ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. మన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలే మనల్ని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశాడు.. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి బోడుప్పల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, నాయకులు మేకల రవి, చంద్రశేఖర్ లతోపాటు పార్టీలో చేరినటువంటి కార్యకర్తలు, భరత్, వెంకట్ యాదవ్ రమేష్ వంశి కిరణ్ బిక్షపతి భాస్కర్ సతీష్ శ్రవణ్ ముఖేష్ కిరణ్ అనిల్ బాబు శ్రీధర్ విష్ణు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఐక్య విప్లవోద్యమాన్ని నిర్మిద్దాం

భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు పి ప్రసాద్

హైదరాబాద్ మార్చి 09 (జనం సాక్షి)

బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఐక్య విప్లవోద్యమాన్ని నిర్మిద్దామని భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు పి ప్రసాద్ అన్నారు. ప్రతిఘటన పోరాటయోధుడు, సుదీర్ఘకా లం సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యద ర్శిగా కేంద్ర కమిటీ సభ్యులుగా ఉద్యమ బాధ్యతలు చేపట్టిన రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) 8వ వర్ధంతి సందర్భంగా న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యాలయం మార్క్స్ భవన్‌లో తన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టి.యు) జాతీయ ఉపా ధ్యక్షుడు కామ్రేడ్ పి.ప్రసాద్ (పి.పి) మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) తన జీవితకాలమంత రహస్యంగా ఉంటూ విప్లవోద్యమా నికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశార న్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు, గిరిజనులు, పేద ప్రజలకు లక్షల ఎకరాల పోడు భూములు పంచిపెట్టారన్నారు. అనేక ఆదివాసి గూ డేలను, గ్రామాలను నిర్మించి వారికి విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పించారన్నా రు. నిత్యం ప్రజల తలలో నాలుక వలె అంటిపెట్టుకొని ఉంటూ ఆదివాసి ప్రజలకు గుండె ధైర్యా న్నిచ్చేవాడు అన్నా రు.తన నాయ కత్వంలో సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ అనేక పోరాటాలను నిర్మిం చిందన్నారు. పార్టీ ఐక్యత కోసం విప్లవోద్యమ నిర్మాణం కోసం నిరం తరం కృషి చేసేవాడని అన్నాడు.

భిన్నమైన అభిప్రాయాలు ఉన్న వాటిని కేంద్రీకృత ప్రజాస్వామిక పద్ధతిలో పరిష్కరించే వారన్నారు. కామ్రేడ్ రవన్న నిరంతర అధ్యయన శీలి అని, ప్రజాయుద్ధ పంథాను చేపట్టి రహస్యంగా ఉంటూ తుది శ్వాస వరకు పార్టీ కోసం, పేద ప్రజల విముక్తి కోసం పోరాటం చేశారన్నారు. నేడు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మతోన్మాద, ఫాసిస్టు విధా నాలను అవలంబించి ప్రజలను అణచివేస్తుం దన్నారు. ప్రజల హక్కులను కాలరాస్తుందన్నారు. దే శ రాజధానిలో రైతులను కాల్చి చంపడం ఏ రకమైన దేశభక్తిని ప్రశ్నించారు. దేశభక్తి ముసుగులో కా ర్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రుణమాఫీ చేసి పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతుందన్నారు. బిజెపి మతోన్మాద కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రశ్నిస్తున్న, పోరాడుతున్న ప్రజలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తుందన్నారు. దేశం ప్రమాదంలో పడిందని ఇలాంటి విపత్కర కాలంలో కామ్రేడ్ రవన్న లాంటి వీరుల అవసరం ఎంత ఉందని ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లడమే తనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో బలమైన ఐక్య విప్లవోద్యమాన్ని నిర్మించి దేశ విముక్తి కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి.ప్రదీప్,రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, సత్యనారాయణ, నాయకులు మహేష్, గడ్డం శ్యామ్, కంచనపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
10 మార్చి 2024

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వేడెక్కిన ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయం

- ఇద్దరూ ఒకే సామాజిక వర్గం అభ్యర్థులు కావడంతో రాజకీయం రసవత్తరంగా మారింది
- జీవన్ రెడ్డి, నవీన్ రెడ్డిల మధ్య ముఖాముఖి పోటీ

మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 09 (జనం సాక్షి)

మహబూబ్ నగర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయం వేడెక్కింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అధిష్టాన వర్గాలు అభ్యర్థులను ఖరారు చేయడంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ టీటీడీ బోర్డు మెంబర్, ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నే జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ నవీన్ రెడ్డి ల మధ్య ముఖాముఖి పోటీ జరగనుంది. బిజెపి మాత్రం ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదు. దీన్ని బట్టి చూస్తే బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికలపై ఆసక్తి చూపించినట్లు కనిపిస్తుంది. ప్రధాన పోటీ మాత్రం జీవన్ రెడ్డి, నవీన్ రెడ్డిల మధ్య ముఖాముఖి ఉండే అవకాశం ఉంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో స్థానిక సంస్థల నుంచి జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియ సభ్యులు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌లో పాల్గొనే ఓటర్లు 1445 మంది ఉన్నారు. అందులో బిఆర్ఎస్‌కు చెందిన వారే 850 మంది ఉన్నారు. ప్రస్తుతం ఉన్న ఓట్ల ప్రకారం బలాబలాలను చూస్తుంటే బిఆర్ఎస్ కె ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ ప్రస్తుతం ఉన్న ఎన్నికల వాతావరణాన్ని బట్టి చూస్తే అందుకు భిన్నంగా కనిపిస్తుంది. ఇప్పటికే బరిలో ఉన్న అభ్యర్థులు జీవన్ రెడ్డి , నవీన్ రెడ్డిలు ఓటర్లను ఫోన్‌లలో మాట్లాడి ఓట్లు అడుగుతున్నారు. మరో పక్క ఒక్కో ఓటుకు 2 నుంచి 3 లక్షలు ఇచ్చేందుకు ఓటర్లతో తమ అనుచరుల ద్వారా భేరసారాలు కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డినీ గెలిపించుకొని రావాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేయడంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రంగంలోకి దిగి జడ్పిటిసి, ఎంపిటిసి, కౌన్సిలర్లతో రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓటర్లను సైతం వారు లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు బిఆర్ఎస్ ఓటర్లు ఇప్పటికే కాంగ్రెస్ నేతలతో రహస్య ఒప్పందాలు చేసుకున్నారని, కాంగ్రెస్ కు క్రాస్ కటింగ్ చేస్తామని అభయహస్తం ఇచ్చినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ స్థానిక సంస్థల అభ్యర్థి నవీన్ రెడ్డి గెలిపించుకునేందుకు బిఆర్ఎస్ మాజీ మంత్రులను, మాజీ ఎమ్మెల్యేలను, పార్టీ నాయకులను ఆదేశించారు. దీంతో మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు పార్టీ నాయకులు పార్టీ అభ్యర్థి నవీన్ రెడ్డిని గెలిపించుకునేందుకు వ్యూహరచన చేస్తున్నారు. 850 మంది ఓటర్ల బలమున్న బిఆర్ఎస్ ఈ ఎన్నికల ప్రచారంలో వెనుకబడిపోవడం శోచనీయం. ఈ ఎన్నికలు బిఆర్ఎస్‌కు అగ్ని పరీక్ష లాంటివి. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు రంగంలోకి దిగి తమ పార్టీ ఓటర్లను కాపాడుకోకపోతే ఒక్కొక్కరు చేజారిపోయే అవకాశం కనిపిస్తుంది. ఏది ఏమైనా ఈ స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు సవాల్‌గా మారాయి.

నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

స్వామి వారి ఆశీస్సులతో మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపు ఖాయం

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

నీలకంఠేశ్వర స్వామి ఆశీస్సులతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపుఖాయమని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోనీ కొత్తగంజిలో వెలిసిన శ్రీ నీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపుఖాయం అన్నారు. శివయ్య ఆశీర్వాదాలతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి 12 ఎంపీ స్థానాలు గెలువాబోతుందన్నరు . మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ కోసం మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ జితేందర్ రెడ్డి కుటుంబానికి అవకాశం ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం ఎంపీ టికెట్ తాను ఆశిస్తున్నానని, రెండవ లిస్టులో పార్టీ అధిష్టాన వర్గం తమ పేరు ప్రకటించే అవకాశం ఉందని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆమె శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

నిబద్ధతతో పనిచేస్తేనే గుర్తింపు

ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి

వనపర్తి బ్యూరో మార్చి 09 (జనం సాక్షి)

నిబద్ధతతో, అంకితభావంతో పనిచేస్తే ఆత్మసంతృప్తి కలుగుతుందని ఎంఎల్‌సి ఏవిఎన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ వనపర్తి జిల్లా కార్యనిర్వాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆ సమావేశంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన శ్రీమతి ఎం శోభారాణి స్కూల్ అసిస్టెంట్ జెడ్‌పిహెచ్‌ఎస్ ఘనాపూర్‌ని శాలువతో సన్మానించి, మెమోంటోను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు వృత్తినిబద్ధతతో ఉండాలని వృత్తిపట్ల ఫ్యాషన్ కలిగి ఉండాలని, ఏదో సాధించాలనే తపన, విద్యార్థులను గొప్పవారుగా చేయాలని ఆరాటం ఉన్నప్పుడు సమాజం గుర్తింపునిస్తుందని అన్నారు.సొంత ఖర్చులతో గణిత ల్యాబ్‌ను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు శోభారాణి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, వనపర్తి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్,రాష్ట్ర బాధ్యులు కరుణాకర్ గౌడ్, వర ప్రసాద్ గౌడ్ వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

అదనపు ఎస్పీ రాములు

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక పోలీసు బలగాలతో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు అదనపు ఎస్పి రాములు తెలిపారు . జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు ఐటిబిపి డిప్యూటీ కమాండెంట్ బృందంతో కలిసి జిల్లా కేంద్రంలోని 1వ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి పోలీసు కవతను (ఫ్లాగ్ మార్చ్) ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాలలో ప్రజలకు భరోసా కల్పించేందుకు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ప్రజలకు రక్షణగా ఉన్నారనే నమ్మకం కల్పించడమే ఫ్లాగ్ మార్చ్ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు ఏర్పడినా నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. పోలీసులకు సమాచారం ఇచ్చిన వారి పేర్లను గొప్పగా ఉంచుతామని వెంటనే పోలీసు వ్యవస్థ ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతియుత వాతావరణం నెలకొల్పడం జరుగుతుందన్నారు. పోలీసు వ్యవస్థ ప్రజలకు ఎల్లవేళలా రక్షణ కల్పించాలన్న లక్ష్యంగా నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్, డిఎస్‌పి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య పాల్గొన్నారు

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా తీర్పు భిన్నంగా ఉండబోతోంది

- ఎమ్మెల్సీ ఎన్నికలో బిఅరెస్ దే విజయం.
- కాంగ్రెస్ పార్టీవి ఆరు గ్యారెంటీలు కావు 420 హామీలు
- మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో మార్చి 09 (జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా తీర్పు భిన్నంగా ఉండబోతోందని, ఎమ్మెల్సీ ఎన్నికలో బిఅరెస్ విజయం సాధించబోతుందని, కాంగ్రెస్ పార్టీవి ఆరు గ్యారెంటీలు కావు 420హామీలని మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మండల బిఅరెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు మాణిక్యం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.సి.అర్ తెచ్చిన తెలంగాణ లక్ష్యసాధనకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిలేని హామీలు రైతు ఋణ మాఫీ,రైతు బంధు, ధాన్యం కొనుగోలు బోనస్ 500ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులెత్తిసిందని ఈ విషయం ప్రజలకు స్పష్టం చేయాలని అన్నారు. సాగునీరు కెసిఆర్ పొదుపుగా వాడి రైతులకు ఏప్రిల్ వరకు అందించామని నేడు కాంగ్రెస్ గెలిచిన మరుసటి రోజున కెనాల్స్ ఎండిపోయి రైతులను ఇబ్బంది పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. పార్టీలో మిగిలిన నాయకులు నికార్సైన వారు ఉన్నారని మీ మీద నాకు పూర్తి విశ్వాసం, నమ్మకం ఉందని అంతే విశ్వాసముతో కసిగా పని చేసి పార్లమెంట్, ఎమ్మెల్సీ,ఎన్నికల్లో విజయం సాధించాలని అన్నారు. కష్టకాలములో నాతో కలసి ఉన్నవాళ్లకు అండగా ఉంటానని అన్నారు. కాంగ్రెస్ కొత్తగా పనులు చేస్తుందని నమ్మకం లేదని మన హయాములో మంజూరు ఇచ్చిన పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ నాయకులను డిమాండ్ చేయాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల వ్యతిరేకత మొదలైంది అని ఈ రెండునెలలు ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశములో మాణిక్యం, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్,పి. రమేశ్ గౌడ్ సీనియర్ నాయకులు బి.లక్ష్మయ్య, కురుమూర్తి యాదవ్, జి.రాములు యాదవ్, చెన్న రాములు, కోళ్ల.వెంకటేష్, చంద్రశేఖర్ నాయక్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్, ఎంపిటిసిలు రంగారెడ్డి, ధర్మానాయక్, ధర్మ శాస్త్రి, శ్రీనివాసులు, రాజేశ్వరి, భాను ప్రకాష్, రఘువర్ధన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, విష్ణు యాదవ్, కడుకుంట్ల బాలకృష్ణ, దెవర్ల నరసింహ, దేవేందర్ నాయుడు, కన్నా నాయక్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సుదామూర్తి నియామకం పట్ల హర్షం

రతంగపాండు రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 09 (జనం సాక్షి):

సామాజిక వేత్త సుధామూర్తి ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము రాజ్యసభ కు నియామకం చేయడం పట్ల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రతంగ పాండు రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.సుధా మూర్తి అనాధ ఆశ్రమాలు ఏర్పాటు చేయడమే కాక వివిధ రంగాల్లో చేసిన సేవలు గుర్తించి రాష్ట్రపతి రాజ్యసభ కు పంపించడం నారి శక్తికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా సుదా మూర్తికి అభినందనలు తెలిపారు.

నేడే బీసీ జనగర్జన మహాసభ

- బిసి బిడ్డలు భారీగా తరలి రావాలి
- బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్
- జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

బీసీ సమాజ్ ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో గల గాయత్రి ఫంక్షన్ హాల్ లో నిర్వహించబోనున్న బీసీ జనగర్జన మహాసభకు భారీ సంఖ్యలో బీసీలు హాజరుకావాలని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ ఎం .శ్రీనివాస్ సాగర్ కోరారు. రాబోయే ఎన్నికల్లో బీసీల పాత్ర అనే అంశంపై బీసీల రాజకీయ చైతన్యమే లక్ష్యంగా నిర్వహించబోతున్న ఈ మహాసభలో ప్రముఖ వక్తలు రాజకీయ పక్షాలకు సంబంధించిన బీసీ నేతలు హాజరై తమ వాణి వినిపించబోతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి అన్ని బిసి కుల సంఘాల నేతలు అధ్యక్ష, కార్యదర్శులు హాజరై బీసీల పాత్ర తదితర విషయాలపై ప్రసంగించబోతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు బీసీ సమాజ్ రాష్ట్ర యువజన అధ్యక్షులు పి .సతీష్ సాగర్ హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

అయ్యా నిరంజన్ రెడ్డి మమ్మల్ని ఆదుకోవయ్యా..!

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్ముకుంటే కన్నీరే మిగిల్చారు
- ఆత్మహత్యలే శరణ్యం అంటున్న అప్పాయిపల్లి రైతులు
- కెసిఆర్ హయాంలో సమృద్ధిగా సాగునీరు.. సస్యశ్యామలంగా పంటలు
- కాంగ్రెస్ హయాంలో కరువు కాటకాలతో ఒట్టిపోయిన పంట పొలాలు

వనపర్తి బ్యూరో మార్చి 09 (జనం సాక్షి)

వనపర్తి మండల పరిధిలోని రైతులు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డినీ కలసి సాగునీరు లేక మా పంటలు పశువులకు మేత కోసం ఇస్తున్నామని మమ్మల్ని ఆదుకోవాలని తమ గోడు వెళ్లబోసుకున్నారు. స్పందించిన నిరంజన్ రెడ్డి వారికి ధైర్యం చెప్పి తాను అండగా ఉంటానని బరోసా ఇస్తూ మండల బిఅరెస్ పార్టీ బృందం ఎండిపోయిన పంటపొలాలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని ఆదేశించారు. అప్పాయిపల్లి కిర్యా తండాలో కెనాల్ ద్వారా వచ్చే సాగునీటిని నమ్ముకొని 100ఏకరాలు నాటితే 70శాతం నోటికాడికి వచ్చిన పంట నీళ్ళు లేక బోర్ బావులు ఎండిపోయి వరి పంట మూగజీవాలకు మేతగా మారిందని వాపోయారు. దేవుల నాయక్, మహిళా రైతులు మాట్లాడుతూ గత కె.సి.అర్ ప్రభుత్వంలో యాసంగి పూర్తి పంట కాలం సాగు నీరు ఇచ్చి రైతులను కాపడిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కెనాల్స్ ద్వారా వచ్చే సాగు నీరు ఇవ్వకపోవడం వల్ల సాగు చేసిన పంట మొత్తం ఒట్టిపోయి అప్పుల పాలు అయినామని యాసంగి పంటకు సాగు నీరు ఇవ్వలేమని ప్రభుత్వం ముందే చెప్పివుంటే సాగు చేసే వాళ్ళం కాదని రైతులు వాపోయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రైతు ఋణ మాఫీ,రైతు బంధు,ధాన్యం కొనుగోలు బోనస్ 500వంటి హామీలు ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచిందని గోడు వెల్లడించారు. కెసిఆర్ హయాంలో వలసల నుండి తిరిగి వచ్చిన మేము మళ్ళీ వలస వెళ్ళే పరిస్థితులను కల్పించిందని అన్నారు. తాండాలో ఒక్కొరైతు 5నుంచి 10ఏకారాలు సాగు చేసి నీళ్ళు లేక పంటలను లూటికి ఇచ్చినామని కన్నీటి పర్యంతమయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్ముకుంటే కన్నీరే మిగిల్చిందని మాకు ఆత్మహత్యలే శరణ్యం అని అన్నారు. కెసిఆర్ హయాంలో సమృద్ధిగా సాగునీరు, సస్యశ్యామలంగా పంటలు పండినాయని,కాంగ్రెస్ హయాంలో కరువు కాటకాలతో ఒట్టిపోయిన పంట పొలాలు దర్శనమిస్తున్నాయని వాపోయారు. రైతులను ఓదార్చిన బిఅర్‌యస్ పార్టీ బృందం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి నష్టపరిహారం వచ్చేదాకా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. పంటలను పరిశీలించిన బృందంలో మాణిక్యం, ధర్మానాయక్,మాధవ్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, కాస్నానాయక్, దేవర్ల నరసింహ, మహేశ్వర రెడ్డి, విష్ణు యాదవ్, మండ్ల కురుమూర్తి, నారయణ నాయక్ తదితరులున్నారు.

క్రీడలతోనే ఆరోగ్యం

బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

క్రీడలతోనే ఆరోగ్యం మానసిక ఉల్లాసం కలుగుతుందని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం నందిమలలో కబడ్డీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువకులు ప్రతినిత్యం క్రీడలలో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా ధృడంగా ఉండవచ్చన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ లోని ప్రతి యువతి, యువకులు క్రీడలలో పాల్గొని ఛాంపియన్స్ కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కబడ్డీ ఆటతో ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని శాంతికుమార్ అన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కబడ్డీ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటుందన్నారు . ప్రతిరోజు క్రీడలను ఆడితే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, మానసిక ప్రశాంతతను పొందవచ్చని ఆయన అన్నారు . ఈ పోటీల్లో పాల్గొని క్రీడాకారులను ఆయన అభినందించారు.

జిల్లా ఫిషరీస్ డైరెక్టర్ల ఎన్నిక

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేటలో శనివారం జరిగిన జిల్లా ఫిషర్ మాన్ కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ ఎన్నిక లో 11 మంది సభ్యులు ఎన్నిక కావడం జరిగిందని జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ ఎలక్షన్ ఆఫీసర్ టైటస్ పాల్ తెలిపారు. ఈ ఎన్నిక కాబడిన 11 మంది పాలకవర్గ సభ్యులనుండి ఈ నెల12న ఉదయము 8.30 గ.లకు జిల్లా ఫిషరీస్ కార్యాలయంలో అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నిక జరుగుతుందని ఆయన తెలిపారు.

సామూహిక ఆర్తనాదం
'యాన్ ఫ్రాంక్ డైరీ'

సైకిల్ తొక్కుకుంటూ స్కూలుకు వెళ్ళాలి, స్నేహితులతో అడుకోవాలి, హాయిగా డాన్స్ చెయ్యాలి, గట్టిగా విజిల్ వెయ్యాలి , గలగలా నవ్వాలి, ఐస్ క్రీం తినాలి... గుండెల నిండా తాజా గాలిని పీల్చుకోవాలి"

ఎంత చిన్నకోరికలు! పదమూడేళ్ళ ఒక బాలిక జీవితంలో ఎంత సహజమైన ఆకాంక్ష! అవి తీరే దారి కూడా లేక అలమటించి పోయింది యాన్ ఫ్రాంక్. హిట్లర్ పాలన సాగిన ప్రాంతంలో యూదులుగా పుట్టిన పాపానికి బంది ఖానాల్లో మగ్గిన, ప్రాణాలు కోల్పోయిన లక్షలాదిమందిలో ఒక బాలిక యాన్ ఫ్రాంక్. అంత మందిలోనూ ఆమెను ప్రత్యేకంగా ప్రపంచం ముందు నిలిపింది మాత్రం ఆమె రచన, "ద డైరీ ఆఫ్ ఎ యంగ్ గర్ల్" నే!

పదమూడేళ్ళ వయసు దాకా ఆమెది చీకూ చింతా లేని హాయైన జీవితం. ఫ్రాంక్ ఫర్ట్ నగరం లోని సంపన్న కుటుంబం. తండ్రి ఒట్టో ఫ్రాంక్ ది మంచి లాభాలతో నడిచే సొంత వ్యాపారం. ముద్దుగా చూసుకునే అమ్మా నాన్నలు, రెండేళ్లు పెద్దదైన అక్కయ్య మార్గో స్నేహం. ఆట పాటలతో సాగిపోయే అందమైన బాల్యం. ఇంట్లో అందరూ ఆమెను ఆనా, అని పిలిచే వారు.

జర్మనీ లో హిట్లర్ చాన్స్ లర్ గా నాజీ ప్రభుత్వం ఏర్పడింది. యూదుల నిర్మూలన లక్ష్యంగా జాతి విద్వేష పాలన మొదలైంది. ఆంక్షల నడుమ బతుకులు ఈడ్వలేక ఎందరో యూదులు ఇతర దేశాలకు తరలి పోయారు. ఒట్టో ఫ్రాంక్ కూడా కుటుంబాన్ని తీసుకుని నెదర్ లాండ్స్ కు మకాం మార్చాడు . కొంత కాలం ప్రశాంతంగానే సాగింది. నాజీ ప్రభుత్వ దురాక్రమణ నెదర్ లాండ్స్ ను కూడా హస్తగతం చేసుకోవటంతో యూదుల పరిస్థితి మళ్ళీ ప్రమాదంలో పడింది. ఆక్రమిత ప్రాంతాల్లోని యూదుల వివరాలను నమోదు చేసి కాన్సంట్రేషన్ క్యాంపులకు తరలిస్తున్నారు. కొందరు యూదులు దేశం నుండి పారిపోతుంటే మరికొందరు రహస్య స్థావరాల్లో తల దాచుకుంటున్నారు. ఒట్టో ఫ్రాంక్ కూడా కొందరు స్నేహితుల సహకారంతో కుటుంబాన్ని తీసుకుని రహస్య స్థావరానికి వెళ్లి పోయాడు.

అలా వెళ్ళడానికి కొద్ది రోజుల క్రితమే యాన్ ఫ్రాంక్ పదమూడో పుట్టిన రోజు వచ్చింది. బోలెడన్ని కానుకలు వచ్చాయి. అన్నిటిలోనూ ఆమెను అమితంగా ఆకర్షించింది ఎర్రటి అట్టలున్న ఒక డైరీ ! రెండు రోజుల్లోనే దానిలో దినచర్య రాయటం మొదలెట్టింది. ఐదారు రోజుల తర్వాత దానికి కిట్టీ, అని పేరు కూడా పెట్టింది – తనకు ఇష్టమైన స్నేహితురాలి పేరిట. అలా సరదాగా 14 జూన్ 1942న మొదలైన డైరీ రచన 19444 ఆగస్ట్ 1వ తేదీ వరకూ సాగింది.

"వెళ్లేటప్పుడు ఒక్క బ్యాగ్ లో పట్టేటన్ని వస్తువులు మాత్రమే తెచ్చుకోమన్నాడు నాన్న. మొదట డైరీ ,ఆ తర్వాత దువ్వెన, టవల్, స్కూల్ పుస్తకాలు, కొన్ని ఉత్తరాలు, బట్టలు సర్దుకున్నా "అని రాసుకుంది ఆనా. ఒక్కొక్కరూ ఒకదాని మీద ఒకటిగా మూడేసి జతల బట్టలు తొడుక్కున్నారు. వర్షంలో, మసక చీకటిలోబయల్దేరారు. తండ్రి వ్యాపారంలో భాగస్వామి మైప్ గైస్ వాళ్లను రహస్య స్థావరానికి చేర్చింది. అది ఒట్టో ఫ్రాంక్ ఆఫీసు భవనం లోని పై అంతస్థులో ఏర్పాటు చేసిన రెండు గదుల రహస్య ప్రదేశం. కింది గది లోని పుస్తకాల రాక్ వెనుక పైకి కనబడని ద్వారం గుండా ఆరోజు వెళ్లిన ఆ కుటుంబం రెండు సంవత్సరాల ముప్పై ఐదు రోజుల తర్వాత గెస్టపోలకు పట్టుబడే దాకా అందులోనే మగ్గి పోయారు.

అంత కాలంపాటూ ఆనా రాసుకున్న ఆ డైరీ ఆమె దినచర్య మాత్రమే కాదు బిఆమె భావోద్వేగాల ప్రతిఫలనం. ప్రతి క్షణం భయమే. గట్టిగా మాట్లాడడానికి లేదు, నడవడానికి లేదు, రేడియోలో వార్తలు వినాలన్నా సందేహమే. తండ్రి స్నేహితులు అతి కష్టమ్మీద తెచ్చిచ్చే చాలీ చాలని తిండి. నెలల తరబడి బటానీలూ, చిక్కుళ్లు తిని తిండి మీద విరక్తి. గాలీ, వెలుగూ లేక చుట్టుకున్న జబ్బులు. గట్టిగా దగ్గితే ఎవరికి వినబడుతుందో ననే భయం... ఇన్ని కష్టాలతో ఉన్న ఆ కుటుంబానికి తోడు వీళ్లలాగే తల దాచుకోటానికి వచ్చిన మరొక ఎనిమిది మంది యూదులు కూడా అక్కడే చేరారు. వాళ్ళలోని పీటర్ అనే పదహారేళ్ళ కుర్రాడు ఆనాకు మిత్రుడయ్యాడు .బాల్యం నుంచి తొలి యవ్వనం లోకి అడుగు పెడుతున్న తన మనశ్శరీరాలలో వస్తున్న కొత్త మార్పులను ఆనా డైరీలో. తన దుస్తులు బిగుతయి పోయాయి. మనసు పీటర్ సాన్నిహిత్యాన్ని కోరుతోంది. ఇద్దరి నడుమ అలకలు, కోపాలు, బతిమిలాటలు. ఇదేనా ప్రేమంటే? అని ఆలోచనలో పడింది. సుదీర్ఘ కాలం పాటు ఈ రహస్య జీవితం గడపటంతో అందరిలోనూ మానసిక ఒత్తిడి పెరిగి కలహించుకునే వారు. అది ఎవరికైనా వినబడుతుందనీ వణికి పోతారు. "మేం కలుగులో ఎలుకల్లా బతుకుతున్నాం... ఎక్కడికి పోతుంది ఈ జీవితం ?" ఒక గదిలోంచి మరొక గదిలోకి ఒంటరిగా, నిశ్శబ్దంగా తిరుగుతుంటే ఎలా ఉంటుందో తెలుసా? పాటలు పాడే పక్షిని రెక్కలు కట్టేసి పంజరంలో పెట్టినంత దుర్భరంగా !" అంటూ రాసుకుంది యాన్ ఫ్రాంక్. ఇంత నైరాశ్యం మధ్యన కూడా జీవితేచ్ఛను కాపాడుకోడానికి ఆమె పడిన తపన ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆఫీసు లోని మిత్రుల సాయంతో

ఊపిరి బిగపట్టి చదవాల్సిన పుస్తకం
"ఉరి వార్డు నుండి"

కొన్ని పుస్తకాలు చదవడానికి చాలా దిటవుగుండెలుండాలి. ఇలాంటివి చదివేపుడు ఇంత విషాదమా, ఇంత బీభత్సమా? వీటికి దరీ, అంతూ లేదా అనిపిస్తుంది. అయినా ఊపిరి బిగబెట్టి చదువుతాం. మేరీ టైలర్" భారత దేశంలో నా జైలు జీవితం "అప్పటి పాఠకుల్ని రోజుల తరబడి ఇలానే వెంటాడి వుంటుందనుకుంటాను. సుధా భరద్వాజ గారి "ఉరివార్డు నుండి" కూడా ఈ కోవకే వస్తుంది. ఇదేమీ ఆషామాషీ పుస్తకం కాదు.

ఇంత కొద్దికాలంలోనే ఇది తెలుగులోకి అనువాదం కావడం ఆశ్చర్యం, ఆనందం కలిగిస్తాయి. ఇతర ఏ భాషల్లోనైనా ఎంత వేగంగా ఇది అనువాదం అయిందో లేదో తెలియదు. ఇది మన రాజకీయ సాంస్కృతిక సాహిత్య వారసత్వం తెలుగు వాళ్ళంగా మనం దీనికి గర్వపడాలి. ఇలాంటి గ్రంథాన్ని ఎంచుకొని, ఎక్కడా కొతుకు లేకుండా చదివేలా అనువదించిన ఉషారాణి గారిని, ప్రచురించిన ప్రజాశక్తి బుక్ హౌస్ వారినీ ఎంతైనా అభినందించాలి. సుధా భరద్వాజ్ లాంటి వాళ్ళు చాలా అరుదుగా కనిపిస్తారు. మనం సావిత్రిబాపూలే లాంటి మహిళల గురించి స్మరించుకుంటాం. కానీ వర్తమానంలోనూ ఇలాంటి వారున్నారన్నది మర్చిపోతుంటాం. తెలిసినా వీరి వెంట నిబద్ధానికి తటపటాయిస్తుంటాం.

సుధా గారి తల్లి కృష్ణ దేశం కోసం మహోలనబిస్ గారి పిలుపుమేరకు అమెరికా వదిలి మాతృభూమికి వచ్చేసారు. కూతురు సుధా గారు 21 ఏళ్లకే అమెరికా పౌరసత్వం వదిలేసి ఇండియాకు వచ్చేసారు. కాన్పూరు ఐఐటిలో ఐదేళ్ళ డిగ్రీ చదివి చత్తీస్ ఘడ్ గని కార్మికుల కోసం మరుగుదొడ్డి కూడా లేని గుడిసెలో మూడు దశాబ్దాల తరబడి వున్నారు. అక్కడి గిరిజనులే తన ప్రపంచంగా మారిపోయారు.

బీమాకొరెగావ్ కేసులో జైలు శిక్ష అనుభవించారు. ఈరోజుల్లో ఈ త్యాగాలు ఎవరిది సాధ్యం? తలచుకుంటే మన చుట్టూ ఉన్న ప్రపంచంలోనే ఇంత వీర వనితలు వున్నారా అన్పిస్తుంది. కొండతం ధైర్యం వస్తుంది. భవిష్యత్తు పట్ల గొప్ప భరోసా కలుగుతుంది. 'ఉరి వార్డు నుండి' మొదటి భాగంలో స్వంతంగా ఆమె చెప్పిన జీవిత కథ పుస్తకం లోకి దూరకముందే మన గుండెల్ని బరువెక్కిస్తాయి.

సామాన్యంగా జైలు రచనలు ఎక్కువ భాగం స్వీయాత్మకంగా వుంటాయి. కానీ "ఉరివార్డు నుండి" ఈ ధోరణికి పూర్తిగా భిన్నం. ఇదంతా తోటి ఖైదీల గురించీ, అదీ నిరుపేద మహిళా ఖైదీల గురించి చూసింది చూసినట్టుగా. వ్యాఖ్యానం లేకుండా చేసిన కథనం. ఇది దాదాపు ఎబైకి పైగా మహిళల వ్యథార్థ జీవితాల దృశ్య మాలిక. ఒక ఉద్యమకారిణిగా, మరీ మహిళగా సుధా గారికి ఒక విస్పష్ట ప్రాపంచిక దృక్పథంతోపాటు నిరుపేద మహిళల పట్ల గాఢతిగాఢ ప్రేమానురాగాలున్నాయి. ఆమె సామాజిక ఆచరణే వారి చుట్టూ జరిగింది. ఈ ఆర్ద్రత లేకుండా ఇలాంటి రచన చేయడం అసాధ్యం.

జైల్లో ఆమె చుట్టూ రకరకాల స్త్రీలున్నారు. వారిలో కొందరు వచ్చి బాలింతలు కూడా వున్నారు. వారితోపాటు పసిపిల్లలు కూడా వున్నారు. వీరు చేసినవన్నీ చిన్నచిన్న నేరాలు. చాలా భాగం తెలియక చేసినవి. కొన్ని చేయక తప్పక చేసినవి. కొన్ని నెత్తిన పడ్డవి. ఒక పచ్చి బాలింతను. బిడ్డను కని వారం రోజులు కూడా తిరక్క ముందే మొగుడు తాగొచ్చి తన కోరికను తీర్చమన్నాడు. కాదంటే ఏడేళ్ల కూతురుని పంపమన్నాడు. ఇంకేం చేయాలి? బాది వాడిని చంపింది. ఇదీ ఆమె చేసిన 'హత్యా' నేరం. నేరం చేసినప్పుడు భార్య ఫోన్ మొగుడి దగ్గర వుంది. ఆ ఫోన్ కాల్ రిజిస్టరు ఆధారంగా ఆమెను అరెస్ట్ చేశారు! కొన్ని అత్తలతో గొడవలు. ఇవి చాలా భాగం సంసారపు సమస్యలతో ముడివడ్డవి. దాదాపు అందరూ మొదటి సారి జైలుకొచ్చిన వారు. వీళ్ళల్లో ఒక్కరూ కరుడుగట్టిన నేరస్తులు లేరు. క్రిమినల్స్ లేరు. ఉగ్రవాదులు లేరు. కనీసం రౌడీషీటర్లు కూడా లేరు. అంతా బండ చాకిరీ చేసి సంసారాల్ని ఈదుతున్న వారు. తాగుబోతు మొగుళ్ళతో బతుకంతా ఏగుతున్న వాళ్ళు. తమకంటూ ఏ న్యాయమూ లేని ప్రపంచంలో "లౌక్యంగా" నెట్టుకు రాజ తెలీక జైల్లోకి చేరిన వాళ్ళు. ఇలాంటి వాళ్ళ కోసమేనా మన జైళ్లు వుండేది. వీరి కోసమేనా పోలీసులు, లాయర్లు, కోర్టులు, కారాగారాల ఇంత పెద్ద వ్యవస్థ వుండేది? నిజానికి వీళ్లే ఈ వ్యవస్థకంతా బతుకుతెరువు. వీళ్ళే లేకుంటే వీటికి పూటే గడవదన్పిస్తుంది ఈ పుస్తకం చదువుతున్న ప్రతి క్షణం!

కం:.
ముదిమినముడుతలుసహజము.
వదనముచేరినతరుణము-
వసుధలొజూడన్.
ముదమున
నవ్వులురువ్వుచు.
ముదిమినిమరిపించునట్లు-
మురిసెనుబామ్మా!!

మిట్టపల్లి పరశురాములు

మణిపూస
పన్ను లన్ని రద్దాయెను !
ఒంటి పన్ను ఇగ మిగిలెను !
బ్రతుకు నంత వడ 'బోసి'
తనలొ తాను నవ్వుకునెను !

అటు ముస్లిం మైనార్టీలు...
ఇటు ఉద్యమకారులు

- దూరమైన ఫలితం... బిఆర్ఎస్ ఓటమి
- బి ఆర్ ఎస్ బాటలోనే కాంగ్రెస్
- ప్రతి పార్టీకి.. మైనార్టీలే ఓటు బ్యాంక్
- ఎవరికీ పట్టని ముస్లింల ప్రాతినిధ్యం
- గ్రంథాలయ చైర్మన్ లకే ముస్లింలు పరిమితం
- బి.ఎస్.పి తో బిఆర్ ఎస్ .. దేనికి సంకేతం
- తొలి తెలంగాణ ఉద్యమకారుడు
- సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ జహీర్ అలీ

ఖమ్మం జిల్లా బ్యూరో,మార్చ్9(జనంసాక్షి) :

తొలి తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ జహీర్ అలీ . చరిత్ర నుండి పాఠాలు, గుణ పాఠాలు నెర్చుకొనని జాతి ఏ విధంగా మనుగడను సాధించా లేదో... అదేవిధంగా పార్టీలు కూడా తమ మనుగడను సాధించలేపనేది అక్షర సత్యం. ఆ మనుగడ సుదీర్ఘకాలంగా సాగటం ఎక్కడా లేదు. దశాబ్ద కాలం తెలంగాణలో అప్రతిహతంగా పరిపాలన కొనసాగించిన ఒకనాటి టిఆర్ఎస్ నేటి బిఆర్ఎస్ ... ఈ కాలం అంతా శవంలా పడి ఉన్న కాంగ్రెస్... గెలుపు ఓటముల అంశంలో చరిత్ర చెప్పిన పాఠం, గుణపాఠం నేర్చుకోలేదని ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయని 1969 నాటి తొలి తెలంగాణ ఉద్యమకారుడు , సీనియర్ అడ్వకేట్ మహమ్మద్ జహీర్ అలీ పేర్కొంటున్నారు. గత పది సంవత్సరాల కాలం నుండి బిఆర్ఎస్ రాష్ట్రంలో అప్రతిహతంగా పరిపాలన కొనసాగించిన తీరు.. ఎన్నికల ముంగట అత్యంత బలహీనంగా ఉన్న కాంగ్రెస్ ఎన్నికలలో బలం పుంజుకొని , అధికార పీఠాన్ని అధిరోహించడం ముస్లిం మైనార్టీల కీలకపాత్ర.. తెలంగాణ ఉద్యమకారుల పరిస్థితి.. సంక్షేమ పథకాలలో బిఆర్ఎస్ నాయకుల , అధికారుల పాత్ర ల పై సమగ్ర విశ్లేషణ అనంతరం వచ్చిన విషయాలనుండి అటు టిఆర్ఎస్ టు కాంగ్రెస్ పార్టీ నేర్చుకోలేదనే అనిపిస్తోంది. తన పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ల కల్పనకు హామీని ఇచ్చింది. అహామీని నెరవేర్చే ఏ ప్రయత్నం తలపెట్టలేదు. తాను చెప్పిన 12 శాతం రిజర్వేషన్ల అంశాన్ని పార్టీ పదవులలో ,ప్రభుత్వ పదవులలో కూడా ముస్లిం మైనార్టీల ప్రాతినిధ్యం విషయంలో ఎటువంటి చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు రాజ్యసభ మెంబర్లు స్థానిక సంస్థలలో ఇతర కార్పొరేషన్ల కేటాయింపులలో సముచిత న్యాయం చేయలేదు. కేవలం గ్రంథాలయా పదవులలో మాత్రమే కేటాయించి , ముస్లిం మైనార్టీలకు గొప్పగా ఏదో చేస్తున్నట్లు.. అవును తమకు న్యాయం చేస్తున్నారు.. అనే భ్రమ కల్పిస్తున్నారు. గెలుపు లు అధికం ఓటములు స్వల్ప స్థాయిలో ఉన్నప్పుడు పార్టీలో అహం పెరగటం పాలకులు నియంతలుగా వ్యవహరించటం కద్దు. విపక్షాల పట్ల బీఆర్ఎస్ అధినేత దురుసురు ప్రవర్తన ,అధిక ప్రసంగం ... పార్టీకి ఏ విధమైన చేటు ను తీసుకొచ్చాయో .... గమనించదగ్గ అనేక అంశాల్లో ఒక ముఖ్యమైన అంశం. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ బిఆర్ఎస్ వంటి ప్రాంతీయ పార్టీ ఇతర జాతీయ పార్టీలైన సిపిఎం సిపిఐ లు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పరిపాలించిన తెలుగుదేశం వంటి ప్రాంతీయ పార్టీ సైతం ముస్లిం మైనార్టీలకు ఓటు బ్యాంకు గాని సూసైడ్ తప్ప వాడికి సుమ జీవిత ప్రాధాన్యత ప్రాధాన్యత ఇవ్వలేదు. ప్రస్తుతం చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టు కున్న చందంగా టిఆర్ఎస్ బీఎస్పీతో అంటకాగడం.. ఓటమితో ఆ పార్టీ ఎంత కుదేలైందో ఆ పార్టీ బలం, బలహీనత ఇ ట్టే అర్థమవుతుంది. లోక్ సభ పై అన్ని సర్వేల లో బీఆర్ఎస్ దారుణ ఓటమి దిశగా అంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో బీఎస్పీ తో పొత్తులు అన్నది కూడా ప్రజలు గ్రహిస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు ప్రాధాన్యత , జనాభా దామాషా ప్రకారం సీట్లు, పదవులు ... ప్రజాస్వామిక భావన .. ఆ డిక్లరేషన్, ఈ డిక్లరేషన్ . ఇలా ఎన్ని చెప్పినా ఆయా రాష్ట్రాల నాయకులు ఆధిపత్య కులాల ప్రభావం మేరకే పంపిణీ కార్యక్రమాలు ఉంటాయన్న నగ్నసత్యం మరో మారు తెలంగాణలో స్పష్టమవుతుందని జహీర్ అలీ పేర్కొంటూ పేర్కొంటున్నారు. ఇప్పటివరకు తెలంగాణ అసెంబ్లీలో ఒక మైనార్టీ మంత్రి లేకపోవడం ఎలాంటి సంకేతాలు పంపుతుందో గమనించాలని జహీర్ అలీ హితవు పలుకుతున్నారు. ఇదే సమయంలో... సెక్యులరిజం ముసుగు కప్పుకున్న పార్టీలు తమ సెక్యులరిజం విషయంలో చిత్తశుద్ధి ప్రదర్శించాలి. తెలంగాణలో తప్పనిసరిగా రెండు నుంచి మూడు ఎంపీ స్థానాలు గెలుచుకునే సత్తా మైనార్టీ అభ్యర్థులకు ఉందని , ఆయా నిజ వర్గంలో ముస్లిం పాపులేషన్ కూడా అధికంగా ఉన్న విషయం పరిగణలో తీసుకోవాలని జహీర్ అలీ డిమాండ్. అలా కాని పక్షంలో వెలమ దొరల పాలన పోయి రెడ్డి దొరల పాలన వచ్చి ందని ప్రజలు భావిస్తే ప్రమాదం. ఇప్పటికే 45 ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచారని , అలాగే వివిధ రకాల పదవులలో కూడా రెడ్లకే ప్రాధాన్య నత కల్పిస్తున్నారని ఆరోపణలు, విమర్శలు వెలువెత్తుతున్న అంశాన్ని గమనంలో తీసుకోవాలి. రాష్ట్రంలో పాలన పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తన మొదటి మూడు నెలల పరిపాలనలో ఇంటెలిజెన్స్ చీఫ్ గా శివధర్ రెడ్డి , అడ్వకేట్ జనరల్ గా సుదర్శన్ రెడ్డి , అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, హైదరాబాద్ సిపిగా శ్రీనివాస్ రెడ్డి, సీఎం పర్సనల్ పీ ఏ గా జైపాల్ రెడ్డి ,సిఎం సి సీ ఎస్ ఓ గా చక్రవర్తి రెడ్డి , ప్రెస్ కౌన్సిలింగ్ చైర్మన్గా కే. శ్రీనివాస్ రెడ్డి , ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ గా చిన్నారెడ్డి ,పి ఎస్ సి చైర్మన్గా మహేందర్ రెడ్డి ,ప్రభుత్వ న్యాయ సలహాదారుడి గా వేం. నరేందర్ రెడ్డి , సీఎం సెక్రటరి గా చంద్రశేఖర్ రెడ్డి ,సీఎం ఓఎస్ డి గా అజిత్ రెడ్డి ,సి పి ఆర్ ఓ గా అయోధ్య రెడ్డి... లకు ప్రాధాన్యత పోస్టులు కట్ట బెట్టడం... ముస్లిం మైనార్టీలకు విస్మరించడం తప్పుడు సంకేతాలు పంపుతోందన్నారు. అసెంబ్లీ ఎన్నికల లో చేసినా తప్పులు దిద్దుకొని కనీసం 2 పార్ల మెంట్ సీట్లను ముస్లిమ్ మైనార్టీలకు ఇవ్వాలని జహీర్ అలీ డిమాండ్ చేస్తున్నారు.

గజ్వేల్‌లో బిఆర్ఎస్‌కు షాక్

- బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన నేతలు
- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొన్నం

సిద్దిపేట,మార్చి9(జనంసాక్షి): ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. పలు జిల్లాల్లో బీఆర్ఎస్ నేతలు పార్టీని వీడుతున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలోని పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తుముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కొండపాక మాజీ ఎంపీపీ అనంతుల పద్మ – నరేందర్ , వంద మందికి పైగా ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్‌లో చేశారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలన నియంతృత్వంతో అప్రజాస్వామ్యంగా కొనసాగిందన్నారు. డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ప్రగతి భవన్ కంచెలు బద్దలు కొట్టామని.... ప్రగతి భవన్‌ను జ్యోతి రావు పులే ప్రజా భవన్‌గా మార్చుకున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేశామని చెప్పుకొచ్చారు. పేదలకు ఎంతగానో ఉపయోగపడే 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేశామన్నారు. 11 నుంచి ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ఈ ప్రజా ప్రభుత్వం మరింత ముందుకు పోవాలంటే దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే మరింత ముందుకు పోదామని... కేంద్రం సహకారం ఇస్తే మంచిది.. లేకపోతే బరాబర్ కొట్లాడతామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇవ్వలేదని.. దళితులకు 3 ఎకరాల భూములు ఇవ్వలేదని.. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని విమర్శించారు. పార్లమెంట్‌తో పాటు రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

బహుజన రాజ్యాధికారమే బహుజన మహాసభ లక్ష్యం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):

బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజన మహాసభ పనిచేస్తుందని బహుజన మహాసభ రాష్ట్ర కన్వీనర్ ఎర్ర జాన్సన్ మాదిగ తెలిపారు. శనివారం సూర్యాపేట పట్టణంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నేడు పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో జరిగే రాష్ట్ర ప్రథమ మహాసభకు వేలాదిగా ప్రజలు ,ప్రజాస్వామికవాదులు, బహుజన వాదులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.దేశంలో నిచ్చెన మెట్ల కులాలుగా విభజించి పాలిస్తున్న అగ్రకుల రాజ్యాన్ని కూల్చడంకోసం అణగారిన వర్గాల ప్రజలను ఐక్యం చేసి మేమెంతో మాకంత వాటా కోసం బహుజన మహాసభ పోరాటం చేస్తుందని వివరించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ,ప్రొఫెసర్ చింతకింది కాశిం, గూడూరు సీతా మహాలక్ష్మి, కె.పర్వతాలు, చలకాని వెంకట్ యాదవ్, సాదు మాల్యాద్రి తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు బత్తుల వెంకన్న, నార బోయిన వెంకట్ యాదవ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డికి ముందుంది
ముసళ్ల పండగ

అక్రమాలను బయటపడెతాం: మైనంపల్లి

మేడ్చల్,మార్చి9(జనంసాక్షి):

మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిల అక్రమాలన్నీ బయటపెడతామని, ఇది కేవలం శాంపిల్ మాత్రమేనని, అసలు కథ ముందున్నదని మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డిలు తెలిపారు. చిన్నదామర చెరువు ఎఫ్‌టీఎల్‌లో రాజశేఖర్‌రెడ్డి అక్రమంగా నిర్మాణాలు కట్టాడని, కూల్చివేయాలని 2011లోనే బీజేపీ, సీపీఎం, బీఆర్ఎస్ వాళ్లు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జేఏసీగా ఏర్పాటై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని వారు వివరించారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం కూల్చివేతలు జరుగుతున్నాయని, కూల్చివేతలకు సీఎంకు గాని ఎవ్వరికి గాని ఎటువంటి సంబంధం లేదన్నారు. ఇదిలావుంటే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర ఓటమిని చవిచూశాక పరిస్థితులు ఒక్కసారిగా మారిపోతున్నాయి. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలే టార్గెట్‌గా అటు కాంగ్రెస్.. ఇటు బీఆర్ఎస్, బీజేపీలు సత్తా చాటడానికి వ్యూహ రచన చేస్తున్నాయి. ఈ క్రమంలో అటు నుంచి ఇటు.. ఇటు నుంచి అటు జంపింగ్‌లు చేస్తున్నారు. సరిగ్గా ఈ పరిస్థితుల్లో మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవ డానికి సన్నాహాలు చేస్తున్నారన్న వార్త రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం అయ్యింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే అతి త్వరలోనే బీఆర్ఎస్‌కు బై.. బై చెప్పేసి ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారని అటు బీఆర్ఎస్.. ఇటు కాంగ్రెస్‌లో చర్చే జరుగుతోంది. దీనికి తోడు ఇలా వార్తలు వస్తున్నప్పుడే తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డితో భేటీ కావడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో మల్లారెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కూడా ఉండటం గమనార్హం. అయితే ఇది కేవలం సమస్యపై చర్చించడానికే అంటూ.. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను కూడా మల్లారెడ్డి కలిసి వివరణ ఇచ్చుకున్నారు.

70 శాతం స్థానిక టిప్పర్లతోనే బొగ్గు రవాణా జరగాలి

- టన్నుకు 180రూపాయలతోనే గిట్టుబాటు
- లారీ టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు నేలవెల్లి నరసింహారావు డిమాండ్

టేకులపల్లి, మార్చి 9 (జనం సాక్షి):

కోయగూడెం ఉపరితల గని నుండి రవాణా చేస్తున్న బొగ్గును స్థానిక టిప్పర్ లారీలకు 70 శాతం కల్పించాలని, టన్నుకు 180రూపాయలు చెల్లిస్తేనే గిట్టుబాటు అవుతుందని, టెండర్లకు తక్కువ కోడ్ వేసి దూరప్రాంతాల బడా కాంట్రాక్టర్ల లారీ టిప్పర్లతో బొగ్గు రవాణా జరిపితే స్థానిక యజమానుల పొట్ట కొట్టినట్లు అవుతుందని, టెండర్లకు వెళ్లే కాంట్రాక్టర్లు గమనించాలని ఇల్లందు డివిజన్ లారీ టిప్పర్ల అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేలవెల్లి నరసింహారావు, అరవ వెంకటేశులు అన్నారు. శనివారం టేకులపల్లి మండల కేంద్రంలోని లారీ ట్రిప్పర్ల అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. టెండర్లకు తక్కువ కోడ్ వేసి బొగ్గు రవాణా టెండర్లను కైవసం చేసుకుని ఇతర ప్రాంతాల టిప్పర్లను బొగ్గు రవాణాకు అనుమతులు ఇస్తే స్థానిక యజమానులంతా ప్రతిఘటి స్తామని హెచ్చరించారు. స్థానికంగా ఉన్న అనేక మంది లారీ యజమానులు, తమ కుటుంబాలు లారీలు మీదనే జీవనాధారంగా బ్రతుకుతూ ఉన్నామని, కాంట్రాక్టర్లు గిట్టుబాటు ధర లభించే విధంగా టెండర్ కోడ్ వేసి దక్కించుకోవాలని వారన్నారు.కోయగూడెం నుండి రవాణా చేస్తున్న లారీలకు టన్నుకు 156 రూపాయలు టెండర్ దక్కించుకున్నారని, ఆ టెండర్ ద్వారా టిప్పర్ లారీ ఓనర్లు గిట్టుబాటు ధర రాక తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యజమాన్యం టన్నుకు 189 రూపాయలు కేటాయించగా, ఆన్లైన్ టెండర్ ద్వారా కేవలం టన్నుకు 142 రూపాయలు మాత్రమే దక్కించుకున్నారన్నారు. ఈ రేటుతో టిప్పర్ నడిపించాలంటే ఓనర్లకు ఇబ్బంది జరుగుతుందని, టన్నుకు 180రూపాయలు చెల్లించే విధంగా టెండర్ దక్కించుకోవాలని డిమాండ్ చేశారు. టిప్పర్లకు 150 కిలోమీటర్లు వరకు లోడింగ్ ఇవ్వాలని సింగరేణి అధికారులను కోరారు. పాత రేటు గిట్టుబాటు కాదని, కచ్చితంగా 180 రూపాయలు టన్నుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బోడా మంగీలాల్, ప్రచార కార్యదర్శి బానోత్ మోహన్, కోశాధికారి గుర్రం రామరావు, ప్రచార కార్యదర్శి బాణోత్ మోహన్,కమిటి సభ్యులు బాలకృష్ణ, బుగ్గ రమేష్, బోడా పుల్ సింగ్, అలెం నవీన్, బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత

- మహిళలకు భరోసా సెంటర్ ద్వారా న్యాయం జరగాలి
- భరోసా సెంటర్‌పై అవగాహన కల్పించాలి
- ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి
- భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి(జనం సాక్షి):

మహిళల ఫిర్యాదులపై సత్వరమే స్పందించి భరోసా కేంద్రం ద్వారా న్యాయం జరగాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ, సువెన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భరోసా సెంటర్, షీ టీమ్స్ కార్యాలయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.భరోసా సెంటర్ ఏర్పాటు చేసిన పోలీసు శాఖ, భాగస్వామ్యమైన సువెన్ ఫార్మాను అభినందించారు. మహిళలు, బాలలపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు.మహిళా రక్షణ చట్టాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి నిర్మూలనలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలపై వేదింపులు, అత్యాచారం, దాడులు, నిరాధరణకు గురైన బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట కేసుల నమోదు, వైద్య, న్యాయ, మానసిక దైర్యం, అవసరమైన పిల్లలకు విద్యా వసతి, పునరావాసం, కౌన్సిలింగ్ ఇవ్వడం, కోర్టుల విషయాలు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ భరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం అనే ఆలోచన చాలా మంచి ఆలోచన అని, ఈ ఏర్పాటు ఆలోచన చేసిన పోలీసు శాఖను, భాగస్వామ్యమైన సువెన్ ఫార్మా ట్రస్ట్‌ను అభినందించారు. మహిళల రక్షణలో పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళలను, బాలలను వేధించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. భౌతిక దాడులను, అత్యాచారం, దాడులను అడ్డుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. వేదింపులకు సంబంధించి దైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. భరోసా సెంటర్, షీ టీమ్స్ పని తీరు, చట్టాల అమలుపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో గంజాయి రవాణా, అమ్మకాలను నిరోధించడంలో పోలీసు శాఖ నిరంతర కృషి చేయాలని, గాంజాయి మూలాలను గుర్తించి పూర్తి స్థాయిలో అరికట్టాలని అన్నారు. గంజాయి రహిత జిల్లాగా, గంజాయి రహిత రాష్ట్రంగా చేయడంలో బాగా పని చేయాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే భరోసా సెంటర్ యొక్క ఏర్పాటు లక్ష్యం, ఉద్దేశ్యం గురించి వివరించారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో భరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మహిళలకు రక్షణగా, పిల్లలపై లైంగిక దాడుల నివారణ, నిరాదరణకు, దాడులకు గురైన మహిళలకు, పిల్లలకు అండగా ఉండటం, ఒకే చోట అవసరమైన అన్ని సహాయాలు అందించడం లక్ష్యమని అన్నారు.కేసులో నేరస్తునికి శిక్ష పడే వరకు, కేసు ముగిసే వరకు సపోర్ట్ పర్సన్, లీగల్ అడ్వైసర్, మెడికల్ ఆఫీసర్ అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డే, కౌన్సిలర్ పద్మ, సువెన్ యాజమాన్యం,మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఎస్పీలు నాగేశ్వర రావు, జనార్ధన్ రెడ్డి, డిడబ్ల్యుఓ వెంకటరమణ, డిసిపిఓ రవి కుమార్, భరోసా సెంటర్ ఎస్ఐ మౌనిక, సిబ్బంది, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

తుంగతుర్తి మార్చి 9 (జనం సాక్షి)

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ సిపిఎం ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు మోడీ ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని నరేంద్ర మోడీ పాలనలో ధరలు పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దేశంలోని ప్రభుత్వ సంస్థలన్నీ కార్పొరేట్ సంస్థలకు అమ్ముతున్నారని కార్పొరేట్ శక్తులకు లాభం కలిగేలా బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి మూడోసారి అధికారంలోకి రావడానికి బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను దోచి దాచిందని,ఇలాంటి మతోన్మాద బిజెపిని కాలగర్భంలో దించేందుకు అందరూ ఒక్కటవ్వాలని అన్నారు.నిరంతరం పేద ప్రజల పక్షాన,కార్మిక వర్గ పక్షాన,నిస్వార్థంగా అనేక త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర కలిగిన ఎర్రజెండా శ్రేణులు తలుచుకుంటే అసాధ్యం అనేది లేదని అన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల్లో చైతన్యం తెచ్చి బిజెపిని ఓడించడానికి అందరూ ఒకటవ్వాలని సూచించారు.కమ్యూనిస్టులు ఉన్నంతకాలం తెలంగాణలో బిజెపికి,మత రాజకీయాలకు చోటు లేదన్నారు. 2014కు ముందు 70 వేల కోట్లు ఉన్న ఆదాని ఆస్తులు మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పదేళ్లలో 16 లక్షల కోట్లకు పెరిగిందన్నారు,ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ, పేద ప్రజలపై డీజిల్, పెట్రోల్, గ్యాస్ నిత్యవసర సరుకులపై పెను భారాలను మోపుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలని అన్నారు.రైతు చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఘనత కమ్యూనిస్టులకే దక్కింది అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీళ్లు అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. నీళ్లు అందక రైతుల పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మోడీ విధానాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న బిజెపిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, చెరుకు యాకలక్ష్మి,కోట గోపి,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, మంగారెడ్డి, మండల కార్యదర్శులు వజ్జే శ్రీనివాస్, కల్లేపల్లి భాస్కర్, కడియం కుమార్, నాయకులు పల్లా సుదర్శన్, కడెం లింగయ్య, దేవరకొండ యాదగిరి, ఓరుగంటి అంతయ్య, జోగునూరి దేవరాజ్, బొజ్జ శ్రీను, ఎల్లయ్య, పాలబిందెల జాను, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు జాతర సందర్శించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి

మేళ్లచెరువు మార్చి 09 (జనం సాక్షి)

రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన జాతరగా మేళ్లచెరువు జాతరగా పేరోందిదని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ప్రధాన అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేళ్లచెరువులోని స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి జాతర రాష్ట్రంలోనే మంచి ప్రసిద్ధిగాంచిన జాతరగా పేరు పొందిదని మంత్రి అన్నారు. ఢిల్లీలో అత్యవసర సమావేశం ఉన్నందున ఉదయం రాలేక పోయానని మంత్రి పేర్కొన్నారు. 1994 నుండి జాతరను చూస్తున్నానని దినదినాభివృద్ధి చెంది రాష్ట్రవ్యాప్తంగా మేళ్లచెరువు జాతర ప్రసిద్ధిగాంచిందని మంత్రి తెలిపారు. వర్షాలు లేని కారణంగా మంచినీటి సమస్య ఉత్పన్నమ వుతుందని ముందుచూపుతో రెండు లిఫ్టులను ప్రారంభించి నీటిని విడుదల చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ భక్తులే కాక ఇతర రాష్ట్ర భక్తులు కూడా మేళ్లచెరువు స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దర్శించుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, మంత్రి అన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని శివుని ప్రార్థించినట్లు మంత్రి పేర్కొన్నారు. అనంతరం జాతీయస్థాయి ఎడ్ల పందాల ప్రదర్శనను మంత్రి తిలకించారు. ఈరోజు జరిగిన వృషభ రాజుల బండలాగుట ప్రదర్శనలొ మొదటి బహుమతిగా పుచ్చకాయల శేషాద్రి నాయుడు, రెండో బహుమతి సుంకి సురేందర్ రెడ్డి ,మూడో బహుమతి శ్రీశ్రీ కురవ కరివేపాగెలుపొందారని నిర్వాహకులు తెలిపారు. మొత్తం ఎనిమిది మందికి బహుమతులు అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ,ఆలయ చైర్మన్ శాగం రెడ్డి షంబిరెడ్డి, ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వర రావు, జడ్పిటిసి సాగం రెడ్డి పద్మా గోవిందరెడ్డి ,పోచం నర్సిరెడ్డి, కాకునూరి భాస్కర్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసు, తాసిల్దార్ జ్యోతి, డిపిఓ సురేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాని సాధించిన ఇల్లందు ఏరియా..

ఇల్లందు మార్చి 9 (జనం సాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సింగరేణి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి రవాణాలో 2023-24 ఆర్థిక సంవత్సరమునకు ఇల్లందు ఏరియా కు కేటాయించిన 40 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి ని 23 రోజుల ముందుగానే అధిగామించినందుకు గాను ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ జాన్ ఆనంద్ తన కార్యాలయంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తేది.08.03.2024 నాటికీ ఇల్లందు ఏరియా కు కేటాయించిన 40 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి 23 రోజుల ముందుగానే సాధించడం జరిగిందని, అలాగే అన్ని ఏరియాల బొగ్గు ఉత్పత్తితో పోలిస్తే ఇల్లందు ఏరియా 112 శాతం తో ప్రథమ స్థానంలో నిలువడం జరిగిందని, ఈ లక్ష్య సాధనకు ఉద్యోగులు నిబద్ధతతో కూడిన పని సంస్కృతిని అలవర్చుకొని అంకిత భావంతో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు పాటు పడటంతోనే సాధ్యమైందని, రక్షణతో పనిచేసి ఉత్పత్తి లక్ష్యాలు సాధించడంలో ఇల్లందు ఏరియా సింగరేణి ఉద్యోగులకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, అందుకు గాను ప్రతి సంవత్సరం సాధిస్తు సరికొత్త రికార్డుల పరంపరను సాగిస్తుందని, భవిష్యత్తులోను ఇల్లందు ఏరియా మరెన్నో రికార్డులు సాధించేందుకు కృషి చేయాలని, సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం సాధించినందుకు గాను అధికారులకు, సూపర్వైజర్లు, అధికారుల సంఘన్నికి, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జి ం మల్లారపు మల్లయ్య, ఏజియం గిరిధర్ రావు, డిజైన్ పర్సనల్ మోహన్ రావు, సర్వే అధికారి బాలాజీ నాయుడు, సివిల్ అధికారి రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

కేఓసి టిప్పర్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి

టేకులపల్లి, మార్చి 9 (జనం సాక్షి):

టేకులపల్లి కేఓసి నుండి టిప్పర్ల ద్వారా బొగ్గు రవాణా చేస్తున్న డ్రైవర్ల వేతనాలు పెంచాలని టిప్పర్ డ్రైవర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు అనుబంధ బ్రాంచ్ కమిటీ ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు నూతనంగా ఏర్పాటు అయిన ఇల్లందు లారీ టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు నేలవెల్లి నరసింహారావు కుశనివారం వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రంఅందజేశారు. టిప్పర్ డ్రైవర్ల వేతనాల పెరుగుదల కోసం యూనియన్ ఆధ్వర్యంలో టిప్పర్ అసోసియేషన్లకు కోల్ కాంట్రాక్టర్లకు వినతి పత్రం అందజేసి జీతాలు పెంచాలని అన్నారు. ఇప్పటికైనా కొత్తగా ఏర్పడ్డ టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీ వాళ్లు చర్చలకు పిలిచి వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిప్పర్ అసోసియేషన్ నాయకులు మంగీలాల్, వెంకటేష్, గోపి, రామారావు, మోహన్, డ్రైవర్ యూనియన్ నాయకులు నరేష్, మదర్, రవీందర్, చందర్, వెంకన్న, సాయి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని జెడ్పిటిసి, ఎంపీటీసీ, ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల తో పాటు పార్టీ ముఖ్య నాయకులతో శనివారం భూత్పూరు మండలం అన్నసాగర్ గ్రామంలో ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల సందర్భంగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సన్నాహక సమావిశేషాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డిని , పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు . రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలతో పెట్టి ఓట్లు వేయించుకొని గద్దెనిక్కదని ఆయన ఆరోపించారు. మరి ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నందున ప్రజల్లో కాంగ్రెస్ పై వ్యతిరేకత కాలముమైందని ఆయన అన్నారు. ఈ ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలు మరోసారి మోసగించేందుకు కాంగ్రెస్ నిధులు వస్తున్నారని, వారి మాటలకు మోసపోదని ఆయన ప్రజలకు సూచించారు. వచ్చే ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలన్న పట్టుదలతో పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని ఆయన కోరారు.

ఫాసిస్ట్ మతోన్మాద, దోపిడీ శక్తులను ఓడించండి

- రాయల సుభాష్ చంద్రబోస్‌కు నిజమైన నివాళి
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ,నాయిని రాజు వెల్లడి

ఇల్లందు మార్చి 9 (జనం సాక్షి)

భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఇల్లందు దేశంలో విప్లవ పార్టీలు అనైక్యతకు గురై ఉన్నాయని,నేడు మతోన్మాద పాసిస్ట్ దోపిడి వర్గాలను ఓడించుటకు ఐక్యం కావాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, నాయిని రాజు పిలుపునిచ్చారు. శనివారం ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి విజ్ఞాన కేంద్రంలో పార్టీ జాతీయ నాయకులు అమరులు రాయల సుభాష్ చంద్రబోస్ ఎనిమిదవ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని ప్రసంగిస్తూ, రాయల సుభాష్ చంద్రబోస్ దోపిడీ సమాజం రద్దయి పోయి, కష్టాలు లేని సమస్యలు లేని సమ సమాజం సిద్ధించాలని 50 ఏళ్ల పాటు రహస్యంగా ఉంటూ విప్లవ నిర్మాణం కోసం ప్రజా పోరాటాలు చేశారని ఆయన త్యాగం గొప్పదని అన్నారు. నేడు దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ పాసిస్ట్ మతోన్మాదం ప్రమాదకరంగా తయారైందని, దళితుల మీద, మైనార్టీల మీద, మతోన్మాద దాడులు చేసే అత్యాకాండము కొనసాగిస్తున్నారని ప్రజాస్వామ్య లౌకిక విధానాలకు,రాజ్యాంగానికి వ్యతిరేకమైనదని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ వర్గాలైన అదాని, అంబానీ కార్పొరేట్ వర్గాలకు దేశం లోని అన్ని వనరులను కట్టబెడుతూ, పేదరికం, నిరుద్యోగం అప్పులు మిగిల్చారన్నారు. దేశంలో సమ సమాజం సిద్ధించాలంటే రాయల సుభాష్ చంద్రబోస్ నమ్మిన సోషలిజం స్థాపన జరగటకు ప్రజలు ప్రజా పోరాటాలలో ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు రేసు సుభాష్ చంద్రబోస్, ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి గోనెల రమేష్, ప్రజాపంథా డివిజన్, పట్టణ నాయకులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, రంజాన్, శేషయ్య, హమాలీ శ్రీను, సరిత, పిల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలి సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యే బండారి విన్నపం

కాప్రా, మార్చి 9 (జనం సాక్షి)

ఉప్పల్ చెరువు వద్ద సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లికిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం లోని ప్రతి చెరువులో గుర్రపు డెక్క సమస్య ఉందని తెలియజేశారు అదేవిధంగా చెరువులు కబ్జాకు గురవుతున్నాయి అన్నారు. చెరువుల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి సమస్యలను పరిష్కరించాలని హెచ్ఎండీఏ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి హాయంలో ఉప్పల్ అభివృద్ధి చెందినదన్నారు.

అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేత

హుజూర్ నగర్, మార్చి 9 (జనం సాక్షి):

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టే నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు, పనిగిరి రామస్వామి గుట్ట వద్ద ఇండ్లను కేటాయించాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశామన్నారు. శనివారం ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ మాట్లాడుతూ పౌర సరఫరాల శాఖ, ఇరిగేషన్ శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి ప్రైవేట్ టీచర్లలో కనీసం 60 శాతం మందికి ఉండటానికి ఇల్లు లేవని, చాలచాలని జీతాలతో జీవితం కొనసాగిస్తున్నారని ప్రైవేట్ టీచర్ల సమస్యలను తెలియజేసి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రైవేట్ టీచర్లకు న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టేనాగరాజు యాదవ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పయ్యావుల ప్రకాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణకుమారి, నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిల్లి ఆనంద్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి విజయ్ కుమార్, కమిటీ సభ్యులు జక్కుల సైదులు, దినేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

మస్క్‌కు 'టెస్లా' దెబ్బ

2 నెలల్లో రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరి

న్యూఢిల్లీ(జనంసాక్షి): టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఏడాదిలో తొలి రెండు నెలల కాలంలో ఆయన నికర ఆస్తి భారీగా క్షీణించింది. మస్క్ సంపదలో ఇప్పటివరకు 40 బిలియన్ డాలర్లకు (అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.3లక్షల కోట్లకు పైమాటే) పైగా ఆవిరైనట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. దీంతో ప్రపంచ కుబేరుల జాబితాలో ఆయన మూడో స్థానానికి పడిపోయారు. బ్లూమ్‌బర్గ్ సూచీ ప్రకారం ప్రస్తుతం మస్క్ నికర సంపద 189 బిలియన్ డాలర్లుగా ఉంది. 201 బిలియన్ డాలర్ల ఆస్తులతో ఫ్రాన్స్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ ప్రపంచ కుబేరుడిగా అగ్రస్థానంలో ఉండగా.. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ 198 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నారు. మస్క్ తర్వాత 182 బిలియన్ డాలర్లతో మెటా అధినేత జుకర్‌బర్గ్ నాలుగో స్థానంలో ఉన్నారు. ఈ ఏడాది జుకర్ సంపద విలువ

ఏకంగా 53శాతం పెరగడం విశేషం. మస్క్‌కు ప్రధాన ఆదాయం టెస్లా షేర్ల వల్లే వస్తోంది. అయితే, గత కొంతకాలంగా ఈ షేర్లు భారీగా కుదేలవుతున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకు టెస్లా షేర్లు 29శాతం కుంగాయి. 2021 నాటి గరిష్ఠ స్థాయితో పోలిస్తే షేరు విలువ 50 శాతానికి పైగా తగ్గింది. చైనాలో ఈ కంపెనీ విక్రయాలు ఆశించిన మేర జరగడం లేదు. అటు బెర్లిన్ సమీపంలోని ఫ్యాక్టరీపై దాడి జరగడంతో ఉత్పత్తిని నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కంపెనీ షేర్లు భారీ నష్టాలను చవిచూశాయి. మరోవైపు, గత నెలలో టెస్లా బోర్డు డైరెక్టర్లు నిర్ణయించిన 55 బిలియన్ డాలర్ల భారీ వేతన ప్యాకేజీ అందుకునేందుకు మస్క్ అనర్హుడని డెలావేర్ కోర్టు ఆదేశాలిచ్చింది. ఇది ఆయన సంపద విలువ తగ్గడానికి మరో కారణమని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక, ప్రపంచ కుబేరుల జాబితాలో భారత సంపన్నుడు ముకేశ్ అంబానీ 113 బిలియన్ డాలర్లతో 11వ స్థానంలో, గౌతమ్ అదానీ 103 బిలియన్ డాలర్లతో 13 స్థానంలో ఉన్నారు.



370 స్థానాల్లో భాజపా విజయం..

ఆర్టికల్ 370 రద్దుకు సరైన గౌరవం:పీయూష్ గోయల్

దిల్లీ: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 370 స్థానాలను కైవసం చేసుకోవడం.. జమ్మూ-కశ్మీర్‌లో 'ఆర్టికల్ 370' రద్దుకు సరైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ చరిత్రాత్మక నిర్ణయం.. దేశంలోని మిగిలిన ప్రాంతాలతో జమ్మూ-కశ్మీర్ ను ఏకీకృతం చేయడంలో సహాయపడిందని తెలిపారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈమేరకు మాట్లాడారు. ఆర్టికల్ 370 రద్దు, లోక్‌సభ ఎన్నికల్లో తన లక్ష్యానికి ముడిపెడుతూ భాజపా స్పందించడం ఇదే మొదటిసారి. ఎన్డీయే కూటమిలో ఒడిశా అధికార పార్టీ 'బీజేడీ' చేరుతుందా? అనే దానిపై స్పందిస్తూ.. ఏయే పార్టీలు తమతో జట్టుకట్టనున్నాయో రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని చెప్పారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే ప్రయాణంలో భాగం కావాలనుకునే పార్టీలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. భాజపా 370, ఎన్డీయే కూటమి 400కు పైగా సీట్లలో గెలుపును లక్ష్యంగా పెట్టుకోవడమనేది అతి విశ్వాసం, అహంకారం నుంచి వచ్చింది కాదని, పదేళ్ల తమ ప్రభుత్వ సుపరిపాలనపై ఉన్న ధీమా అని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల ఫలితాలు ప్రపంచ దేశాలనూ ఆశ్చర్యానికి గురిచేస్తాయన్నారు.

ఇదిలాఉండగా.. 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా మొత్తం 303 సీట్లు సాధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం పలువురు ఎంపీల రాజీనామా తదితర కారణాలతో ఈ సంఖ్య 290కు తగ్గింది. ఈసారి 370కుపైగా స్థానాల్లో గెలుపొందాలనే టార్గెట్‌తో ప్రచారం ముమ్మరం చేసింది. లోక్‌సభ ఎన్నికల కోసం ఇటీవల 195 మందితో తొలి జాబితాను ప్రకటించిన కమలదళం.. మొత్తం 34 మంది కేంద్ర మంత్రులను బరిలోకి దించింది.

సోనియాగాంధీ, లాలూ లక్ష్యాలివే: అమిత్ షా

పట్నా(జనంసాక్షి): కాంగ్రెస్ ఆర్జేడీ అగ్ర నాయకులు తమ కుటుంబాల ఎదుగుదల కోసమే పాటుపడ్డారని, పేదల కోసం ఏమీ చేయలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. ప్రధాని మోదీ, భాజపా మాత్రమే పేదలకు మంచి చేయగలవన్నారు. శనివారం బిహార్‌లో పర్యటించిన ఆయన భాజపా ఓబీసీ మోర్చా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. 'కాంగ్రెస్‌లోని అగ్రనాయకులు ఎప్పుడూ వారి కుటుంబం కోసమే పని చేశారు. వెనకబడిన వర్గాల పేరు చెప్పి.. లాలూ తన జీవితమంతా కుటుంబం కోసమే పాటుపడ్డారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడం సోనియాగాంధీ ఏకైక లక్ష్యం. మరోవైపు లాలూజీ లక్ష్యం తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను సీఎం చేయడం. పేదలకు మంచి చేయగలిగేది కేవలం మోదీ, భాజపా మాత్రమే. పేదల నుంచి భూమిని లాగేసుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయి. ఆ దిశగా ప్రభుత్వం ఒక కమిటీని

ఏర్పాటుచేస్తుంది. లాలూయాదవ్‌ను హెచ్చరించేందుకే ఇక్కడికి వచ్చాను. మరోసారి ఇక్కడ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతుంది. ల్యాండ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటుంది' అని అమిత్ షా అన్నారు. అలాగే సుదీర్ఘకాలం కాంగ్రెస్-ఆర్జేడీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ.. బిహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరీ ఠాకూర్‌ను గౌరవించలేదని విమర్శించారు. మోదీ ఆయనకు భారతరత్న పురస్కారం ప్రకటించి సత్కరించారని గుర్తుచేశారు.

భాజపాలోకి మాజీ కేంద్ర మంత్రి

భోపాల్(జనంసాక్షి) కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. మధ్యప్రదేశ్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి సురేశ్ పచౌరీ భాజపాలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ మాజీ ఎంపీ గజేంద్ర సింగ్ రాజ్‌ఖేడి కూడా భాజపాలో చేరారు. చేరిక అనంతరం సురేశ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "దేశానికి నా వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టా. కుల, వర్గ భేదాలు లేని సమాజాన్ని ఏర్పాటుచేయడమే లక్ష్యం. కానీ, గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆమోదయోగ్యంగా లేవు. బాల రాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకను తిరస్కరించడానికి పార్టీ ఉపయోగించిన భాష ఎంతో నిరాశపరిచింది. అసలు కేంద్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని తిరస్కరించాల్సిన అవసరం ఏంటి? కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తున్నాయి" అని విమర్శించారు. గాంధీల కుటుంబానికి సురేశ్ పచౌరీ సన్నిహితుడు. కాంగ్రెస్ హయాంలో ఆయన కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రిగా వ్యవహరించారు. నాలుగుసార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. సురేశ్ పచౌరీ భాజపాలో చేరడంపై శివరాజ్ సింగ్ చౌహాన్ హర్షం వ్యక్తంచేశారు. "కాంగ్రెస్ నాయకత్వంతో ఆ పార్టీ నేతలు విసిగిపోయారు. హస్తం పార్టీ అంతరించే దశకు చేరుకుంది. దాన్ని పూర్తిగా నాశనం చేసిన తర్వాతే రాహుల్ గాంధీ ఊపిరి పీల్చుకునేలా ఉన్నారు" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు సంజయ్ శుక్లా, విశాల్ పటేల్, అర్జున్ పాలియా, రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ మాజీ అధ్యక్షుడు అతుల్ శర్మ, భోపాల్ కాంగ్రెస్ శాఖ మాజీ అధ్యక్షుడు కైలాష్ శర్మ మరికొందరు భాజపాలో చేరనున్నట్లు తెలుస్తోంది.

నేపాల్‌లో యూపీఐ సేవలు ప్రారంభం

నేపాల్‌లో భారత్‌కు చెందిన యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలు అందుబాటులోకి వచ్చినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) తాజాగా ప్రకటించింది. నేపాల్ వ్యాపారుల వద్ద ఇకపై క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి యూపీఐ వినియోగదారులు చెల్లింపులు చేయొచ్చని తెలిపింది. గతేడాది సెప్టెంబరులో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ పేమెంట్స్ (ఎన్ఐపీఎల్), నేపాల్ అతిపెద్ద చెల్లింపు నెట్‌వర్క్ ఫోన్‌పే పేమెంట్ సర్వీస్‌ల మధ్య భాగస్వామ్యం కుదరగా, తాజాగా ఈ సేవలు ప్రారంభమయ్యాయి. మొదటి దశలో యూపీఐ ఆధారిత యాప్‌ల ద్వారా భారత వినియోగదారులు నేపాల్‌లోని వ్యాపార కేంద్రాల వద్ద యూపీఐ చెల్లింపులు చేసుకోవచ్చు. ఫోన్‌పే నెట్‌వర్క్‌పైన ఉన్న వ్యాపారులకు భారత వినియోగదారులు యూపీఐ ద్వారా చెల్లించొచ్చు. ఇరు దేశాల పౌరుల మధ్య లావాదేవీల్లో ఈ సేవలు విప్లవాత్మక మార్పులు తెస్తాయని ఎన్ఐపీఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రితేశ్ శుక్లా పేర్కొన్నారు. తాజా నిర్ణయంతో రెండు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని, డిజిటల్ చెల్లింపుల్లో మార్పునకు కట్టుబడి ఉన్నామని అన్నారు. భారత్, నేపాల్ మధ్య ఆర్థిక సంబంధాలు, వాణిజ్య, పర్యాటకం గణనీయంగా మెరుగుపడటానికి యూపీఐ సేవలు ఉపకరిస్తాయని ఫోన్‌పే చీఫ్ ఎగ్జిక్యూటివ్ దివాస్ కుమార్ వెల్లడించారు.

ఫేమ్-2 పథకం పొడిగింపుపై కేంద్రం వ్యాఖ్యలు

దేశంలో విద్యుత్తు వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించేందుకు తీసుకొచ్చిన ఫేమ్-2 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం మరో నాలుగు నెలలు పొడిగించబోతోందంటూ వచ్చిన వార్తలను కేంద్రం ఐదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ పథకం 2024 మార్చి 31తో ముగియనున్న సందర్భంగా మరో నాలుగు నెలల పాటు గడువును పొడిగిస్తారని, ఇందుకోసం అదనంగా రూ.500 కోట్లు కేటాయిస్తారని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పందిస్తూ ఈ పథకాన్ని పొడిగించే ప్రతిపాదనలేవీ లేవని తేల్చి చెప్పింది. కేంద్రం ఫేమ్ పేరిట ఇప్పటికే రెండు దఫాల్లో విద్యుత్తు వాహన కొనుగోళ్లకు రాయితీ ఇచ్చింది. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ టూవీలర్లు, త్రీవీలర్లు, ఫోర్ వీలర్లకు రాయితీ వర్తిస్తుంది.

2జీ, 3జీ, 4జీ, 5జీ.. లలో మతలబు?

న్యూఢిల్లీ(జనంసాక్షి): సాంకేతిక విప్లవంలో భారత్ మరికొద్ది రోజుల్లో కీలక ముందడుగు వేయబోతోంది. టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టే 5జీ టెక్నాలజీలోకి ఇప్పటికే అడుగుపెట్టింది. దీనికి సంబంధించిన ఇతర సేవలందించేలా స్పెక్ట్రమ్ వేలం ప్రక్రియ మే 20న ప్రారంభం కాబోతోంది. ఈ ప్రక్రియ పూర్తయిన కొన్ని నెలల్లోనే దేశంలో అత్యంత వేగవంతమైన టెలికాం సేవలు అందుబాటులోకి రానున్నాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో సాంకేతికంగా దేశంలో మరిన్ని విప్లవాత్మక మార్పులు సంభవించబోతున్నాయి. ఈ నేపథ్యంలో అసలు 2జీ, 3జీ, 4జీ, 5జీ సాంకేతికల్లో తేడాలెందుకో ఈ కథనంలో తెలుసుకుందాం. మొదట్లో సెల్‌ఫోన్ బరువు కేజీ ఉండేది. తర్వాత కీ ప్యాడ్ ఫోన్ వచ్చింది. తర్వాత మడత పెట్టే ఫోన్లూ వచ్చాయి. ఆ తర్వాతి కాలంలో ఫోన్లు స్మార్ట్‌గా మారిపోయాయి. ఒకప్పుడు ఫోన్లు కేవలం కాల్స్ మాట్లాడడానికి మాత్రమే.. కానీ ఇప్పటి స్మార్ట్‌ఫోన్లతో దాదాపు అన్ని రకాల పనులూ చక్కబెట్టేయొచ్చు. అలాగే టెలికాం కమ్యూనికేషన్ రంగంలోనూ ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటూ వస్తున్నాయి. అలా తొలి తరం నెట్‌వర్క్‌ను 1జీ అనే వారు. ఇక్కడ ఉ అంటే జనరేషన్ అని అర్థం. ఈ నెట్‌వర్క్‌లో కేవలం ఫోన్లు మాట్లాడడానికి మాత్రమే పరిమితం. ఆ తర్వాత తరాన్ని బట్టి ఇంటర్నెట్ అందించే వేగంలో మార్పులు వచ్చాయి. ప్రస్తుతం 4జీ, 5జీ విస్తృత వినియోగంలో ఉన్నాయి. 1970ల్లో జపాన్‌లో తొలి తరం మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చింది. ఈ తరంలో కేవలం ఫోన్లు చేసుకోవడానికి మాత్రమే అవకాశం ఉండేది. సౌండ్ క్వాలిటీ కూడా అంతంత మాత్రమే. టెలికాం రంగంలో చెప్పుకోదగ్గ మార్పు ఉన్న నెట్‌వర్క్ 2జీ.



1991లో ఈ సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. తొలిసారి ఎస్సెమ్మెస్, ఎంఎంఎస్ అనేవి ఇక్కడి నుంచే ప్రారంభమయ్యాయి. డేటా వేగం గరిష్ఠంగా 50 కేబీపీఎస్ మాత్రమే. 2001లో ఈ సాంకేతికత పరిచయం అయ్యింది. మనం ఇప్పుడు వాడుతున్న చాలా సదుపాయాలు ఈ సాంకేతిక నుంచి మొదలైనవే. వేగవంతమైన మొబైల్ ఇంటర్నెట్, వీడియో కాలింగ్, వెబ్ బ్రౌజింగ్ వంటి సదుపాయాలు ఇక్కడి నుంచి ప్రారంభమయ్యాయి .దేశంలో చాలా వరకు వాడుకలో ఉన్న నెట్‌వర్క్ ఇదే. వేగవంతమైన డేటా, వీడియో స్ట్రీమింగ్, వీడియో కాలింగ్ వంటి సదుపాయాలు ఈ నెట్ వర్క్ సొంతం. ముఖ్యంగా జియో రాకతో చాలా వరకు 2జీ, 3జీ దాదాపు కనుమరుగైనప్పటికీ.. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఇప్పటికీ ఈ నెట్‌వర్క్ వాడుతున్నారు. ఇప్పటికే ఈ టెక్నాలజీ కొన్ని ప్రాంతాల్లో వాడుతున్నా పూర్తిస్థాయిలో ఇంకా దాన్ని వినియోగించట్లేదు. 4జీ కంటే కొన్ని రెట్ల వేగంతో ఇంటర్నెట్ పనిచేస్తుంది. 4జీలో ఒక సినిమా డౌన్‌లోడ్ కావాలంటే కొన్ని నిమిషాలు పడితే.. ఇందులో రెప్పపాటులోనే అల్ట్రా హెచ్‌డీ సినిమాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ సాంకేతికత అందుబాటులోకి వస్తే వీఆర్, ఏఆర్ సాంకేతికతలో వేగం పెరగనుంది. భద్రతతో కూడిన రవాణా వ్యవస్థ, రిమోట్ ప్రాంతాలకు ఆరోగ్యసేవలు, వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం, సరకు రవాణాలో డిజిటల్ సేవలు వంటి ఎన్నో అంశాల్లో 5జీ కీలకం కానుంది. రిమోట్ ఆధారిత సేవలు అందుబాటులోకి రానున్నాయి.

మహిళా ఉద్యోగులకు జొమాటో కొత్త యూనిఫాం

సర్వత్రా ప్రశంసలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వినూత్నంగా జరిపింది. తన సంస్థలో పనిచేసే డెలివరీ విమెన్‌కు కొత్త యూనిఫాం అందించింది. ఎరుపు రంగు కుర్తాలు అందిస్తూ.. ఇకపై యూనిఫాంలో భాగంగా కచ్చితంగా టీ-షర్ట్ ధరించాలనే నియమం లేదని తెలిపింది. సౌకర్యంగా ఉంటేనే టీ-షర్ట్ లేకపోతే కుర్తాను ఎంచుకోవచ్చని వెల్లడించింది."జొమాటో టీ-షర్ట్‌లు ధరించడంపై చాలామంది మహిళా డెలివరీ ఉద్యోగులు అసౌకర్యాన్ని వ్యక్తంచేశారు. మహిళా ఉద్యోగుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా టీ-షర్ట్ మాత్రమే కాకుండా కుర్తాలను ఎంచుకొనే సదుపాయం కల్పించాం" అని జొమాటో తన లింక్డిన్ పోస్ట్‌లో

తెలిపింది. జొమాటో అందించిన కొత్త యూనిఫాంపై మహిళా ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. కంపెనీ కొత్త ఆలోచనకు కృతజ్ఞత తెలిపారు. కుర్తాలను ధరించి అందంగా ముస్తాబై జొమాటో నిర్వహించిన ఫొటోషూట్‌లో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోను సంస్థ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. దీనికి సంబంధించిన వీడియోను సంస్థ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది."ఈ రోజు నుంచి జొమాటో మహిళా ఉద్యోగులు కుర్తానూ ధరించొచ్చు" అంటూ క్యాప్షన్ జోడించింది. జొమాటో పంచుకున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. తక్కువ సమయంలోనే మిలియన్ల మంది దీన్ని వీక్షించారు. వీడియోపై నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. జొమాటో తన ఉద్యోగుల కోసం తీసుకున్న ఆలోచనాత్మక చర్యను పలువురు కొనియాడుతున్నారు.

జాతీయం అంతర్జాతీయం
జనంసాక్షి

ఇకపై వారానికి 5 రోజులే పని!

బ్యాంక్ ఉద్యోగులకు శుభవార్త..

ఉద్యోగులకు శుభవార్త. త్వరలో బ్యాంకుల్లో వారానికి ఐదురోజు పనిదినాలు ప్రారంభం కానున్నాయి. కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత కొత్త పనిదినాలు అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతం, బ్యాంకులు నెలలో మొదటి, మూడవ శనివారాలు పని చేస్తాయి. రెండవ, నాల్గవ శనివారాలు సెలవు దినాలు. అయితే కేంద్రం నోటిఫికేషన్ విడుదలతో బ్యాంక్ ఉద్యోగులు త్వరలో వారానికి ఐదురోజుల మాత్రమే పనిచేసే వెసలు బాటు కలగనుంది. అంటే సోమవారం నుండి శుక్రవారం వరకు బ్యాంకులు పనిచేయగా.. శని, ఆదివారాల్లో బ్యాంకులు మూతపడనున్నాయి. ఈ తరుణంలో ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ ఓ పత్రికా ప్రకటనలో ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ మధ్య చర్చలు విజయవంతంగా ముగిశాయని, జాయింట్ నోట్‌పై సంతకం చేయడంతో చర్చలు సఫలమైనట్లు పేర్కొంది. ప్రభుత్వ నోటిఫికేషన్ పెండింగ్‌లో ఉంది. ప్రభుత్వం నోటిఫికేషన్ తర్వాత సవరించిన పని గంటలు అమలులోకి రానున్నాయి. ఐదురోజుల పనిదినాల్లో అమల్లోకి వచ్చిన వెంటనే బ్యాంక్ పనివేళలు ఎలా ఉండనున్నాయనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంటుంది. పలు నివేదికల ప్రకారం ఉద్యోగులు ఉదయం 9:45 బ్యాంక్ కార్యకలాపాలు ప్రారంభమై సాయంత్రం 5:30 వరకు కొనసాగనున్నాయి. తద్వారా బ్యాంక్ ఉద్యోగులు రోజుకు 40 నిమిషాలు అదనంగా పనిచేయనున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
10 మార్చి 2023

భూ నిర్వాసితులకు అన్యాయం జరుగకుండా చూడండి

- భూసేకరణ పనులు స్పీడప్ చేయండి
- నష్టపరిహారం త్వరగా అందేలా
- అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- నేషనల్ హైవే రోడ్డు పనులపై సమీక్ష

కరీంనగర్ బ్యూరో, మార్చి 09 (జనంసాక్షి) :
నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు అన్యాయం జరుగకుండా చూడాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కరీంనగర్ – జగిత్యాల నేషనల్ హైవే రోడ్డు పనులపై ఆ శాఖ అధికారులు, ఆర్డీవో కె.మహేశ్వర్ తో వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్ రోడ్డు పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ గ్రామాల నుంచి రోడ్డు పనులు సాగుతాయని భూ సేకరణ ఎలా సాగుతున్నదని పరిహార అంశం ఎక్కడ వరకు వచ్చిందని వంతెనల నిర్మాణం, తదితర విషయాలను వారు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ... కరీంనగర్ – జగిత్యాల నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా 13 గ్రామాల్లో భూమిని సేకరిస్తున్నామని తెలిపారు. ఆయా గ్రామాల్లో భూసేకరణ దాదాపు పూర్తి కావస్తున్నదని తెలిపారు. నిర్వాసితులకు పరిహారం అందించేందుకు అధికారులు భూసర్వే పనులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నిర్వాసితులు కోల్పోతున్న వ్యవసాయ భూములు, ఇండ్లు బావులు, చెట్లు, పైపులైన్లు, షెడ్లు అన్నింటి వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఏ ఒక్క వివరాలు మిస్ కాకుండా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు. నిర్వాసితులకు అన్యాయం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. వారు రోడ్డు నిర్మాణం కోసం భూములను త్యాగం చేస్తున్నారని మానవతా దృక్పథంతో న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. పరిహారం త్వరగా అందించేందుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పరిహారం అందించే ప్రక్రియ మే నెలలో పూర్తి చేయాలని సూచించారు. సిబ్బంది కొరత ఉంటే వేరే చోట నుంచి తెప్పించుకొని పనులు స్పీడప్ చేయాలని కరీంనగర్ – జగిత్యాల నేషనల్ హైవే రోడ్డు పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఎక్కడ ఏ ఇబ్బంది లేకుండా పనులు పూర్తయ్యేలా చూడాలని వారు పేర్కొన్నారు. కరీంనగర్ – వరంగల్ నేషనల్ హైవే రోడ్డు పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష జరిపారు. పనులు వేగవంతంగా చేపట్టాలని సూచించారు. చొప్పదండి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల విషయంపై ఎమ్మెల్యే కలెక్టర్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే రోడ్స్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి, మేనేజర్ నవకాంత్, ఆర్డీవో కె. మహేశ్వర్, భూ సేకరణ విభాగం సూపరిండెంట్ శ్రీవాణి, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి జీర్ణించుకోలేకపోతున్న కామారెడ్డి ఎమ్మెల్యే

- కైలాస్ శ్రీనివాసరావు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 09 (జనం సాక్షి) : అభివృద్ధిని చూసి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట వెంకటరమణారెడ్డి జీర్ణంకోలేకపోతున్నాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస రావు అన్నారు. కామారెడ్డి జిల్లా కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించిన డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు ఏడు మండలాల అధ్యక్షులు మాట్లాడారు. ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కామారెడ్డికి పట్టిన శని అన్నారు. గెలిచిన 100 రోజుల్లోనే 150 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేశారని ఎద్దేవా చేశారు. ఈరోజు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ప్రత్యేక నిధులు తీసుకువస్తుంటే జీర్ణించుకోకుండా అవాకులు చావకులు పేలుతున్నాడని ఆరోపించారు. రమణారెడ్డి అభివృద్ధి చేయడం చేతకాకపోతే ఇంటికాడ కూర్చో కానీ ఏదో ప్రోటోకాల్ అని దాన్ని అడ్డం పెట్టుకొని అభివృద్ధిని అడ్డుకుంటే మాత్రం వదిలేది లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలందరూ మీ ఇంటి ముందు వచ్చి కూర్చునే సమయం ఆసన్నమైందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దాక నిన్ను వదిలిపెట్టం అన్నారు. ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో చేతగాని సవాలు విసిరావని, మాట మీద నిలబడే వ్యక్తివి అయితే రాజీనామా చేస్తా అన్నావ్ రాజీనామా చేసి డిపాజిట్ తెచ్చుకో చాలు కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించుకోకపోతే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు.

ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టింది

- మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 09 (జనం సాక్షి) : ప్రభుత్వం విద్యా వైద్యం వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రభుత్వ ఆసుపత్రి లో శనివారం మెడికల్, సర్జికల్, పోస్ట్ ఆపరేటివ్, డయాలసిస్ వార్డుల ప్రారంబించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యం వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు సాగుతుందన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకంకు 10 లక్షల వరకు పెంచామన్నారు. కామారెడ్డి లో అదనంగా వంద పడకలను ప్రారంభించామన్నారు. ఈమధ్య డయాలసిస్ రోగుల సంఖ్య పెరగడం చాలా బాధాకరం వారు పడుతున్నా ఇబ్బందులను చూసి కామారెడ్డి లో అదనంగా ఇంకో ఐదు డయాలసిస్ బెడ్లను ఈరోజు ప్రారంభించామన్నారు. త్వరలో కామారెడ్డి ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేస్తామ న్నారు. కామారెడ్డిలో మెడికల్ కాలేజ్ నిర్మాణం పనులు కూడా వేగంగా పూర్తి చేస్తామన్నారు.
రాష్ట్రంలోనే ఉత్తమ ప్రభుత్వ ఆసుపత్రిగా కామారెడ్డి ఆసుపత్రి తీర్చిదిద్దాలని ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజలకు నమ్మకమైన ప్రభుత్వమని,ఎన్నికల్లో చెప్పిన విధంగా దాదాపు నాలుగు పథకాలు అమలు చేసామన్నారు. త్వరలో వైద్యశాఖ మంత్రిని కామారెడ్డికి తీసుకువచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలన్నీ తీరుస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కాలేశ్వరం ప్యాకేజ్ 20,.21 పనుల కోసం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి నిధులు కేటాయించాలని కోరానన్నారు. త్వరలో నీటిపారుదల శాఖ మంత్రి ఇక్కడ పర్యటించిన అనంతరం సాధ్యమైనంత తొందరలో ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు.

సల్లగా సూడు రాజన్న..
మల్లేటికత్తం రాజన్న

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 9 (జనంసాక్షి) :
మహాశివరాత్రి జాతరకు వచ్చిన భక్తులు శనివారం తమ స్వగ్రామాలకు తిరుగు పయనమవుతున్నారు. నిజమాబాద్,ఆర్మూర్,కోరుట్ల,మెటుపల్లి, ఆదిలాబాద్, నిర్మల్ తదితర ప్రాంతాల నుండి గురు, శుక్రవారం వరకు వేములవాడ కు చేరుకున్న భక్తులు స్వామివారిని దర్శించుకుని మహాశివరాత్రి రోజు జాగరణ చేసి శనివారం జాగరణ ఒక్కపొద్దు విడిచారు. శనివారం మరోమారు రాజన్నను దర్శించుకుని,ముల్లె మూటలతో తిరుగు పయనమయ్యారు.
సల్లగా చూడు రాజన్న ...పిల్ల పాపాలతో మాల్లేటికత్తమన్న అంటూ ప్రయణమయ్యారు. ఆర్టీసీ అధికారులు భక్తుల రవాణా కొసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ప్రధాన బస్తాండు, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బస్టాండ్ లో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో పోలీసులు బందోబస్తుతో పాటు ఆర్టీసీ అధికారులు ప్రయాణికులు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతున్నారు.

బీసీ రాజకీయ పోరాట సమితి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా శ్రీనివాస్

హుజూరాబాద్, మార్చి 9 (జనంసాక్షి) :
బీసీ రాజకీయ పోరాట సమితి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన చిలుకమారి శ్రీనివాస్ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ప్రకటిస్తూ శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... బీసీల రాజకీయ అధికారం కోసం, బీసీ నాయకత్వాన్ని బలపర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. బీసీలకు రాజకీయంగా తగిన వాటా సాధించాల్సిన అవసరం ఉందని, బీసీలను చైతన్యపరిచి రాజకీయ వాటా సాధించుకునే దిశగా ముందుకు సాగుతామని శ్రీనివాస్ తెలిపారు. తనపై నమ్మకంతో అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్కు, బీసీ రాజకీయ పోరాట సమితి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవంత్. మ హేష్, అజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఛత్రపతి శివాజీ యువసేన మహా శివ రాత్రి వేడుకలు

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో అంగడి బజార్ సెంటర్లో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన మహా శివరాత్రి జాగరణ ఉత్సవాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కమాన్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో నుండి మాత్రమే కాకుండా గోదావరి ఖని, పెద్దపల్లి నుండి పాఠశాలల విద్యార్థుల నృత్యాలు, గీతాలతో పాటు ఆర్కెస్ట్రా బృందం పాడిన పాటలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జాగరణ ఉత్సవమే కాకుండా, దేవి నవరాత్రులు, సేవా కార్యక్రమాలు, రక్తదానం, వంటి సామజిక సేవా కార్యక్రమలను గత 10 సంవత్సరాలనుండి నిర్వహిస్తున్న కమాన్ పూర్ ఛత్రపతి శివాజీ యువసేన ఆదర్శమ్ గా నిలుస్తుందని వక్తలు కొనియాడారు. ఈ జాగరణ ఉత్సవాలను శుక్రవారం రాత్రి 8నుండి శనివారం తెల్లవార్లూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమన్ పూర్ ఎస్ ఐ చంద్ర శేఖర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణ రెడ్డి, సదశయ ఫౌండేషన్ లింగ మూర్తి, ప్రముఖ డాక్టర్ విజయకుమార్, సింగిల్ విండో చైర్మన్ ఇనుగంటి భాస్కరరావు, మాజీ సర్పంచ్ నీలం సరితా శ్రీనివాస్, ఉప సర్పంచ్ బొజ్జ రాజా సాగర్, పిఏసిఎస్ మాజీ ఛైర్మెన్, బి ఆర్ఎస్ మండల్ అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాచగిరి రాము, బిజె పి మండల్ అధ్యక్షుడు జంగపెల్లి అజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగు సత్యం, బొంపెల్లి రాజయ్య, టిఆర్ఎస్ నాయకులు గడప కృష్ణ మూర్తి, అనవేనా లక్ష్మి రాజాం, నీలా రాజయ్య, బిఎన్ చారి, బీసీ సంఘం నల్లవెల్లి శంకర్, బిజేపీ నాయకులు మట్ట శంకర్, అరుణ్, ఛత్రపతి శివాజీ వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్, అధ్యక్షుడు సతీష్, ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,నాయకులు రవి, శేఖర్, శ్యామ్ లాల్, అనిల్, చైతన్య, పార్వతలు, కుమార్, సంతోష, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ కోసం..

- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య తోపులాట!
- చెక్కుల పంపిణీ కార్యక్రమం రసభాస

జగిత్యాల మార్చి 9 (జనంసాక్షి ప్రతినిధి) :
జగిత్యాల పట్టణ తహసిల్దార్ కార్యాలయంలో శనివారం జగిత్యాల పట్టణానికి చెందిన 203 మంది ఆడబిడ్డలకు మంజూరైన 2 కోట్ల రూపాయల కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులలు కాగా, జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 100 మంది ఆడబిడ్డలకు మంజూరైన 1 కోటి రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ అధికారిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ,స్థానిక ఎమ్మేల్యే దా సంజయ్ కుమార్ ,జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి వేదిక పైన ఉన్నారు. వంద మంది లబ్ది దారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కల్యాణలక్ష్మి చెక్‌లు అందజేతలో తీవ్ర జాప్యం జరిగదని. పెళ్ళై పిల్లలు పుట్టిన తర్వాత కూడ లబ్ధిదారులకు చెక్కులు అందేది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెళ్లిలోనే తులం బంగారం పెడతున్నమని అన్నారు. దీంతో ఒక్కసారి వివాదం తేలేతింది. దీంతో ఫ్లెక్సీలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో మాత్రమే పెట్టారు. ఎమ్మెల్యే ఫోటో ఎందుకు పెట్టలేదని బిఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగడంతో విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ వారిస్తూ ఇందులో ఎవరి ఫోటో లేనప్పుడు ఎమ్మెల్యే ఫోటో ఎందుకు అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా నేతల మధ్య మాటలు తూటలు పేలాయి. పోలీస్‌లు రంగా ప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతిపచేశారు. లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సంగేపు మహేష్, ఎంపీపీ మంగలారాపు మహేష్, పాక్స్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి,సందీప్ రావు, పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, బాల ముకుందం, మాజీ ఏఏంసి ఛైర్మెన్ దామోదర్ రావు, కౌన్సిలర్‌లు, ఎంపీటీసీలు, ఎమ్మార్వోలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

జీతాలకే పైసల్లేవ్

- 6 గ్యారంటీలను ఎట్లా అమలు చేస్తారు? అందరికి పథకాలంటూ కొందరికే పరిమితం చేస్తున్న కాంగ్రెస్
- పంట నష్ట పోయిన రైతులను నిండా ముంచిన కేసీఆర్, పరిహారమిస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన కేసీఆర్
- సాగునీటిని విడుదల చేయకపోవడంవల్ల పంటలు ఎండిపోతున్నాయ్, తక్షణమే సాగునీటిని విడుదల చేయండి
- చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర ప్రజాహిత యాత్రలో బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, మార్చి 09 (జనం సాక్షి) :
రాష్ట్ర ప్రభుత్వం జీతాలివ్వడానికే పైసల్లేవని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను ఎట్లా అమలు చేస్తారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. 6 గ్యారంటీలను అందరికీ అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ కొందరికే పరిమితం చేస్తోందని మండిపడ్డారు. ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా రేషన్ కార్డు ప్రాతిపదికగా 6 గ్యారంటీలను అమలు చేయడం విడ్డూరమని విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి ప్రధాని అభ్యర్థి ఎవరో చెప్పలేని దుస్థితి నెలకొందన్నారు. చొప్పదండి సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సాగు నీటిని విడుదల చేయకపోవడంతో చాలా చర్లో రైతులు పండించిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే ప్రభుత్వం సాగునీటిని విడుదల చేయాలని, లేనిపక్షంలో ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజాహిత యాత్రలో భాగంగా చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండల కేంద్రంలో హాజరైన ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ కుమార్ ప్రసంగించారు. రాముడి గుడి కడతారని ఎప్పుడైనా అనుకున్నారా? రాముడి గుడి గురించి మీ తరతరాలు చెప్పుకుంటారు.
మండల కేంద్రంలో వెంకటేశ్వర స్వామి గుడికి నా తరుపున 5 లక్షలు ఇస్త, అయోధ్యలో గుడి కట్టినం, గంగాధర లా కూడా తప్పక కట్టిస్తా అన్నారు. నరేంద్ర మోడీ 10 లక్షలు ఉద్యోగాలు ఇచ్చారు. గత పదేళ్ళలో కేసిఆర్ ఒక్క ఉద్యోగమైనా ఇచ్చిండా? మీ పిల్లల ఉద్యోగాల కోసం కొట్లాడితే అర్ధరాత్రి పోలీసులతో గోరగోర గుంజుక పోయిండని మీ కోసం ఇంత కొట్లాడితే మీరు ఓటు తీసుకపోయి కాంగ్రెస్ కి వేసారని
రేషన్, వ్యాక్సిన్ ఎవరు ఇచ్చారు అంటే మోదీ అంటారు? మీరు ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు.
చొప్పదండి ఉపాధి హామీ పనుల కోసం 167 కోట్ల 42 లక్షలు, రోడ్ల మెటీరియల్ కోసం 72 కోట్ల 91 లక్షలు, చెట్ల పెంపకం కోసం 88 కోట్ల 52 లక్షలు కేంద్రం నిధులు ఇచ్చిందని ఒక్క గంగాధర మండలంలో ఉపాధి హామీ పనుల కోసం 29 కోట్ల 87 లక్షలు, రోడ్ల మెటీరియల్ కోసం
11 కోట్ల 6 లక్షలు, చెట్ల పెంపకం కోసం 19 కోట్ల 29 లక్షలు కేంద్రం ఇచ్చిందన్నారు. మీరు ఎంపిగా గెలిపిస్తే 150 రోజుల పాటు 1600 కి.మి. పాదయాత్ర చేసి మీ కోసం కేసిఆర్ తో కొట్లాడానని
కేసిఆర్ పదేళ్ల లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. 6 గ్యారంటీ లు 100 రోజుల్లో అని కాంగ్రెస్ చెప్పే హామీలు అమలు చేయకపాయే, రేపో, ఎల్లుండో ఎన్నికల కోడ్ వస్తుందని అది బూచిగా చూపి మళ్ళీ ఎగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. గ్యాస్ కనెక్షన్ మహిళల పేరు మీద ఉంటేనే హామీలు అమలు అంటూ కాంగ్రెస్ కొత్త డ్రామా, పార్లమెంట్ ఎన్నికల్లో గెలవకపోతే కేసిఆర్ కుటుంబం అమెరికా జంప్ అని ఢిల్లీలో ఉన్న మోదీ ప్రభుత్వానికి ఓటేస్తేనే గ్రామాలకు నిధులు వస్తాయన్నారు. వచ్చేవి ఢిల్లీ ఎన్నికలు, చాయ్ అమ్ముకునే వ్యక్తి మోదీ , పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. దయచేసి ఆలోచించి పువ్వు గుర్తుకి ఓటేయండి అని రైతులకు సబ్సిడీల ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎకరానికి 15 వేల వరకు సహాయం చేస్తుందని మోదీకి ఓటేయకపోతే రైతులపై 15 వేల భారం పడుతుందన్నారు. కాంగ్రెస్ కి ఓటేస్తే పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి నిధులు తీసుకొస్తారా? కాంగ్రెస్ కి ప్రధాని అభ్యర్థి లేడని ప్రధాని అభ్యర్థి లేని పార్టీకి ఓటు ఎందుకు వేయాలి? మహిళల దినోత్సవ సందర్భంగా మోదీ గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయలు తగ్గించాడని మీరు నాకు ఓటేస్తే నేను వెళ్లి మోదీకి ఓటేస్తా అని దేశం కోసం, ధర్మం కోసం, పేదల కోసం పనిచేసే వ్యక్తిని అని ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు.

హైదరాబాద్ ఐఐటికి 60కోట్లు మంజూరు

హైదరాబాద్, మార్చి 09 (జనం సాక్షి) :
అత్యాధునిక మైక్రోస్కోపీ పద్ధతులను ఉపయోగించి, వినూత్న పరిశోధనలు చేయడానికి సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్(ఐఐటీహెచ్)కు రూ.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అధునాతన అనలిటికల్ టెక్నికల్ హెల్ప్ ఇనిస్టిట్యూట్స్ (సాతి) పథకం ద్వారా కేంద్ర డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్టీ) ఈ నిధులను విడుదల చేసింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన సాతీ కార్యక్రమంలో ఐఐటీ–హెచ్ పరిశోధనలను అభినందిస్తూ డైరెక్టర్ బీఎస్ మూర్తికి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ షీల్డ్‌ను బహూకరించారు. అనంతరం ఐఐటీ–హెచ్ పరిశోధనల కోసం నిధులను ప్రకటించారు.

కరీంనగర్‌లో నీటి ఎద్దడి ఉందని అపోహ సృష్టించే ప్రయత్నం చేయవద్దు

- తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేవు
- శ్రీరాంసాగర్ నుండి 3 టిఎంసిల నీళ్ళు మిడ్ మానేరుకు వచ్చాయి
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ బ్యూరో, మార్చి 09 (జనం సాక్షి) :
కరీంనగర్ లో నీటి ఎద్దడి ఉందని ఒక అపోహ సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాభావం వల్ల నీటిని పొదుపుగా వాడుకోవాలని చెబితే దానిని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వేసవి కాలం దృష్ట్యా తాగు , సాగు నీటికి నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి రైతుల పంటలకు కూడా ఇబ్బందులు లేకుండా నీరు అధించాలని ఇప్పటికే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం సానుకూలంగా స్పందించారని తెలిపారు. తాగు నీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు లేవని ఇప్పటికే శ్రీరాం సాగర్ నుండి 3 టిఎంసి ల నీళ్ళు మిడ్ మానేరుకు చేరుకున్నాయని ప్రస్తుతం మిడ్ మనేరు లో 12 టిఎంసి ల వాటర్ ఉన్నాయని పేర్కొన్నారు.. ఎల్ఎండి లో ప్రస్తుతం 7.5 టిఎంసి ల వాటర్ ఉన్నాయని మిడ్ మానేరు నుండి ప్రస్తుతం సాగు నీరు కోసం నీటిని విడుదల చేస్తున్నామని ఏప్రిల్ 11 నుండి మిడ్ మానేరు నుండి ఎల్ఎండి కి తాగు నీటి కోసం 2 టిఎంసి ల నీటి విడుదల ఉంటుందని అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి వివరించారు. ఇప్పటికీ కరీంనగర్ ఎల్ఎండి , మిడ్ మానేరు నుండి గ్రామాలకు అందే తాగు నీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు లేవని ప్రస్తుతం మిడ్ మానేరు, ఎల్ఎండి లలో ఉన్న నీరు భవిష్యత్ తాగు నీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు ఉండవ న్నారు. ఇప్పుడున్న నీరు జూలై 30 వరకు తాగు నీటికి లక్ష్యంగా పెట్టుకున్నామని ఇప్పటికే ప్రాజెక్టులకు సంబంధించిన ఇరిగేషన్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.
3 నెలల్లోనే మేమేదో నీటిని మొత్తం తోడేసినట్టు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని నీటి ఎద్దడి అపోహ సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి తెలిపారు. కరీంనగర్ ప్రజలకు ఎక్కడ నీటి కొరత రాకుండా చూసే బాధ్యత తమదని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా మాత్రమే కేవలం నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచిస్తున్నామన్నారు. నీటిని పోదుపుగా వాడుకోవడం పొరపాటు కాదని ఇప్పుడు నీటిని పొదుపుగా వాడుకుంటే వర్షాలు కురిసే వరకు కూడా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
కరీంనగర్ లో తాగు నీటికి ఇబ్బందులు ఉండకుండా చూడాలని పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియ తోపాటు ఇరిగేషన్ అధికారులకు , మున్సిపాలిటీ అధికారులకు, నీటి పంపింగ్ విషయంలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి కి రావాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు.

ఘన విజయం

ధర్మశాలలో ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో టీమిండియా బంపర్ విక్టరీ

- వందో టెస్టులో 5 వికెట్లు పడగొట్టిన అశ్విన్
- ఐదు టెస్టుల సిరీస్‌ను 4-1 తేడాతో కైవసం చేసుకున్న రోహిత్ సేన
- టెస్టు క్రికెట్ వైపు ఆటగాళ్లను ఆకర్షించేందుకు బీసీసీఐ కొత్త పథకం
- ఓ సీజన్ లో ఆడే టెస్టుల సంఖ్య ఆధారంగా ప్రోత్సాహక నగదు
- ప్రకటన చేసిన జై షా

రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్‌ల సెంచరీల తర్వాత, రవిచంద్రన్ అశ్విన్ అద్భుత బౌలింగ్‌తో భారత్ ఐదో టెస్టులో ఇంగ్లండ్‌ను ఓడించింది. ధర్మశాలలోని హెచ్‌పీసీఏ స్టేడియంలో జరిగిన ఐదో, చివరి టెస్టు మ్యాచ్‌లో మూడో రోజైన శనివారం ఇంగ్లండ్‌ను భారత్ ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓడించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను భారత్ 195 పరుగులకు ఆలౌట్ చేసింది. దీంతో ఈ సిరీస్‌ను భారత్ 4-1తో కైవసం చేసుకుంది. మూడు రోజుల్లో ముగిసిన ఈ సిరీస్‌లో ధర్మశాల టెస్టు తొలి మ్యాచ్. అంతకుముందు నాలుగు మ్యాచ్‌లు నాలుగో రోజు వరకు సాగాయి. టీమ్ ఇండియా సాధించిన ఈ విజయం చాలా చారిత్రాత్మకమైనది. ఎందుకంటే టెస్ట్ క్రికెట్‌లో 112 సంవత్సరాల తర్వాత, ఒక జట్టు మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఓడి 4-1 స్కోరుతో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. ఈ మ్యాచ్ అనంతరం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత జట్టు అగ్రస్థానం దక్కించుకుంది. మొత్తం 74 పాయింట్లతో 68.52 పాయింట్ల శాతంతో తొలి స్థానంలో నిలిచింది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మూడవ ఎడిషన్ (2023-25) డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య యాషెస్ 2023తో ప్రారంభమైంది. గత రెండు ఎడిషన్ల మాదిరిగానే, ఈసారి కూడా 9 జట్లు టోర్నమెంట్‌లో పాల్గొంటాయి. చివరికి టాప్ 2 జట్లు ఫైనల్‌కు చేరుకుంటాయి.%బెజ% 2023-25లో మొత్తం 27 సిరీస్‌లు, 68 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ప్రతి జట్టు స్వదేశంలో, విదేశాల్లో 3-3 సిరీస్‌లు ఆడాలి. ఫైనల్ 2025లో లార్డ్స్‌లో జరుగుతుంది. అంతకుముందు 2021లో, ఫైనల్‌ను సౌతాంప్టన్‌లో, 2023లో ది ఓవల్‌లో నిర్వహించారు.మార్చి 9, 2024 నాటికి అప్ డేట్ వివరాల మేరకు ఇక్కడ అందించాం. ఈ రెండేళ్లలో ఆస్ట్రేలియా భారత్, వెస్టిండీస్, పాకిస్థాన్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంకలతో 6 సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఇక ఇంగ్లండ్ జట్టు ఆస్ట్రేలియా, వెస్టిండీస్, శ్రీలంక, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్‌లతో ఆరు సిరీస్‌లు ఆడనుంది. ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, శ్రీలంకలతో పాకిస్థాన్ ఆరు సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఇంగ్లండ్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాతో భారత్ తన 6 సిరీస్‌లను ఆడాల్సి ఉంది. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్‌లతో దక్షిణాఫ్రికా 6 సిరీస్‌లు ఆడాల్సి ఉంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్‌లతో శ్రీలంక 6 సిరీస్‌లు ఆడాల్సి ఉంది. న్యూజిలాండ్ తన 6 సిరీస్‌లను ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, ఇండియా, బంగ్లాదేశ్, శ్రీలంకతో ఆడాల్సి ఉంది. బంగ్లాదేశ్ న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, భారత్, వెస్టిండీస్, పాకిస్థాన్‌లతో ఆరు సిరీస్‌లు ఆడాల్సి ఉంది. భారత్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, పాకిస్థాన్‌లతో వెస్టిండీస్ 6 సిరీస్‌లు ఆడాల్సి ఉంది.

ఆ పరిస్థితి వస్తే... మరుక్షణమే రిటైరవుతా..!

సొంతగడ్డపై అదరగొట్టిన ఇంగ్లండ్‌ను దారుణంగా ఓడించి 4-1తో సిరీస్ కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో కెప్టెన్‌గా, బ్యాటర్‌గా రాణించిన రోహిత్ శర్మ పలు రికార్డులు బ్రేక్ చేశాడు. కెరీర్‌లో 12వ టెస్టు సెంచరీతో హిట్‌మ్యాన్ ధర్మశాలలో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు.

టీమిండియా ఇన్నింగ్స్ 64 పరుగుల విజయం అనంతరం రోహిత్.. కామెంటేటర్ దినేశ్ కార్తిక్‌తో మాట్లాడాడు. టెస్టు క్రికెట్ భవిష్యత్తు గురించి మాట్లాడిన భారత కెప్టెన్.. 'కొన్ని ఏండ్లుగా నేను అత్యుత్తమ క్రికెట్ ఆడుతున్నా. నా విషయానికొస్తే.. ఒకవేళ నేను స్థాయికి తగ్గట్టు ఆడడంలేదని నాకు అనిపిస్తే.. మరుక్షణమే ఆటకు వీడ్కోలు పలుకుతా' అని రోహిత్ వెల్లడించాడు. భారత జట్టుకు గొప్ప విజయాలు అందించిన రోహిత్ నిరుడు వన్డే వరల్డ్ కప్‌లో దంచాడు. ఓపెనర్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి శుభారంభాలు ఇస్తూ జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లాడు. అయితే.. కమిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా.. టీమిండియాకు షాకిచ్చి ఆరోసారి కప్పు పట్టుకెళ్లింది.

అయినా సరే.. ఈ ఏడాది టీ20 వరల్డ్ కప్‌లో జట్టును నడిపించాల్సిన బాధ్యత బీసీసీఐ అతడికి అప్పగించింది. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ఐదు ట్రోఫీలు అందించిన రోహిత్.. టీమిండియాకు మాత్రం ఒక్క ఐసీసీ ట్రోఫీ అందించలేక పోయాడు. పొట్టి ప్రపంచ కప్ రోహిత్ తర్వాత భారత జట్టు కెప్టెన్సీ నుంచి వైదొలిగే చాన్స్ ఉంది.

112 ఏళ్ల చారిత్రక రికార్డ్‌ను సమం చేసిన రోహిత్ సేన

భారత్-ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ ముగిసింది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా, మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో టీం ఇండియా వరుస విజయాలను నమోదు చేసింది. దీంతో భారత జట్టు 112 ఏళ్ల రికార్డును సమం చేసింది. ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన 5వ టెస్టు మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 4-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ ఘన విజయంతో టీమిండియా చారిత్రక రికార్డు సృష్టించడం విశేషం. ఇంతకుముందు టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలాంటి అరుదైన ఫలితాలు 3 సార్లు మాత్రమే వచ్చాయి. 1897-98, 1901-02లో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఓడిపోయి, ఆ తర్వాత రెండుసార్లు 4-1 తేడాతో సిరీస్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత 1912లో ఇంగ్లండ్ జట్టు ఇలాంటి ఘనత సాధించింది.ఇప్పుడు వరుసగా 112 ఏళ్ల తర్వాత ఇంగ్లండ్ జట్టును 4-1 తేడాతో ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది టీమిండియా. దీంతో తొలి మ్యాచ్‌లో ఓడి 4-1తో సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమ్‌ఇండియా ప్రపంచంలో మూడో జట్టుగా నిలిచింది. కీలక ఆటగాళ్ల గైర్హాజరీలో టీమ్ ఇండియా ఇలాంటి అరుదైన రికార్డును లిఖించడం ఇక్కడ ప్రస్తావించదగ్గ విషయం. విరాట్ కోహ్లి, మహ్మద్ షమీ, కేఎల్ రాహుల్ (తొలి మ్యాచ్ ఆడాడు), అజింక్యా రహానే, ఛతేశ్వర్ పుజారా వంటి స్టార్ ఆటగాళ్లు లేకుండానే భారత్ 4-1తో పటిష్టమైన ఇంగ్లండ్ జట్టును ఓడించింది. ఈ అపూర్వ విజయాన్ని నమోదు చేసిన రోహిత్ సేన.. సరికొత్త చరిత్ర సృష్టించడం విశేషం.

టెస్ట్ క్రికెట్‌లో చరిత్ర సృష్టించిన జేమ్స్ ఆండర్సన్!

ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో 700 వికెట్లు తీసిన తొలి పేసర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ధర్మశాల వేదికగా టీమిండియాతో జరుగుతున్న ఐదవ టెస్టులో జిమ్మీ ఈ ఫీట్ సాదించాడు. ఆట మూడవ రోజు ఉదయం నాల్గవ ఓవర్‌లో కుల్దీప్ యాదవ్‌ను ఔట్ చేసిన ఆండర్సన్.. 700 టెస్ట్ వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. మొత్తంగా టెస్ట్ క్రికెట్‌లో 700 వికెట్లు సాధించిన మూడో బౌలర్‌గా జిమ్మీ రికార్డుల్లో ఉన్నాడు. 41 ఏళ్ల వయసులో జేమ్స్ ఆండర్సన్ 700 వికెట్ ఘనత సాధించడం విశేషం. టెస్ట్ క్రికెట్‌లో మరే పేసర్ కూడా 700 వికెట్లు పడగొట్టలేదు. 2003లో లార్డ్స్‌లో జింబాబ్వేతో జరిగిన టెస్టుతో జిమ్మీ తన కెరీర్ ఆరంభించాడు. 21 సంవత్సరాల కెరీర్‌లో అతడు 187వ టెస్ట్ మ్యాచ్‌ను ఆడుతున్నాడు. ఏ బౌలర్ కూడా ఇన్ని టెస్టులు ఆడలేదు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ (200) మాత్రమే జిమ్మీ కంటే ఎక్కువ టెస్టులు ఆడాడు. ధర్మశాల టెస్ట్‌కు ముందు జేమ్స్ ఆండర్సన్ 698 వికెట్స్ పడగొట్టాడు. రెండవ రోజు లంచ్ తర్వాత శుభమాన్ గిల్‌ను బౌల్డ్ చేసి 699 వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. మూడోరోజు ఉదయం కుల్దీప్ యాదవ్‌ను ఔట్ చేసిన 700 టెస్ట్ వికెట్ సాధించాడు. జింబాబ్వే ఆటగాడు మార్క్ వెర్ములెన్ తొలి టెస్టు వికెట్‌గా ఉన్నాడు.

ఇన్సెంటివ్ స్కీమ్ ప్రకటించిన జైషా..

ఇంగ్లండ్‌తో ధర్మశాలలో జరిగిన ఐదో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా ఇన్నింగ్స్, 64 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఆ వెంటనే భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ జై షా కీలక నిర్ణయం తీసుకున్నారు. టెస్టు క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు బీసీసీఐ టెస్ట్ క్రికెట్ ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించిందని జైషా ప్రకటించారు. ఈ పథకం కింద భారత ఆటగాళ్లు టెస్టులు ఆడేందుకు పొందుతున్న ఫీజుల్లో భారీగా పెరుగుదల కనిపించింది. దీని కింద ఒక సీజన్‌లో 75 శాతం మ్యాచ్‌లు ఆడే ఆటగాడికి ఒక్కో మ్యాచ్‌కు రూ.45 లక్షలు ఇవ్వనున్నారు. ప్లేయింగ్-11లో లేని ఆటగాడికి రూ.22.5 లక్షలు లభిస్తాయి. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 4-1 తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. తొలి టెస్టులో భారత్ ఓడిపోయి, ఆ తర్వాత వరుసగా నాలుగు విజయాలు సొంతం చేసకుంది. భారత అగ్రశ్రేణి ఆటగాళ్లు కూడా ఈ సిరీస్‌లో లేరు. దీని తర్వాత బీసీసీఐ తీసుకున్న నిర్ణయం కచ్చితంగా ఆటగాళ్లకు ఎంతో సంతోషాన్ని కలిగించి ఉండాలి. ఈ పథకం ప్రకారం, ఒక సీజన్‌లో జట్టు మొత్తం టెస్ట్ మ్యాచ్‌లలో 75 శాతం ప్లేయింగ్-11లో చేరిన ఆటగాళ్లకు ఇవ్వనుంది. అంటే ఒక్కో మ్యాచ్‌కి మొత్తం రుసుము రూ. 45 లక్షలు అన్నమాట. అలాగే, 75 శాతం మ్యాచ్‌ల్లో జట్టులో భాగమైన ఆటగాళ్లకు ఒక్కో మ్యాచ్‌కు రూ.22.5 లక్షలు లభిస్తాయి. 50 శాతం మ్యాచ్‌ల్లో ప్లేయింగ్-11లో భాగమైన ఆటగాళ్లకు ఒక్కో మ్యాచ్‌కు మొత్తం రూ. 30 లక్షలు అందనుంది. అదే సంఖ్యలో మ్యాచ్‌ల్లో జట్టులో భాగమైన ఆటగాళ్లకు ఒక్కో మ్యాచ్‌కు రూ.15 లక్షలు లభిస్తాయి.ఒక ఆటగాడు టీమ్ ఇండియా ప్లేయింగ్-11లో తొమ్మిది మ్యాచ్‌లలో 50 శాతం అంటే 5-6 మ్యాచ్‌లలో భాగమైతే, అతను ఒక్కో మ్యాచ్‌కు రూ. 30 లక్షలు, జట్టులో ఉన్న ఆటగాడికి రూ. 15 లక్షలు అందుకుంటారు. దీని కంటే తక్కువ ఉన్న వారికి పాత రుసుములే అందుతాయి. జై షా సోషల్ మీడియా సైట్ ఎక్స్‌లో పోస్ట్ చేయడం ద్వారా ఈ సమాచారాన్ని అందించారు. ఈ పథకం 2022-23 నుంచి ప్రారంభమైందని ఆయన ప్రకటించారు.

ఇటీవల కొంతమంది ఆటగాళ్లు టెస్ట్ క్రికెట్, దేశవాళీ క్రికెట్‌ను పూర్తిగా విస్మరించి, ఐపీఎల్‌పైనే ఫోకస్ చేశారు. ఐపీఎల్‌కు సిద్ధమవుతున్నారు. దీన్ని ఎదుర్కోవడానికి బీసీసీఐ బహుశా ఈ పథకాన్ని ప్రారంభించింది. దేశవాళీ టోర్నీల మ్యాచ్ ఫీజులను పెంచాలని బీసీసీఐ పట్టుబట్టిందని, ఈ టోర్నీలను విస్మరించలేమని కొద్దిరోజుల క్రితం మీడియాలో వచ్చిన సంగతి తెలిసిందే.

ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన హీరో అజిత్.!

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరినట్లు గత రెండు రోజుల నుంచి వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఒక్కసారిగా అభిమానులు షాక్‌కు గురవుతున్నారు. తన అభిమాన హీరోకు ఏం జరిగిందో అంటూ ఆందోళన చెందుతున్నారు. అయితే తాజాగా అజిత్ హెల్త్‌పై అప్‌డేట్ వచ్చింది. అజిత్ ప్రస్తుతం చెవి నొప్పితో బాధపడుతుండగా గురువారం సర్జరీ జరిగింది. దీంతో అజిత్ శుక్రవారం సాయంత్రం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇక త్వరలోనే విదాముయార్చి సినిమా షూటింగ్ కోసం అజర్‌బైజాన్‌కు బయలు దేరనున్నట్లు సమాచారం. గతేడాది తెగింపు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అజిత్ మంచి విజయాన్ని అందుకున్నాడు.

పృథ్వీరాజ్ సుకుమారన్ 'ది గోట్ లైఫ్' ట్రైలర్

సలార్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న తాజా చిత్రం "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం). ఈ సినిమాకు అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ దర్శకత్వం వహిస్తుండగా.. అమలాపాల్, కేఆర్ గోకుల్, జిమ్మీ జీన్ లూయిస్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ రచయిత బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈ సినిమా వస్తుండగా.. మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ లభించింది.

ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. 1990లో జీవనోపాధి కోసం కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడు అక్కడ ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాడు అనేది సినిమా స్టోరీ. సర్వైవల్ అడ్వెంచర్‌గా వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం యూట్యూబ్‌లో దూసుకుపోతుంది. ఇక ఈ సినిమా పూర్తిగా ఎడారిలో తెరకెక్కిన తొలి భారతీయ సినిమాగా రికార్డు సాధించింది. ఏఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.

పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న భీమా

ప్రేక్షకుల ఆదరణ మరువలేనిదన్న గోపీచంద్

గోపీచంద్ కథానాయకుడిగా ఎ.హర్ష దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భీమా'. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో చిత్రబృందం ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. 'మంచి సినిమాను ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఇలాంటి కథకు నన్ను ఎంచుకున్నందుకు దర్శకుడికి కృతజ్ఞతలు చెప్పాలి. ఈ సినిమాలో నరేశ్ పాత్రకు మంచి ఆదరణ వచ్చింది. ఆయన స్క్రీన్‌పై కనిపిస్తున్నంతసేపు చప్పట్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇందులోని డైలాగులు,ా÷ట్లు, మ్యూజిక్ ఇలా ప్రతిదాని వెనకాల ఎంతోమంది కష్టం ఉంది. తెరపై చూస్తే అది అర్థమైంది. నాకు వ్యక్తిగతంగా కామెడీ అంటే ఇష్టం. ఇందులో ఫస్టాఫ్‌లో సన్నివేశాలు అందరికీ బాగా నచ్చాయి.

మళ్లీ పేరు మార్చుకున్న సాయి ధరమ్ తేజ్

టాలీవుడ్ మెగా హీరో సాయిధరమ్ తేజ్ మళ్లీ తన పేరు మార్చుకున్నాడు. తన పేరును సాయిదుర్గ తేజ్ గా మార్చుకున్నట్లు తాజాగా వెల్లడించాడు. ఉమెన్స్ డే సందర్భంగా తన తల్లి పేరు దుర్గను తీసుకుని సాయి దుర్గ తేజ్ గా పెట్టుకున్నట్లు తెలిపారు. తన తల్లి ఎప్పుడూ తనతో ఉన్నట్లుందనే ఉద్దేశంతో అలా చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఇంతకుముందు కూడా సాయిధరమ్ తేజ్ తన పేరు మార్చుకున్న విషయం తెలిసిందే. 2021లో హైదరాబాద్ కేబుల్ బ్రిడ్జి యాక్సిడెంట్ అయిన అనంతరం న్యూమరాలజీ ప్రకారం సాయితేజ్ అని పేరు మార్చుకున్నాడు. ఇక తాజాగా మళ్లీ మూడోసారి తన పేరును సాయిదుర్గ తేజ్ గా మార్చుకున్నట్లు వెల్లడించారు. సాయిదుర్గ తేజ్ ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో వస్తున్న గాంజా శంకర్‌లో నటిస్తున్నాడు. ఈ సినిమాలో సాయిధరమ్ పాత్ర పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలుస్తున్నది. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో పూజాహెగ్డే కథానాయికగా నటించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సినిమాలో సాయిధరమ్‌తేజ్‌ను మునుపెన్నడూ చూడని విధంగా సరికొత్త పంథాలో ఆవిష్కరించబోతున్నారట దర్శకుడు సంపత్‌నంది.

సొంత నిర్మాణ సంస్థ ప్రారంభించిన సాయి ధరమ్ తేజ్?

టాలీవుడ్ మెగా నటుడు సాయి ధరమ్ తేజ్(సాయి దుర్గ తేజ్) కొత్త వ్యాపారంలోకి అడుగుపెడుతున్నారు. విజయ దుర్గ ప్రొడక్షన్స్ పేరిట సినీ నిర్మాణ రంగంలోకి ఎంట్రీ ఇస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. తనకు ఎంతో ఇష్టమైన మా అమ్మ విజయ దుర్గ పేరిట ఈ ప్రొడక్షన్ ప్రారంభిస్తున్నట్లు తేజ్ తెలిపాడు. ఇక ఈ ప్రొడక్షన్ సంస్థ ద్వారా కొత్త తరం ఆలోచలను, కంటెంట్‌ను ప్రోత్సహిస్తానని ప్రకటించాడు. మా మామయ్యలు చిరంజీవి, నాగబాబు, గురువు గారు పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో ఈ ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించాను. ఇక నా కెరీర్‌లో మొదట్లో నాకు సహకరించిన నిర్మాత దిల్‌రాజు గారు. అలాగే నా బెస్ట్ ఫ్రెండ్స్‌తో చేసిన 'సత్య' సినిమా టీమ్‌తో దీన్ని ప్రారంభించడం సంతోషంగా ఉంది. అంటూ సాయి తేజ్ రాసుకోచ్చాడు.

ముంబై మెట్రోలో డ్యాన్స్ చేసిన నోరా ఫతేహి..

బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. నటిగా, డ్యాన్సర్‌గా సూపర్ పాపులారిటీ సంపాదించుకుంది ఈ కెనడియన్ సుందరి. భాషతో సంబంధం లేకుండా తెలుగు, తమిళం, హిందీ, మలయాళం భాషల్లో సినిమాలు చేస్తూ.. కోట్లాది మంది ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. అయితే ఈ భామకు సోషల్ మీడియా లో కోట్లాదిమంది ఫ్యాన్ ఉన్నారన్న విషయం తెలిసిందే. ఈ భామకు సంబంధించి సోషల్ మీడియాలో పోస్ట్ వచ్చిందంటే చాలు నెటిజన్లకు నిద్రపట్టడం కష్టమే. అయితే తాజాగా ఓ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న నోరా మెట్రోలో డ్యాన్స్ చేసింది.

బాలీవుడ్ నటులు ప్రతీక్ గాంధీ, దివ్యేందు శర్మ, నోరా ఫతేహి, అవినాష్ తివారీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం మడ్‌గావ్ ఎక్స్‌ప్రెస్ ఈ సినిమా మార్చి 22న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగం పెంచారు. ఇక ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ముంబై మెట్రోలో వెళ్లిన నోరా ఫతేహి అక్కడి ప్రయాణికులతో కలిసి మూవీలో పాటకు డ్యాన్స్ చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతుంది.

సినీ నిర్మాత అరెస్ట్

- రూ.2వేల కోట్ల డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో జాఫర్ సాదిక్ కీలక సూత్రధారి
- జాఫర్‌ను పార్టీ నుంచి తొలగించిన డీఎంకే



అంతర్జాతీయ డ్రగ్స్ దందాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాఫర్ సాదిక్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.2వేల కోట్ల విలువైన డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో జాఫర్‌ను అరెస్ట్ చేసినట్లు ఎన్‌సీబీ అధికారులు శనివారం వెల్లడించారు. దేశంలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టైన విషయం తెలిసిందే. ఢిల్లీ పోలీసులు, ఎన్‌సీబీ అధికారులు గత నెలలో సంయుక్త ఆపరేషన్ చేపట్టి అంతర్జాతీయ డ్రగ్ నెట్‌వర్క్‌ను చేధించారు. ఈ కేసులో ఇప్పటికే అధికారులు కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 50 కిలోల సూడోఎఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దందాలో జాఫర్ సాదిక్ కీలక సూత్రధారిగా గుర్తించిన పోలీసులు అతడి కోసం తీవ్రంగా గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎన్‌సీబీ అధికారులు ఇవాళ వెల్లడించారు.

కాగా, ఈ డ్రగ్ నెట్‌వర్క్ భారతదేశం, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, మలేషియాలకు విస్తరించినట్లు పోలీసులు తెలిపారు. హెల్త్ మిక్స్ పౌడర్, ఎండు కొబ్బరి వంటి ఆహార పదార్థాల ముసుగులో కొన్ని సరకుల ద్వారా దీనిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. గత 3 ఏళ్లలో మొత్తం 45 సరకులు పంపారని, అందులో సుమారు 3,500 కిలోల సూడోఎఫెడ్రిన్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దాని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని చెప్పారు. అంతేకాదు మొత్తం నెట్‌వర్క్‌ను చేధించడానికి ఆయా దేశాల్లో ఉన్న నిందితులను కూడా అరెస్టు చేయడానికి న్యూజిలాండ్, ఆస్ట్రేలియా అధికారులను సంప్రదించినట్లు పోలీసులు వెల్లడించారు.

సాదిక్ తమిళనాడులోని అధికార డీఎంకేకి చెందిన వ్యక్తి. భారీ డ్రగ్ రాకెట్‌లో ఆయన కీలక పాత్ర ఉన్నట్లు అధికారులు గుర్తించడంతో.. డీఎంకే సాదిక్‌పై ఇటీవలే చర్యలు తీసుకుంది. క్రమశిక్షణను ఉల్లంఘించి పార్టీకి చెడ్డపేరు తెచ్చినందుకు గానూ ఆయన్ని విధుల నుంచి తొలగించింది. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎన్ఆర్ఐ విభాగం నుంచి తొలగిస్తున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ ప్రకటించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
10 మార్చి 2024

నకిలీ సర్టిఫికెట్ల ముఠా గుట్టు రట్టు!

- నలుగురు నిందితుల అరెస్ట్
- పరారీలో మరో ఇద్దరు నిందితులు

జగిత్యాల ప్రతినిధి, మార్చి 9 (జనంసాక్షి) : జిల్లాలో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. శనివారం జిల్లా ఎస్పీ సంపత్ సింగ్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.జైన గ్రామానికి చెందిన కొడిదల మహేష్ అనే వ్యక్తి గల్ఫ్ దేశం వెళ్లేందుకు పాస్‌పోర్టు అవసరం ఉండగా దాని కొరకు అతనికి పదవ తరగతి సర్టిఫికెట్ అవసరం ఉండగా అతను 9వ తరగతి వరకే చదివాడు. మహేష్ తనకు పాస్పోర్ట్ పొందుటకు పదవ తరగతి సర్టిఫికెట్ అవసరం ఉందని జైన గ్రామానికి చెందిన కొక్కరకని చంద్రయ్య, ఏ.చందు కు తెలుపగ అతను తన దగ్గరి బందువు అయిన బత్తినోజు రజిత నకిలీ సర్టిఫికెట్ లను ఇపిస్తుందని అని తెలుసుకొని కొక్కరకని చంద్రయ్య రజితకు ఫోన్ చేశాడు. తను నకిలీ సర్టిఫికెట్ ఇస్తాను దానికి బదులు రూ 30,000 ఇవ్వమనగా కొక్కరకని చంద్రయ్య రూ 28,000 ఇస్తామని చెప్పగా దానికి రజిత అంగీకారం తెలిపింది. చంద్రయ్య మహేష్ ఆధార్ కార్డు, పూర్తి వివరాలు చంద్రయ్య తన ఫోన్ నెంబర్ ద్వారా రజిత ఫోన్‌కి పంపి, చంద్రయ్య రజితకు తన ఫోన్ పే నుండి రజిత ఫోన్‌పే అయిన కు రూ 28000రూపాయలు పంపించారు. 27 రోజుల తరువాత రజిత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్, రూల్ నెంబర్ 160097125873 గల నకిలీ ఓపెన్ ఎస్సెస్సీ సర్టిఫికేట్ ఇప్పించింది. మహేష్ ఈసీఎన్ఆర్ పాస్పోర్ట్ కొరకు అప్లై చేసుకోగా ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్ ఆర్.నర్సింగ రావు పాస్ పోర్ట్ఎంక్వయిరీకి వెళ్లారు. ఎంక్వయిరీలో ఆ సర్టిఫికేట్ నకిలీ అని తేలడంతో జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ ఆదేశాల మేరకు దర్మపురి పోలీస్ 64/2024 యూ సెక్షన్ 420, 465, 468, 471, 109 ఆర్/డబ్ల్యూ 34 సెక్షన్ ల తో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. బత్తినోజు రజిత, బత్తినోజు శ్రావణ్ కుమార్ లు బార్య భర్తలు వీరిద్దరూ ప్రైవేట్ జాబ్ చేయడం వలన వచ్చే డబ్బులు వారికి సరిపోయేవి కావు. ఎలాగైనా తొందరగా సులభంగా తక్కువ కాలం లో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే అనుకుంటున్న సమయం లో 2020 సంవతసరంలో జస్ట్ డయల్‌లో రబీ రాయ్ రజితకు పరిచయం అయ్యాడు. రబీ రాయ్ రజితకు ఫోన్ చేసి, మీరు డిగ్రీ చేయకున్న మీరు అనుకున్న డిగ్రీ సర్టిఫికేట్ మీరు అనుకున్న యూనివర్సిటీ నుండి నకిలీ సర్టిఫికేట్ తయారుచేసి ఇస్తానని, ఈ సర్టిఫికేట్ ఒరిజినల్ లాగానే ఉంటుందని, దీనిని ఎవ్వరూ గుర్తు పట్టలేరని, దీనికి 30,000/- రుపాయలు ఖర్చు అవుతాయని చెప్పగా వీరిద్దరూ సరేనని ఒప్పుకోని అప్పటి నుండి ఏవరైన వ్యక్తులు సర్టిఫికేట్ అవసరం ఉంటె వారి దగ్గర నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఓపెన్ స్కూలింగ్ సర్టిఫికేట్ కి రూ 30,000, ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ కిరూ 30,000, డిగ్రీ సర్టిఫికేట్ కి రూ 40,000 ఇంజనీరింగ్ సర్టిఫికేట్ కి 50 వేల నుండి 60 వేల రూపాయల డబ్బులు తీసుకొని వారి పేరు, వివరాలు, వారికి అవసరమైన డిగ్రీ సర్టిఫికేట్ వారు కోరుకున్న యూనివర్సిటీ నుండి కోరుకున్న సంవత్సరం, ఆ వ్యక్తి ఫోటో వాట్సాప్ ద్వారా తెప్పించుకుంటున్నాడు. ఆ వివరాలను రబీ రాయ్ బరహంపూర్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రం అనే వ్యక్తి వాట్సాప్ నెంబర్‌కు రజిత వాట్సాప్ నెంబర్ నుండి పంపగా లక్ష్మీ రాయ్ టీటీడీసీ కొరియర్ ద్వారా వీరు చెప్పిన అడ్రస్‌కి నకిలీ సర్టిఫికేట్ తయారు చేసి కొరియర్ ద్వారా పంపుతాడు. సర్టిఫికేట్ లు వచ్చిన వెంటనే వీరు తీసుకున్న డబ్బులలో వీరు సంగం ఉంచుకొని మిగతా సగం డబ్బులు రబీ రాయ్ తల్లి లక్ష్మీ రాయ్ అకౌంటు కి పంపేవారు. అలా ఈ మూడు మూడు సంవత్సరాలలో సుమారు 100 మందికి పైగా నకిలీ సర్టిఫికేట్ లు ఇప్పించినరని తెలిపినారు. వీరు సందర్భాన్ని బట్టి ఒక్కో సర్టిఫికేట్ కి లక్షా ముప్పయి వేల రూపాయల వరకు తీసుకున్నారు. ఈ శనివారం ఉదయం నిందితులను జైన గ్రామం, ధర్మపురి మండలం మరియు రాంనగర్, కరీంనగర్ లో వారి ఇంటి దగ్గర ఉండగా ధర్మపురి సీఐ , రాం నరసింహా రెడ్డి, ధర్మపురి ఎస్సై పి . ఉదయ్ కుమార్, సిబ్బందినిందితులను పట్టుకొని నిందుతుల వద్ద నుండి 395నకిలీ సర్టిఫికేట్ లు,ఐదు సెల్ ఫోన్లు, 1- మోటార్ సైకిల్, 1- లాప్టాప్ , 1సి పి యూ , 25,000/- రూపాయల నగదు స్వాదీనపర్చుకున్నారు. ఈ నకిలీ సర్టిఫికేట్ లు ఎక్కడెక్కడ వాడారు, ఎంతమందికి ఇచ్చారు అనేది దర్యాప్తు చేస్తున్నాము. ఇప్పటి వరకు దాదాపు 15.41 లక్షల రూపాయలు రబీ రాయ్ కి రజిత ఫోన్ పే ద్వారా పంపినదని జిల్లా ఎస్పీ తెలిపారు. పట్టుబడిన నిందితుల్లో కరీంనగర్‌కు చెందిన బత్తినోజు రజిత, బత్తినోజు శ్రావణ్ కుమార్, ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన కొడిదాల మహేష్ ఉన్నారు. రబీ రాయ్, లక్ష్మీరాయ్ పరారీలో ఉన్నారు. నిందితులను పట్టుకొని 395 నకిలీ సర్టిఫికేట్లని సీజ్ చేయడంలో చాక చక్యంగా వ్యవహరించిన జగిత్యాల డీఎస్పీ డి.రఘుచందర్, సీసీస్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు, ధర్మపురి సీఐ రాం నరసింహా రెడ్డి, ధర్మపురి ఎస్ఐ పి.ఉదయ్ కుమార్, సీసీఎస్ ఎస్ఐ ఏ.నరేశ్ కుమార్, ఎస్సి హెడ్ కానిస్టేబుల్ ఆర్.నర్సింగ రావు, కానిస్టేబుల్‌లు జె.నవీన్ కుమార్, ఎం.రమేష్, కె.వేణు, సీసీస్ కానిస్టేబుల్ లు సిబ్బంది రమేష్, వినోద్ లను జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ అభినందించారు.

కన్హా శాంతివనంలో గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్

- 14 నుంచి 17 వరకు కార్యక్రమం
- కేంద్ర పర్యటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి9 (జనంసాక్షి) : భారతదేశం అంటే సంస్కృతి, ఆధ్యాత్మిక శక్తి అని కేంద్ర పర్యటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి కొనియాడారు. భారత్ స్ఫూర్తితో యావత్ ప్రపంచం ప్రభావితం అవుతోందని.. ఇది 140 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు. మార్చి 14 నుంచి 17 వరకు రంగారెడ్డి జిల్లా కన్హా శాంతివనంలో కేంద్ర పర్యటకశాఖ, హార్ట్‌ఫుల్‌నెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరగనున్న 'గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్'ను పురస్కరించుకొని మీడియాతో ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మిక మహోత్సవాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారని, 16న జరిగే కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ హాజరవుతారని తెలిపారు. ముగింపు రోజు 17న ప్రపంచ ప్రఖ్యాత గురువులతో సమాలోచనలు జరుగుతాయని చెప్పారు. భారతదేశం హిందూ, బౌద్ధ, జైన, సిక్కు మతాలకు పుట్టినిల్లు.. ఇవి ప్రపంచమంతా విస్తరించడం ద్వారా శాంతిని బోధిస్తున్నాయ న్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ కమలేష్ డి పటేల్ (దాజీ), త్రిదండి రామానుజ చినజీయర్ స్వామి, రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీలో చేరికలు నిరంతర ప్రక్రియ అని అవి కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. చాలామంది ఇతర పార్టీల నేతలు బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించామని, పెండింగ్ లో ఉన్న 8 సీట్ల విషయంలో పార్టీ ఎన్నికల కమిటీతో చర్చించనున్నట్టు చెప్పారు. ఢిల్లీ వెళ్తున్న కిషన్‌రెడ్డి తాను పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో, ఇతర నేతలతో సమావేశమవుతానని చెప్పారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్, సీసీ కెమెరాలు

మల్హర్, మార్చి 09(జనంసాక్షి) : అంగన్ వాడి కేంద్రాల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పౌష్టికాహారం సరఫరా విషయంలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు కసరత్తు చేస్తోంది.ఆయా కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం సక్రమంగా అందడం లేదన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో పరిస్థితిని చక్కదిద్దేందుకు సర్కారు నడుం బిగించింది.ప్రతి కేంద్రంలో బయోమెట్రిక్, సిసి కెమెరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.మండలంలో మొత్తం 32 అంగన్ వాడిలు,ఒక మినీ అంగన్ వాడి కేంద్రం ఉంది. బయోమెట్రిక్ ఏర్పాటు ద్వారా అంగన్ వాడి కేంద్రాలకు ప్రభుత్వం నెలనెలా సరఫరా చేస్తున్న సరుకులు పక్కదారి పట్టకుండా లబ్ధిదారులకు అందే అవకాశం ఉంటుంది. చిన్నారులు, గర్భిణీలు,బాలింతలకు ప్రభుత్వం ఈ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేస్తోంది. చాలాచోట్ల పౌష్టికాహారం లబ్ధిదారులకు అందకుండా పక్కదారి పడుతున్నట్లుగా ఆరోపణలున్నాయి.

కరీంనగర్‌లో నీటి ఎద్దడి లేదు

- కొందరు కావాలనే అవాస్తవాల ప్రచారం
- రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్, మార్చి9 (జనంసాక్షి) : కరీంనగర్ లో నీటి ఎద్దడి ఉందని ఒక అపోహ సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వర్షాభావం వల్ల నీటిని పొదుపుగా వాడుకోవాలని చెబితే దానిని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. 3 నెలల్లోనే తామేదో నీటిని మొత్తం తోడేసినట్టు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి ఫైర్ అయ్యారు. కరీంనగర్ ప్రజలకు ఎక్కడ కూడా నీటి కొరత రాకుండా చూసే బాధ్యత తమదని చెప్పారు. నీటిని పోదుపుగా వాడుకోవడం పొరపాటు కాదని ఇప్పుడు నీటిని పొదుపుగా వాడుకుంటే వర్షాలు కురిసే వరకు కూడా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని మంత్రి స్పష్టం చేశారు.వేసవి కాలం దృష్ట్యా తాగు, సాగు నీటికి నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి రైతుల పంటలకు కూడా ఇబ్బందులు లేకుండా నీరు అధించాలని ఇప్పటికే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశామని తెలిపారు. మంత్రి ఉత్తమ్ సైతం సానుకూలంగా స్పందించారని తెలిపారు. తాగు నీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు లేవని ఇప్పటికే శ్రీరాం సాగర్ నుండి 3 టీఎంసీల నీళ్ళు మిడ్ మానేరు కు చేరుకున్నాయని ప్రస్తుతం మిడ్ మనేరు లో 12 టీఎంసీల వాటర్ ఉన్నాయని పొన్నం తెలిపారు. లోవర్ మానేర్ లో ప్రస్తుతం 7.5 టీఎంసీల వాటర్ ఉన్నాయని చెప్పారు. మిడ్ మానెరు నుంచి ప్రస్తుతం సాగు నీరు కోసం నీటిని విడుదల చేస్తున్నామని ఏప్రిల్ 11 నుంచి మిడ్ మానరు నుండి లోవర్ మానేర్ కి తాగు నీటి కోసం 2 టీఎంసీల నీటి విడుదల ఉంటుందని తెలిపారు. ఇప్పుడున్న నీరు జూలై 30 వరకు తాగు నీటికి వినియోగంగా ఉంటాయని తెలిపారు. ఇప్పటికే ప్రాజెక్టులకు సంబంధించిన ఇరిగేషన్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని నీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

మెదక్‌వైపు కేసీఆర్ చూపు!

- మెదక్ ఎంపీగా పోటీచేస్తారని ప్రచారం!
- ఆచితూచి అడుగులు వేస్తున్న బిఆర్ఎస్
- బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరన్నది తెలిసాక బరిలో దించేందుకు చూస్తున్న కాంగ్రెస్

మెదక్, మార్చి9(జనంసాక్షి) : ఓ వైపు లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మెదక్‌పై మరోమారు అందరి దృష్టి పడింది. ఇక్కడి నుంచి కెసిఆర్ పోటీ చేస్తారని ప్రచారం జరగడం, ఈ సీటును బిఆర్ఎస్ ఎవ్వరికీ కేటాయించకపోవడంతో... అనుమానాలు బలపడుతున్నాయి. ఒకవేళ కెసిఆర్ పోటీకి దిగితే తగిన అభ్యర్థిని రంగంలోకి దింపాలని కాంగ్రెస్, బిజెపలు ఆలోచిస్తున్నాయి. అందుకే ఈ పార్లమెంట్ పరిధిలో ఇరుపార్టీల నేతలు సైలెంట్ అయ్యారు. గతంలో కొంత హడవుడి చేసిన నాయకులు ఇప్పుడు ఉలుకు, పలుకు లేకుండా చాలా సైలెంట్‌గా ఉంటుడడంతో కెసిఆర్ పోటీ ఖాయమన్న సంకేతాలు వస్తున్నాయి. అదే జరిగితే..ఎవరు అభ్యర్థి అన్నది ఆలోచనలో ఉన్నారు. బిజెపిలో అయితే రఘునందన్ రావును రంగంలోకి దింపుతుందని ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో టెన్షన్ పెరిగిపోతుందని అంటున్నారు. అందుకే మెదక్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇక్కడ ముందే అభ్యర్థిని ప్రకటించకుండా గోప్యతను పాటిస్తోంది. రాష్ట్రం ఏర్పాటు అయ్యాక 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. ఎంపీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ మిగతా పార్టీల నేతలు మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎదో ఒక కార్యక్రమం చేస్తూ, నిత్యం జనాల్లో ఉండే ప్రయత్నాలు చేస్తుంటే, ఇక్కడి కాంగ్రెస్ నేతలు మాత్రం ఎంపీ ఎన్నికలే కాదా చూద్దాంలే అని అంటున్నారు. కెసిఆర్ రంగంలో ఉంటే కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది ఇప్పుడు లోక్ సభ నియోజకవర్గం పరిధిలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. మెదక్ ఎంపీ టికెట్ కావాలని సీనియర్ నేతలు జగ్గారెడ్డి, మైనంపల్లి హన్మంతరావు లాంటి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరిగింది. ఈ నేతలు కూడా మొన్నటి వరకు ఎదో ఒక పేరుతో మెదక్ పార్లమెంట్ పరిధిలోకి వెళ్లడం, మీడియాలో ఉండడం లాంటివి చేశారు. కానీ సడన్‌గా ఏమైందో తెలియదు కానీ, అందరూ సైలెంట్ అయ్యారు. మైనంపల్లి హన్మంతరావు గతంలో కొంత హంగామా చేసినా, ఇప్పుడు అది కూడా లేదు. ఆయన మల్కాజిగిరి ఎంపి సీటు కోసం ప్రయత్నాల్లో ఉన్నాడని అంటున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉంది. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా మెదక్ పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా, అందులో కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక్క సీట్ మాత్రమే గల్చుకుంది. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక్కడ ఉన్న కార్యకర్తలు నూతనోత్సాహంతో పనిచేయాలని తహతహలాడుతున్నారు. ఇతర పార్టీల నేతలు జిల్లాలోనే ఉంటూ.. కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ, నిత్యం జనాల్లో ఉంటుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం వారి కార్యకర్తలకు కూడా సరిగ్గా అందుబాటులోకి రావడం లేదట. అయితే అభ్యర్థిని ప్రకటిస్తే జోరు పెరిగే అవకాశం ఉంది.కెసిఆర్ రంగంలో ఉంటే బలమైన అభ్యర్థి ఎవరు అవుతారన్న చర్చ ఇప్పుడు ప్రధానంగా మారింది.

గజ్వేల్‌లో బిఆర్ఎస్‌కు షాక్

- బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన నేతలు
- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొన్నం

సిద్దిపేట, మార్చి9 (జనంసాక్షి) : ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌కు షాకల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. పలు జిల్లాల్లో బీఆర్ఎస్ నేతలు పార్టీని వీడుతున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలోని పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తుముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కొండపాక మాజీ ఎంపీపీ అనంతుల పద్మ - నరేందర్ , వంద మందికి పైగా ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్‌లో చేశారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలన నియంతృత్వంతో అప్రజాస్వామ్యంగా కొనసాగిందన్నారు. పార్లమెంట్‌తో పాటు రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

మెజార్టీ సీట్లు లక్ష్యంగా బిజెపి అడుగులు

- సీతారాం నాయక్, జలగం ప్రసాద్‌లకు గాలం
- ఇద్దరూ చేరితే మహబూబాబాద్, ఖమ్మంలలో పోటీ

హైదరాబాద్, మార్చి 9 (జనంసాక్షి) : ఓ వైపు తెలంగాణలో 17కు 17 సీట్లు గెలవాలన్న లక్ష్యంతో ఉన్న బిజెపి అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. బలమైన అభ్యర్థులను చేర్చుకోవడం ద్వారా రంగంలోకి దిగుతోంది. ఈ క్రమంలో తాజాగా మహబూబాబాద్ నుంచి ప్రొఫెసర్ సీతారాం నాయక్ పోటీ దాదాపుగా ఖాయం అయినట్లే. అలాగే ఖమ్మం నుంచి కూడా జలగం ప్రసాద్ పేరు దాదాపు ఖరారు అయినట్లేనని అంటున్నారు. ఢిల్లీలో అత్యవసరంగా సమావేశం అవుతున్న బిజెపి కేంద్రకమిటీ తెలంగాణ రెండోజాబితాను ఖరారు చేస్తుందని తెలుస్తోంది. ఇందుకోసం బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పిలుపు వచ్చింది. బహుశా ఆదివారం రెండో జాబితా ఖరారు కానుంది. పార్లమెంట్ ఎన్నికల తరుణంలో తెలంగాణ రాజకీయాల్లో వలసలు హాట్‌టాపిక్‌గా మారాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలకు బీజేపీ గాలం వేస్తోంది. ఇప్పటికే నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌ను తమ పార్టీలో బీజేపీ చేర్చుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో బలపడేందుకు బీఆర్ఎస్‌లోని మరికొంతమంది కీలక నేతలను పార్టీలోకి బీజేపీ ఆహ్వానిస్తోంది. బీఆర్ఎస్‌ను బలహీనం చేయడం ద్వారా ఆ పార్టీ ఓట్లు తమవైపు మళ్లుతాయని కమలదళం ఆశిస్తోంది. బీఆర్ఎస్ బలహీనపడేలా చేసేందుకు ఆ పార్టీని నేతలను చేర్చుకుంటోంది. అందులో భాగంగా తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ సీతారాం నాయక్‌ను చేర్చుకునేందుకు చర్చలు జరుపుతోంది. మహబూబాబాద్ బీఆర్ఎస్ మాజీ ఎంపీ సీతారాం నాయక్‌తో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భేటీ అయ్యారు. హనుమకొండలోని సీతారాం నివాసానికి వెళ్లిన కిషన్ రెడ్డి.. ఆయనతో చర్చలు జరిపారు. బీజేపీలో చేరితే తగిన ప్రాధాన్యం ఇస్తామంటూ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. దీనికి అనుగుణంగా సానుకూలా నిర్ణయం తీసుకుంటానంటూ కిషన్ రెడ్డికి సీతారాం నాయక్ చెప్పినట్లు తెలుస్తోంది. సీతారమ్ నాయక్ కూడా బిఆర్ఎస్ నాయకత్వంతో విముఖంగా ఉన్నారు. ఆయనను పార్టీ ఇప్పటి వరు దూరం పెడుతూ వచ్చింది. రాజ్యసభ, ఎమ్మెల్సీ ఆశ చూపినా నెరవేర్చలేదు. దీంతో ఆయన బిజెపిలో చేరి అదష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎంపీలు బీజేపీలో చేరిన క్రమంలో.. సీతారాం నాయక్‌ను స్వయంగా కిషన్ రెడ్డి కలిసి పార్టీలోకి ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది. సీతారాం నాయక్ పార్టీ మారే అవకాశముందనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పెద్దల సభకు వెళ్లాలని సీతారాం నాయక్ భావించారు. కానీ మళ్లీ వద్దిరాజు రవిచంద్రకే కేసీఆర్ అవకాశం కల్పించారు. దీంతో గత కొంతకాలంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తితో ఉన్న సీతారాం నాయక్.. ఆ పార్టీ కార్యక్రమాల్లో కూడా ఎక్కడా పాల్గొనడం లేదు. దీంతో వేరే పార్టీలోకి జంప్ అవుతారనే ప్రచారం జరుగుతున్న క్రమంలో కిషన్ రెడ్డితో భేటీ కావడం హాట్‌టాపిక్‌గా మారింది.సీతారాం నాయక్ 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మహబూబాబాద్ ఎంపీగా గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై 34, 992 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఆ ఎన్నికల్లో సీతారాం నాయక్‌కు 3.20,569 ఓట్లు రాగా.. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన బలరాం నాయక్‌కు 2,85,577 ఓట్లు పోలయ్యారు. ఇక టీడీపీ నుంచి బరిలోకి దిగిన బానోతు మోహన్‌లాల్‌కు 2,15,904 ఓట్లు వచ్చాయి. అయితే 2019 లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి మాలోత్ కవితకు బీఆర్ఎస్ సీటు కేటాయించగా.. ఆమె గెలుపొందింది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై 25,487 ఓట్ల మెజార్టీతో ఆమె విజయం సాధించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఏదైనా నామినేటెడ్ పదవి కూడా సీతారాం నాయక్‌కు ఇవ్వలేదు. రాజ్యసభ సీటు కూటా కేటాయించకపోవడంతో అసంతృప్తితో ఉన్నారు. తాజాగా మరోమారు మాలోత్ కవితకు సీటు ఇచ్చారు. మహూబాబాద్ ఎంపీ అభ్యర్థి కోసం బీజేపీ కసరత్తు చేస్తోంది. సీతయ్య, హుస్సేన్ నాయక్ పేర్లను పరిశీలిస్తోంది. అయినా మరింత బలమైన నేత కోసం బీజేపీ వెతుకులాట మొదలుపెడుతుంది. అందులో భాగంగా సీతారాం నాయక్‌ను కిషన్ రెడ్డి సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆయన పార్టీలో చేరితే టికెట్ కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఖమ్మం నుంచి మాజీ సిఎం జలగం వెంగళరావు తనయుడు, మాజీ ఎమ్మెల్యే జలగం ప్రసాదరావు కూడా బిజెపికి టచ్‌లో ఉన్నారు. మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డి ద్వారా ఆయన మంతనాలు జరిపినట్లు సమాచారం. ఆమన కూడా ఖమ్మంలో బలమైన అభ్యర్థి కాగలడని బిజెపి యోచిస్తోంది.

మల్లారెడ్డికి ముందుంది ముసళ్ల పండగ

- అక్రమాలను బయటపెడతాం
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మేడ్చల్, మార్చి 9 (జనంసాక్షి) : మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిల అక్రమాలన్నీ బయటపెడతామని, ఇది కేవలం శాంపిల్ మాత్రమేనని, అసలు కథ ముందున్నదని మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డిలు తెలిపారు. చిన్నదామర చెరువు ఎఫ్‌టీఎల్‌లో రాజశేఖర్‌రెడ్డి అక్రమంగా నిర్మాణాలు కట్టాడని, కూల్చివేయాలని 2011లోనే బీజేపీ, సీపీఎం, బీఆర్ఎస్ వాళ్లు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జేఏసీగా ఏర్పాటై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని వారు వివరించారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం కూల్చివేతలు జరుగుతున్నాయని, కూల్చివేతలకు సీఎంకు గాని ఎవ్వరికి గాని ఎటువంటి సంబంధం లేదన్నారు. ఇదిలావుంటే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర ఓటమిని చవిచూశాక పరిస్థితులు ఒక్కసారిగా మారిపోతున్నాయి. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలే టార్గెట్‌గా అటు కాంగ్రెస్.. ఇటు బీఆర్ఎస్, బీజేపీలు సత్తా చాటడానికి వ్యూహ రచన చేస్తున్నాయి. ఈ క్రమంలో అటు నుంచి ఇటు.. ఇటు నుంచి అటు జంపింగ్‌లు చేస్తున్నారు. సరిగ్గా ఈ పరిస్థితుల్లో మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవ డానికి సన్నాహాలు చేస్తున్నారన్న వార్త రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం అయ్యింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే అతి త్వరలోనే బీఆర్ఎస్‌కు బై.. బై చెప్పేసి ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారని అటు బీఆర్ఎస్.. ఇటు కాంగ్రెస్‌లో చర్చే జరుగుతోంది. దీనికి తోడు ఇలా వార్తలు వస్తున్నప్పుడే తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డితో భేటీ కావడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో మల్లారెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కూడా ఉండటం గమనార్హం. అయితే ఇది కేవలం సమస్యపై చర్చించడానికే అంటూ.. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను కూడా మల్లారెడ్డి కలిసి వివరణ ఇచ్చుకున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimn